/manamnews
www.manamnews.com

# మనం

జనం కోసం అక్షర యజ్ఞం..

తిరుపతి
శుక్రవారం
04-08-2023
వెల. రూ.5
• సంపుటి : 7 • సంచిక : 210
పేజీలు : 8

AMARAVATHI | TIRUPATI | KURNOOL | ELURU | VISHAKAPATNAM | ANANTHAPURAM | KADAPA | HYDERABAD | KARIMNAGAR | NIZAMABAD | NALGONDA | MAHABUBNAGAR | WARANGAL | KHAMMAM

శ్రావణ మాసం, శుక్రవారం, తిథి : తదియ మ.12.45 వరకు, నక్షత్రం: శతభిష, ఉ :07.08 వరకు, వర్జ్యం: మ.01.36-03.05 వరకు, దుర్ముహూర్తం: ఉ.08.33-09.23 వరకు, రాహుకాలం: ఉ.10.46-12.22 వరకు



## జ్ఞానవాపిలో పురావాస్తు సర్వే

2

అనుమతించిన అలహాబాద్ హైకోర్టు

సుప్రీంలో సవాల్ చేస్తామన్న అంజుమన్ ఇంతెజామ్

హర్షం వ్యక్తం చేసిన హిందూ సంఘాలు

## సహాయ, పునరావాస కార్యక్రమాలను నేనే స్వయంగా పరిశీలిస్తా..



నేను వరద బాధిత ప్రాంతాల్లో పర్యటిస్తా: సీఎం జగన్

వరద ప్రాంతాల్లో త్వరగా సహాయ పునరావాసం

ప్రజలు ఇబ్బంది పడకుండా తక్షణ చర్యలు

సాయం అందలేదన్న ఆరోపణలు రాకుండా చూడాలి

మంచినీటి సరఫరా, పారిశుద్ధ్య చర్యలకు ప్రాధాన్యం

సహాయ శిబిరాల నుంచి ఇళ్లకు వెళ్లేటప్పుడు..

ప్రతి కుటుంబానికి రూ.2వేలు, వ్యక్తులైతే రూ.1000 ఇవ్వాలి

వరదల వల్ల ఇళ్లు దెబ్బతింటే రూ.10వేల చొప్పున అందించాలి

వరద ప్రభావిత ప్రాంతాల్లో వైద్య శిబిరాలను కొనసాగించాలి

పంట నష్టం, ఆస్తి నష్ట పరిహారం పారదర్శకంగా అందించాలి

అవసరమైన చోట వెంటనే కొత్త ఇళ్లను మంజూరు చేయాలి

కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్‌లో సీఎం జగన్ ఆదేశాలు

**అమరావతి, ఆగస్టు 3 (మనం న్యూస్):** వరద ప్రభావిత జిల్లాల కలెక్టర్లతో క్యాంపు కార్యాలయం నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సీఎం వైయస్.జగన్ సమీక్ష నిర్వహించారు. వీడియో కాన్ఫరెన్స్‌లో అల్లూరిసీతారామరాజు, ఏలూరు, అంబేద్కర్ కోనసీమ, తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాల కలెక్టర్లు పాల్గొన్నారు. వరద బాధిత ప్రాంతాల్లో సహాయ, పునరావాస కార్యక్రమాలపై కలెక్టర్లకు మరోసారి నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా సీఎం జగన్ మాట్లాడుతూ వరద బాధిత ప్రాంతాల్లో సమర్థవంతంగా సహాయ పునరావాసం కార్యక్రమాలు జరగాలన్నారు. ఎక్కడా కూడా విమర్శలకు ..మిగతా 2లో

సోమ, మంగళవారాల్లో నేను వరద బాధిత ప్రాంతాల్లో పర్యటిస్తాను. వరద బాధిత ప్రాంతాలకు నేను వచ్చినప్పుడు ఈ అంశాలకు సంబంధించి ఎవ్వరూ కూడా ఫిర్యాదులు చేయకూడదు. నేను ఎక్కడకు వచ్చేదీ ఆదివారం సాయంత్రం సీఎంవో అధికారులు మీకు వెల్లడిస్తారు. క్షేత్రస్థాయిలో వరద బాధితులకు అందిన సహాయ, పునరావాసం కార్యక్రమాలను స్వయంగా పరిశీలిస్తానని కలెక్టర్లకు ముఖ్యమంత్రి జగన్ సూచన



## ఢిల్లీ ఆర్డినెన్స్‌కు లోక్‌సభ ఆమోదం

విపక్షాల ఆందోళన మధ్యే బిల్లుకు ఓకే

నిరసనగా విపక్షాల వాకౌట్

న్యూఢిల్లీ, ఆగస్టు 3 : ఢిల్లీలో చట్టాలు చేసే అధికారం కేంద్రానికి కల్పించాలని కేంద్రం ప్రవేశపెట్టిన 'ఢిల్లీ ఆర్డినెన్స్' బిల్లుకు లోక్‌సభ ఆమోదం తెలిపింది. ఈ బిల్లుని మంగళవారం కేంద్ర హోంమంత్రి అమిత్ షా ప్రవేశపెట్టగా.. గురువారం దీనికి ఆమోదం తెలుపుతూ స్పీకర్ ఓం బిర్లా ప్రకటించారు. ఈ బిల్లుకి వ్యతిరేకంగా ..మిగతా 2లో



## డబుల్ ఇంజిన్ సర్కార్ సాధించిందేమిటి ?

మణిపూర్, హర్యానాలు మండుతుంటే ఏం చేస్తున్నారు?

కేంద్రాన్ని దుయ్యబట్టిన ఉద్ధవ్ ఠాక్రే

ముంబై, ఆగస్టు 3 : బీజేపీపై మహారాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, శివసేన చీఫ్ ఉద్ధవ్ ఠాక్రే తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. హర్యానా, మణిపూర్‌లో చోటు చేసుకున్న ఘర్షణలపై కేంద్రానికి సూటి ప్రశ్నలు సంధించారు. డబుల్ ఇంజిన్ సర్కారుతో మాత్రమే అభివృద్ధి సాధ్యమన్న బీజేపీ ..మిగతా 2లో



## హర్యానా నుహ్‌లో దుండగుల దాడి

దాడి నుంచి బయటపడ్డ మహిళా జడ్జి

కారును తగులబెట్టిన ముష్కరులు

చండీగఢ్, ఆగస్టు 3: ననూహ జిల్లాలో ప్రారంభమైన అల్లర్లు గురుగ్రామ్, దాని చుట్టు పక్కలా ప్రాంతాలకు సైతం వ్యాపించాయి. సోమవారం నిర్వహించిన మతపరమైన ఊరిగేంపు సందర్భంగా జరిగిన ఘర్షణలో ఓ మహిళా జడ్జీ ఆమె కూతురు త్రుటిలో ప్రాణాపాయం నుంచి ..మిగతా 2లో

మంచిమాట

ఎంత బాగా బండిని లాగినా
గుర్రానికి దెబ్బలు తప్పవు
ఎంతో రుచికరమైన
పండ్లను ఇచ్చిన చెట్టుకి
రాళ్ల దెబ్బలు తప్పవు
అలాగే ఎంత గొప్పవాడిగా
ఎదిగినా కొందరి
విమర్శలు తప్పవు

శుభోదయం



## పార్లమెంటులో ఆగని ప్రకంపనలు


మణిపూర్‌పై చర్చకు విపక్షాల పట్టు

దిగిరాని మోడీ సర్కార్

ప్రభుత్వానికి ఓ మధ్యే మార్గంపై విపక్షాల ఆలోచన

**న్యూఢిల్లీ, ఆగస్టు 3 :** పార్లమెంట్‌లో మణిపూర్ ప్రకంపనలు కొనసాగుతున్నాయి. ఈశాన్య రాష్ట్రంలో హింసాకాండపై చర్చకు ప్రభుత్వం అనుమతించకపోవడంతో గురువారం విపక్షాలు ఆందోళన చేపట్టాయి. మణిపూర్ అంశాన్ని లేవనెత్తేందుకు స్పీకర్ అంగీకరించకపోవడంతో కాంగ్రెస్, ఆర్జేడీ, టీఎంసీ, ఆప్, సీపీఐ, సీపీఎం సహా విపక్షాలు రాజ్యసభ నుంచి వాకౌట్ చేశాయి. ప్రధాని సభకు రావాలని కోరుతూ వాకౌట్‌కు ముందు విపక్ష ఎంపీలు సభలో నినాదాలతో హోరెత్తించారు. మణిపూర్ అంశంపై చర్చ చేపట్టాలని కోరుతూ గత కొద్దిరోజులుగా విపక్షాల ఆందోళనతో పార్లమెంట్ ఉభయసభలూ దద్దరిల్లు తున్నాయి. ఈ వ్యవహారంపై చర్చకు పట్టుబడుతూ గురువారం రెండోసారి విపక్షాలు సభ నుంచి వాకౌట్ చేశాయి. మరోవైపు లోక్‌సభలోనూ మణిపూర్ అంశంపై చర్చకు ప్రతిపక్షాలు పట్టుబట్టాయి. మణిపూర్, హరియాణలో హింసాకాండపై బీజేపీ ప్రభుత్వం లక్ష్యంగా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ విమర్శలు గుప్పించారు. లోక్‌సభలో బీజేపీనే గందరగోళం సృష్టిస్తోందని, కాషాయ నేతలకు ప్రజాస్వామ్యంపై విశ్వాసం లేదని ..మిగతా 2లో

## నేను కియా తీసుకొస్తే.. జగన్ మాఫియా తెచ్చాడు



కరవు నేలపై కియా పరిశ్రమను ఊహించారా?

భావితరం గురించి ఆలోచించే విధానం నాది

కియా ప్లాంట్ వద్ద చంద్రబాబు సెల్ఫీ

జగన్‌కు సెల్ఫీ ఛాలెంజ్ విసిరిన చంద్రబాబు

నిరుద్యోగ యువత కోసం సరికొత్త విధానం తెస్తాం

వైసీపీకు ఓటేస్తే ప్రజలందరికీ గొడ్డలి పోటే

వర్క్ ఫ్రమ్ హోమ్ విధానం అమలు చేస్తాం

టీడీపీ అధినేత చంద్రబాబు

వివరాలు.. 2లో

## లాభాల బాటలో ఏపీ జెన్‌కో



రూ. 33 కోట్ల నికర లాభాల ఆర్జన

5వేల మెగావాట్ల సామర్థ్యంతో పంప్డ్ స్టోరేజి ప్రాజెక్టులు

అధికారులతో సమీక్షలో మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి

**అమరావతి, ఆగస్టు 3 (మనం న్యూస్):** విద్యుత్ రంగాన్ని గాడిలో పెట్టేందుకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి తీసుకున్న విప్లవాత్మక నిర్ణయాల ఫలితంగా 2022 23 ఆర్థిక సంవత్సరంలో ఏపీజెన్‌కో రూ. 33 కోట్ల నికర లాభాలను ఆర్జించిందని రాష్ట్ర ఇంధన, అటవీ, పర్యావరణం సాంకేతిక, భూగర్భ గనుల శాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి వెల్లడించారు. అనేక ఇబ్బందులను అధిగమనించి ఏపీజెన్‌కోను లాభాల బాటలోకి తెచ్చినందుకు అధికారులను ఆయన అభినందించారు. ఏపీజెన్‌కో, నెడ్‌క్యాప్ పనితీరుపై గురువారం సచివాలయంలో మంత్రి సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎన్‌హెచ్‌పీసీ, ఏపీజెన్‌కో సంయుక్తంగా రాష్ట్రంలో 5000 మెగావాట్ల సామర్థ్యంతో పంప్డ్ స్టోరేజి ప్రాజెక్టులు నిర్మాణానికి ఈనెల రెండో వారంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి సమక్షంలో అవగాహన ఒప్పందం కుదుర్చుకోనున్నాయి. ఈ ప్రాజెకుల్ట నిర్మాణ పనులను త్వరితగతిన ప్రారంభించి పూర్తి చేసేందుకు రెండు సంస్థలు పకడ్బందీ కార్యాచరణ ప్రణాళికతో ముందుకెళ్లాలి. ఫ్లైయాష్ నిర్వహణ, విక్రయాలకు సంబంధించి పకడ్బందీ కార్యాచరణ ప్రణాళిక రూపొందించి పక్కాగా అమలు చేయాలన్నారు. బాటమ్‌యాష్ కు మార్కెట్‌లో డిమాండు పెరిగిన నేపథ్యంలో ఏపీజెన్‌కోకు ఆదాయం పెరిగేలా విధాన నిర్ణయం తీసుకుని అమలు చేయాలన్నారు. ఏపీజెన్‌కో విద్యుత్ ఉత్పత్తి పెంచారు, ..మిగతా 2లో


## నెలాఖరుకు 5లక్షల గృహాల పూర్తి



లబ్దిదారులకు అందించేలా చర్యలు

అధికారులకు సిఎస్ జవహర్ రెడ్డి ఆదేశం

**అమరావతి, ఆగస్టు 3 (మనం న్యూస్):** ఈ నెలాఖరుకు 5లక్షల గృహాలను పూర్తిచేసి ప్రారంభించి లబ్దిదారులకు అందించాలని సిఎస్ జవహర్ రెడ్డి ఆదేశించారు. గృహాలను పూర్తి చేసి వాటిని ప్రారంభించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డా.కెఎస్.జవహర్ రెడ్డి గృహ నిర్మాణ శాఖ అధికారులను ఆదేశించారు. గృహ నిర్మాణం ఆశాఖ అధికారులతో గురువారం సచివాలయంలో సమీక్షించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో జరుగుతున్న గృహ నిర్మాణ పథకాలను మరింత వేగతవం చేయాలని చెప్పారు. ఈనెలాఖరుకు 5లక్షల గృహాలను పూర్తి చేసి వాటిని ప్రారంభించి లబ్దిదారులకు అందించేందుకు వీలుగా తగు చర్యలు తీసుకోవాలని అన్నారు.అదే విధంగా నిర్మాణం పూర్తి చేసే ఇళ్ళు వాటి కాలనీల్లో తాగునీరు, విద్యుత్, రహదార్లు, డ్రైనేజి, సోక్ పిట్లు నిర్మాణం వంటి కనీస సౌకరర్యాలు పూర్తి స్థాయిలో అందుబాటులో ఉండే విధంగా చూడాలని సిఎస్ జవహర్ రెడ్డి అధికారులకు స్పష్టం ..మిగతా 2లో



## అమరావతి ఇళ్లపై ప్రభుత్వానికి షాక్

ఇళ్ల నిర్మాణాలపై హైకోర్టు బ్రేక్

రైతుల పిటిషన్‌పై ధర్మాసనం విచారణ

హైకోర్టు స్టేపై సుప్రీంలో సవాల్

పేదల ఇళ్లకు అడ్డంకులతో అన్యాయం

రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం

2



4

## మెడికల్ హబ్‌గా తిరుపతి

## నేను ఊరికే ఆరోపణలు చేయను

ఉత్తరాంధ్రలో వైసీపీ దోపిడీ దేశం మొత్తం తెలియాలి

వారాహి యాత్ర పూర్తయ్యే లోపు విశాఖలో భూ కబ్జాలు ఆగాలి

10 నుంచి మూడో విడత వారాహి యాత్ర ప్రారంభం

జనసేన అధినేత పవన్ కల్యాణ్

**మంగళగిరి, ఆగస్టు 3 (మనం న్యూస్):** మహిళల అక్రమ రవాణా గురించి మాట్లాడితే తనపై తీవ్ర స్థాయిలో విమర్శలు వచ్చాయని.. అదే విషయం కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్లో చెబితే అందరి నోర్లు మూతపడ్డాయని జనసేన అధినేత పవన్ కల్యాణ్ అన్నారు. చిన్న పిల్లల అక్రమ రవాణాలో ఏపీ మూడో స్థానంలో ఉండటంపై పవన్ ఆందోళన వ్యక్తం చేశారు. ఈనెల 10 నుంచి విశాఖలో ప్రారంభమయ్యే మూడో విడత వారాహి విజయయాత్రపై మంగళగిరిలోని పార్టీ కార్యాలయంలో విశాఖ జిల్లా నాయకులు, వారాహి యాత్ర కమిటీ సభ్యులతో ..మిగతా 2లో



## హర్యానా నుహ్‌లో దుండగుల దాడి

(మొదటిపేజీ తరువాయి)

తప్పించుకున్నారు. నూహ్ జిల్లా అడిషనల్ చీఫ్ జస్టిస్ అంజలి జైన్.. తన మూడేళ్ల కుమార్తె, గన్మెన్ సియారామ్‌తో కలిసి కారులో మధ్యాహ్నం 1 గంటలకు మందుల కోసం మెడికల్ కాలేజీకి వెళ్లారు. 2 గంటలకు వైద్య కళాశాల నుంచి తిరిగి వస్తుండగా ఢిల్లీ-అల్వార్ రోడ్డులోని పాత బస్టాండ్ సమీపంలో సుమారు 100-150 మంది అల్లరిమూకలు ఆమె కారును అడ్డుకున్నారు. కారుపై రాళ్లతో దాడి చేశారు. దీంతో కారు వెనక అద్దాలు పగిలిపోయాయి. అనంతరం ఆ ప్రాంతంలో కాల్పులు జరుపుతూ కారుకు నిప్పంటించారు. కారులో జడ్జితో పాటు మొత్తం నలుగురు ఉన్నారు. వీరంతా రోడ్డు పైనే కారు వదిలేసి ప్రాణాలు కాపాడుకోవడానికి పరుగులు తీశారు. నూహ్‌లోని పాత బస్టాండ్‌లోని వర్క్‌షాప్‌లో దాక్కున్నారు. తరువాత కొందరు న్యాయవాదులు వచ్చి వీరిని రక్షించారు. మరునాడు తన కారు కోసం వచ్చిన మహిళా జడ్జి అది పూర్తిగా కాలిపోవడం చూసి షాకయ్యారు. ఈ నేపథ్యంలో కోర్టు సిబ్బంది ఆమె తరుపున పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో సంబంధిత సెక్షన్ల కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. సోమవారం నూహ్‌లో జరిగిన హింసాకాండలో ఇద్దరు పోలీసులతో సహా ఆరుగురు మరణించారు.

## పార్లమెంటులో ఆగని ప్రకంపనలు

(మొదటిపేజీ తరువాయి)

మండిపడ్డారు. బీజేపీ ఎంపీలు పార్లమెంటును అపహాస్యం చేస్తున్నారని, ఆ పార్టీ ప్రతి చోటా విభజించి పాలించే రాజకీయాలకు పాల్పడుతోందని దుయ్యబట్టారు. మణిపూర్ హింసాకాండపై చర్చకు పట్టుబడుతున్న ప్రతిపక్షాలు వ్యూహాత్మకంగా ఓ అడుగు వెనుకకు తగ్గాయి. పార్లమెంటు వర్షాకాల సమావేశాలు గత నెల 20న ప్రారంభమైనప్పటి నుంచి ఈ అంశంపై ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ప్రకటన చేయాలని పట్టుబడుతున్న ప్రతిపక్ష పార్టీలు తమ వ్యూహాన్ని మార్చుకున్నట్లు కనిపిస్తోంది. ప్రభుత్వానికి ఓ మధ్యేమార్గ పరిష్కారాన్ని సూచించి, పార్లమెంటులో ప్రతిష్టంభనకు తెర దించేందుకు ముందుకొచ్చాయి. కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జైరామ్ రమేశ్ ఎక్స్ (ట్విటర్) వేదికగా గురువారం మధ్యాహ్నం తెలిపిన వివరాల ప్రకారం, మణిపూర్ సమస్యపై నిరంతరాయంగా చర్చించేందుకు, ప్రతిష్టంభనను తొలగించేందుకు ప్రతిపక్ష ఇండియాపక్షాలు సభా నేతకు ఓ మధ్యేమార్గ పరిష్కారాన్ని సూచించాయి. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలోని ప్రభుత్వం ఈ సూచనను అంగీకరిస్తుందని ఈ పార్టీలు ఆశిస్తున్నాయి.

## ఢిల్లీ ఆర్డినెన్స్‌కు లోక్‌సభ ఆమోదం

ప్రతిపక్షాలు నిరసన తెలపడం, సభలో గందరగోళ వాతావరణం నెలకొనడంతో.. బుధవారం సభ వాయిదా పడింది. గురువారం కూడా ఈ బిల్లుపై వాడీవేడీగా చర్చ సాగింది. దీనికి ఆమోదం తెలపకూడదని ప్రతిపక్షాలు గట్టిగానే డిమాండ్ చేశాయి. ఇలా ప్రతిపక్షాల ఆందోళన మధ్యే ఈ బిల్లుకి ఆమోదం తెలిపారు. దీంతో ప్రతిపక్షాలు వెంటనే సభ నుంచి వాకౌట్ చేశాయి. ఆమ్ ఆద్మీ పార్టీ ఎంపీ సుశీల్ కుమార్ రింక్ అయితే.. లోక్‌సభలో బిల్ పేపర్లను చింపేసి, వెల్‌లోకి విసిరేశారు. దీంతో ఆగ్రహానికి గురైన స్పీకర్.. ఆయన్ను సభ నుంచి సస్పెండ్ చేశారు. ఈ వర్షాకాల సమావేశాల పూర్తయ్యేంత వరకు సభ కార్యక్రమాలకు హాజరు కాకుండా సస్పెన్షన్ విధించారు. మరోవైపు.. సుప్రీంకోర్టు జారీ చేసిన మార్గదర్శకాల ప్రకారమే, దేశ రాజధానిలో బ్యూరోక్రాట్లను ఎవరు నియంత్రిస్తారనే దానిపై బిల్లును తీసుకొచ్చామని అమిత్‌షా పేర్కొన్నారు. దేశ రాజధాని ఢిల్లీకి సంబంధించిన ఏదైనా సమస్యపై చట్టాలు చేసే హక్కు ఉందని సుప్రీంకోర్టు ఆదేశాలు చెబుతున్నాయని.. ఢిల్లీ కోసం చట్టాలు చేసేందుకు కేంద్రాన్ని అనుమతించే నిబంధనలు రాజ్యాంగంలో కూడా ఉన్నాయని స్పష్టం చేశారు. దిలావుండగా.. ఢిల్లీలో ప్రభుత్వాధికారులపై ఎవరి నియంత్రణ ఉండాలన్న విషయంపై కేంద్రం, ఆప్ ప్రభుత్వం మధ్య గత కొన్నాళ్ల నుంచి పోరాటం జరుగుతోంది. ఈ పోరాటంలో కొన్ని నెలల క్రితం.. ఐఏఎస్‌లతో పాటు ప్రభుత్వాధికారుల బదిలీలు, నియామకాలపై ఢిల్లీ ప్రభుత్వానికే నియంత్రం ఉంటుందని సుప్రీం ఆప్ ప్రభుత్వానికి అనుకూలంగా తీర్పు ఇచ్చింది. ఈ తీర్పు తర్వాత పరిపాలన సేవల నియంత్రణను లెఫ్టినెంట్ గవర్నర్‌కు అప్పగించేలా ఆర్డినెన్స్ తెచ్చిన కేంద్రం.. ఈ వర్షాకాల సమావేశాల్లో లోక్‌సభలో ప్రవేశపెట్టి, అది ఆమోదం పొందింది.

## జ్ఞానవాపిలో పురావాస్తు సర్వే

అలహాబాద్, ఆగస్టు 3 : వారణాసిలోని జ్ఞానవాపి మసీదు విషయంలో అలహాబాద్ హైకోర్టు సంచలన ఆదేశాలు ఇచ్చింది. మసీదులో శాస్త్రీయ సర్వే చేపట్టేందుకు అలహాబాద్ హైకోర్టు పురావాస్తు శాఖకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. సర్వేను ఆపేయాలని ముస్లిం వర్గం వేసిన పిటీషన్‌ను హైకోర్టు తిరస్కరించింది. జ్ఞానవాపి మసీదులో సర్వేకు అలహాబాద్ హైకోర్టు గురువారం అనుమతి ఇచ్చింది. వాస్తవాలు బయటపడాలంటే సర్వే అవసరమని తెలిపింది. అంజుమన్ ఇంతెజామ్ దాఖలు చేసిన పిటిషన్‌ను తోసిపుచ్చింది. సర్వేకు అనుకూలంగా జిల్లా కోర్టు ఇచ్చిన తీర్పును సమర్థించింది. దీంతో హిందూ పక్షం 'హర హర మహాదేవ్' అంటూ నినాదాలు చేస్తూ, సంతోషం వ్యక్తం చేసింది. జ్ఞానవాపి మసీదులో ఆర్కియలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా సైంటిఫిక్ సర్వే జరపడం అవసరమని హైకోర్టు తీర్పు చెప్పింది. సర్వే చేసేటపుడు నిర్మాణాలకు ఎటువంటి నష్టం జరగకూడదని స్పష్టం చేసింది. సర్వేలో నిర్మాణాలకు నష్టం జరగబోదని ఏఎస్ఐ తెలిపింది. ఇదిలావుండగా, ఈ తీర్పుపై సుప్రీంకోర్టులో సవాల్ చేస్తామని ముస్లిం పక్షం తెలిపింది. సుప్రీంకోర్టులో సవాల్ చేసే అధికారం, హక్కులు ముస్లింలకు ఉన్నాయని హిందూ పక్షం తెలిపింది. అయితే న్యాయమే గెలుస్తుందన్న ధీమా వ్యక్తం చేసింది. జ్ఞానవాపి మసీదులో హిందూ దేవీ, దేవతలను పూజించేందుకు అనుమతించాలని కొందరు మహిళలు వారణాసి కోర్టును ఆశ్రయించిన సంగతి తెలిసిందే. గతంలో ఇది హిందూ దేవాలయమని, శృంగార గౌరిని ప్రతి రోజూ పూజించేందుకు అనుమతించాలని వీరు కోరారు. దీంతో కోర్టు వీడియోగ్రాఫిక్ సర్వే చేయాలని 2022లో ఆదేశించింది. ఈ సర్వేలో ఓ నిర్మాణం కనిపించింది. అది శివలింగం అని హిందువులు చెప్తుండగా, ఫౌంటెన్ అని ముస్లింలు వాదిస్తున్నారు. శివలింగం ఉన్న ప్రాంతాన్ని సీలు చేయాలని సుప్రీంకోర్టు ఆదేశించింది. మసీదు ప్రాంగణంలోని హిందూ దేవీ, దేవతలకు పూజలు చేయడానికి అనుమతించాలని కోరుతూ హిందూ మహిళలు దాఖలు చేసిన పిటిషన్లకు విచారణార్హత లేదని మసీదు కమిటీ వాదించింది. దీనిని వారణాసి జిల్లా కోర్టు 2022 సెప్టెంబరులో తోసిపుచ్చింది. ఇదిలావుండగా, ఉత్తర ప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ ఇటీవల ఓ వార్తా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో మాట్లాడుతూ, మసీదులో త్రిశూలం ఏం చేస్తోందని ప్రశ్నించారు. జ్ఞానవాపిని మసీదు అనడమే వివాదమని చెప్పారు.ఈ అంశంపై జమ్మూకశ్మీర్ మాజీ సీఎం, నేషనల్ కాన్ఫరెన్స్ అధ్యక్షుడు ఫారూక్ అబ్దుల్లా స్పందించారు. ఆయన్ను మీడియా ప్రశ్నించగా.. మందిరమైనా.. మసీదు అయినా.. దేవుడు ఒక్కడే అని, మందిరంలోనైనా.. మసీదులోనైనా.. దేవుడిని చూడవచ్చు అని ఫారూక్ అబ్దుల్లా అన్నారు.

# నేనే స్వయంగా పరిశీలిస్తా..

(మొదటిపేజీ తరువాయి)

తావులేకుండా చూడాలన్నారు. ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత విపత్తుల సమయంలో ఎలా వ్యవహరిస్తుందో మీ అందరికీ తెలుసు నేను పాలనా పగ్గాలు చేపట్టిన నాటినుంచి విపత్తుల సమయంలో నేను ఏ రకంగా కార్యకలాపాలను నిర్వహిస్తున్నానో మీరు అందరూ గమనించే ఉంటారు. దేశంలోని దాదాపు ఇతర ముఖ్యమంత్రులంతా ఈరకంగానే కార్యకలాపాలను నిర్వహిస్తుండడం మనమంతాచూస్తున్నాం అన్నారు. అధికారులకు అవసరమైన నిధులు, వనరులు సమకూర్చి వారికి సమర్థవంతంగా సహాయ, పునరావాస కార్యక్రమాలు జరిగేలా చేస్తున్నామన్నారు. విపత్తు సంకేతాలు రాగానే కలెక్టర్లకు ముందస్తుగా నిధులు విడుదల చేస్తున్నామని అన్నారు. మీరు అడిగిన టిఆర్ 27 కింద నిధులు సహా, అవసరమైన వనరులను సమకూరుస్తూ అధికారులను ఎంపవర్ చేస్తున్నామన్నారు. సహాయ, పునరావాస చర్యలు సమర్థవంతంగా చేపట్టేలా అన్నిరకాలుగా ఈ ప్రభుత్వం నాలుగేళ్లకాలంగా తోడుగా నిలుస్తోందన్నారు. తర్వాత బాధితులకు సరైన విధంగా సహాయం అందించేలా తగినన్ని చర్యలు తీసుకోవడానికి సరిపడా సమయం ఇస్తున్నామన్నారు. ఆ తర్వాత ముఖ్యమంత్రిగా నేను స్వయంగా వచ్చి క్షేత్ర స్థాయిలో కలెక్టర్లుగా మీరు, అధికారులు, సిబ్బంది సహాయ పునరావాస కార్యక్రమాలు ఏరకంగా చేపట్టారో స్వయంగా పరిశీలిస్తున్నాను. బాధితులను స్వయంగా అడిగి వివరాలు తెలుసుకుంటున్నాను. ఈసారికూడా నేను వస్తాను, క్షేత్రస్థాయిలో మీరు తీసుకున్న చర్యలు, అందించిన సహాయంపై సమీక్ష చేస్తాను. ఒక్క బాధిత కుటుంబం కూడా వచ్చి, వరద ప్రభావితమైనప్పటికీ తమకు సహాయం అందలేదని చెప్పే పరిస్థితి ఉండకూడదన్నారు. వరద సహాయ కార్యక్రమాల్లో ఉదారంగా వ్యవహరించాలని, మానవీయతతో, సానుభూతితో ఉండాలని ఇదివరకే నేను చెప్పాను. మరోసారి స్పష్టంచేస్తున్నాను. మనం ఆ పరిస్థితుల్లో ఉంటే అధికారులనుంచి ఎలాంటి సహాయం కోరుతామో ఆతరహాలోనే అధికారులుగా మీరు స్పందించాలన్నారు. ఇంట్లోకి వరదనీరు వస్తే కచ్చితంగా ఇంటికి రూ.2వేలు రూపాయలు ఇవ్వాలి. మళ్లీ ఒక్కసారి పరిశీలించి, ఎవ్వరికైనా అందకపోతే తగిన చర్యలు తీసుకోండి. అలాగే ఇంట్లోకి వరదనీరు రాకపోయినా, వరద కారణంగా సంబంధాలు తెగిపోయిన వారికి కచ్చితంగా నిర్ణయించిన రేషన్‌అందించాలి. అదే సయమంలో సహాయ శిబిరాల్లో ఉండి, వారు తిరిగి ఇళ్లకు వెళ్లేటప్పుడు ప్రతి కుటుంబానికి రూ.2000, వ్యక్తులైతే రూ.1000లు ఇచ్చి పంపించాలి. క్యాంపులు కొనసాగిస్తున్న చోట ఆహారం, తాగునీరు, సదుపాయాల విషయంలో ఒక్క ఫిర్యాదు కూడా రాకూడదు. మనం ఏరకమైన సదుపాయాలు ఆశిస్తామో, శిబిరాల్లో కూడా అలాంటి సదుపాయాలే ఉండాలి. మా కలెక్టర్ మమ్మల్ని బాగా చూసుకున్నారనే మాట వినిపించాలి. వరద కారణంగా కచ్చా ఇల్లు పాక్షికంగానైనా, పూర్తిగా నైనా ధ్వంసం అయితే ఎట్టిపరిస్థితుల్లోనూ వర్గీకరణ చేయొద్దు. వారందరికీ కూడా రూ.10 వేలు చొప్పున సహాయం అందించాలన్నారు. ఆ డబ్బులు తన ఇంటిని బాగుచేసుకోవడానికి ఉపయోగపడతాయి. వైద్యశిబిరాలను కొనసాగించండి. వరద నీరు తగ్గగానే పారిశుద్ధ్య కార్యక్రమాలు కొనసాగించండి, ఇది చాలా ముఖ్యమైన అంశం. మిగిలిన ప్రాంతాలనుంచి వరద బాధిత ప్రాంతాలకు పారిశుద్ధ్య కార్మికులను తరలించండి. పీహెచ్‌సీలలో, విలేజ్ క్లినిక్స్‌లలో సరిపడా మందులు ఉండేలా చూసుకోండి. పాముకాట్లకు సంబంధించిన మందులను అందుబాటులో ఉంచేలా చూసుకోండి. వరద ప్రభావం తగ్గిన వెంటనే.. పంట నష్టం, ఆస్తి నష్టంపై వెంటనే ఎన్యుమరేషన్ చేసి గ్రామ, వార్డు సచివాలయాల్లో సోషల్‌ఆడిట్ కోసం జాబితాను ఉంచండి. ఆ తర్వాత కూడా ఎవరైనా మాకు నష్టం జరిగిందని వస్తే.. మరోసారి క్షేత్రస్థాయిలో పర్యటించి అంచనా వేయండి. అత్యంత పారదర్శకంగా పంటనష్టానికి, ఆస్తి నష్టానికి సంబంధించిన పరిహారం అందించండి. అవసరమైన చోట వెంటనే కొత్త ఇళ్లను మంజూరు చేయండి. ఏటిగట్ల మీద ఉన్నవారికి పక్కా ఇళ్లను మంజూరు చేయండి. వరద వచ్చిన ప్రతిసారి వారు ఇబ్బందిపడకుండా వారికోసం ఇళ్లను మంజూరుచేయాల్సిన బాధ్యత కలెక్టర్లదేనని అనినారు. అవసరమైన స్థలాన్ని సేకరించి, వారికి ఇళ్ల పట్టాలు ఇచ్చి, ఇళ్లను మంజూరు చేయండి:? పోలవరం ఎగువన తరచుగా ముంపునకు గురయ్యే ప్రాంతాలకు ఆర్‌అండ్‌ఆర్ కార్యక్రమాల్లో మొదటి ప్రాధాన్యత ఇవ్వండని అన్నారు. పశువులకు గ్రాసం కొరతలేకుండా చూడండి. దెబ్బతిన్న రోడ్లు, కల్వర్టులు తదితర నిర్మాణాల విషయంలో వెంటనే మరమ్మతులు చేపట్టాలి వరద బాధిత ప్రాంతాల్లో రక్షిత తాగునీటి సరఫరాను కొనసాగించాలి:? వరద ప్రభావం తగ్గి పరిస్థితి మెరుగుపడేంతవరకూ వారికి రక్షిత తాగునీటిని అందించాలని సీఎం జనగ్ అన్నారు. సోమ, మంగళవారాల్లో నేను వరద బాధిత ప్రాంతాల్లో పర్యటిస్తానని జగన్ తెలిపారు.



### వర్సిటీలు, ట్రిపుల్ ఐటీల్లో

### 3,295 పోస్టుల భర్తీకి సీఎం జగన్ ఆమోదం

అమరావతి: ఏపీలోని వర్సిటీలు, ట్రిపుల్ ఐటీల్లో 3,295 పోస్టులను ఏపీపీఎస్సీ ద్వారా భర్తీకి సీఎం జగన్ ఆమోదం తెలిపారు. ఇందులో 2,635 అసిస్టెంట్ ప్రొఫెసర్, అసోసియేట్ ప్రొఫెసర్ పోస్టులు, ట్రిపుల్ ఐటీల్లో 660 పోస్టులు భర్తీ చేయనున్నారు. నవంబరు 15 నాటికి నియామక ప్రక్రియ పూర్తి చేయాలని అధికారులను సీఎం ఆదేశించారు. తాడేపల్లిలోని క్యాంపు కార్యాలయంలో ఉన్నత విద్యాశాఖపై సమీక్ష నిర్వహించిన సీఎం ఈమేరకు నిర్ణయం తీసుకున్నారు. మంత్రి బొత్స సత్యనారాయణ, ఉన్నతాధికారులు సమీక్షలో పాల్గొన్నారు.

# నేను కియా తీసుకొస్తే.. జగన్ మాఫియా తెచ్చాడు

అనంతపురం, ఆగస్టు 3 (మనం న్యూస్): పెనుగొండ నియోజకవర్గంలో కియా కార్ల పరిశ్రమను తెలుగుదేశం అధినేత చంద్రబాబు సందర్శించారు. టీడీపీ హయాంలో వచ్చిన కియా కార్ల పరిశ్రమ వద్ద సెల్ఫీ తీసుకుని వైసీపీ ప్రభుత్వానికి ఛాలెంజ్ విసిరారు. వైసీపీ అనంతపురం జిల్లాకు తెచ్చిన పరిశ్రమలు ఎన్ని?, పూర్తి చేసిన సాగునీటి ప్రాజెక్టులు ఎన్నో చెప్పాలంటూ చంద్రబాబు ఛాలెంజ్ చేశారు. అనంతపురం జిల్లాలో కియా ప్రపంచం సృష్టించామని గుర్తు చేశారు. ఇదీ తన విజన్ అన్న ఆయన.. విధ్వంసం సైకో నైజమని మండిపడ్డారు. కరవు నేలపై ఎవరైనా కియా పరిశ్రమను ఊహించారా? అని ప్రశ్నించారు. అనంతపురం జిల్లాపై తనకున్న ప్రేమతోనే ఈ ప్రాజెక్టు తీసుకొచ్చానని వెల్లడించారు. 6 నెలల్లోనే గొల్లపల్లి పూర్తి చేసి కియాకు నీరిచ్చామన్నారు. రాళ్ల సీమలో కియా సిరులు పండిస్తోంది.. ఇది తెలుగుదేశం పార్టీ విజయమని పేర్కొన్నారు. 10లక్షల కార్లు ఇక్కడి నుంచి ఉత్పత్తి చేసిన ఉద్యోగులు జై బాలయ్య పాటకు డ్యాన్స్ చేశారంటే.. అదీ ఘనత అని తెలిపారు. కియా ప్లాంట్ వల్ల 13000 మంది డైరెక్ట్ గా 50,000 మంది ఇన్‌డైరెక్టుగా ఉద్యోగాలు వచ్చాయి. ఐదు సంవత్సరాలు అయింది వైసీపీ అధికారంలోకి వచ్చి... ఒక రోడ్డు వేశారా.. ఒక ప్రాజెక్టు కట్టారా ఒక ఇండస్ట్రీ వచ్చిందా... చాలా పరిశ్రమలు ఇక్కడి నుంచి పోయాయి. కియా పరిశ్రమతో రాష్ట్ర ఆర్థిక పరిస్థితి మెరుగుపరిచామన్నారు. కియా కార్ల అమ్మకాల ద్వారా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు రూ.వేల కోట్ల ఆదాయం వస్తుందన్నారు. ఇక్కడి ఎంపీ బట్టలు విప్పి రోడ్డుపైకి వస్తాడేమోనని తనకే భయం వేస్తోందని ఆక్షేపించారు. కుల, మత, ప్రాంతం పేరుతో ఇష్టానుసారంగా రాజ్యాధికారం చేయనివ్వమని చంద్రబాబు హెచ్చరించారు.

వైనాట్ 175 అని పులివెందులే అడుగుతోందని.. కదిరి ఇంకెంత విజృంభించాలని చంద్రబాబు వ్యాఖ్యానించారు. సాగునీటి ప్రాజెక్టుల సందర్శనలో భాగంగా సత్యసాయి జిల్లా కదిరిలో గురువారం రాత్రి నిర్వహించిన బహిరంగ సభలో చంద్రబాబు మాట్లాడారు. వైసీపీ దుర్మార్గులు చేసిన పాపం రాష్ట్రానికి తీరని ద్రోహమని మండిపడ్డారు. యువత భవిష్యత్తు కోసమే తన పోరాటమని స్పష్టం చేశారు. ఆలమట్టి, తుంగభద్రలపై ప్రాజెక్టులు కడుతున్నారు. గోదావరి నీళ్లు రాయలసీమకు రాకుంటే భవిష్యత్తులో తీవ్ర నష్టం తప్పదని ఆందోళన వ్యక్తం చేశారు. పోలవరం పూర్తయితే ఏ సమస్యా ఉండదన్నారు. పోలవరం ఎప్పుడు పూర్తి చేస్తావో చెప్పమంటే మంత్రి 'బ్రో' సినిమా కలెక్షన్ల గురించి మాట్లాడుతున్నారని విమర్శించారు. వైసీపీకు మళ్లీ ఓటేస్తే ప్రజలందరికీ ఇక గొడ్డలి పోటేనని చంద్రబాబు అన్నారు. బాబాయ్ని చంపే వ్యక్తుల్ని భరించే పరిస్థితుల్లో ప్రజలు ఉన్నారా? అని ప్రశ్నించారు. జగన్రెడ్డి విశ్వసనీయత ఏపాటిదో ఆయన చెల్లెలు షర్మిలే చెబుతుందన్నారు. జగనన్న వదిలిన బాణం దారితప్పి ఎక్కడికో వెళ్లిపోయిందని ఎద్దేవా చేశారు. సొంత చెల్లికే వెన్నుపోటు పొడిచిన వారు నా గురించి మాట్లాడతారా అని ఆక్షేపించారు. ఎంపీ టికెట్ ఇస్తానని షర్మిలతో పాదయాత్ర చేయించి, రాజశేఖర్రెడ్డి ఆస్తిలో సమాన వాటా కూడా ఇవ్వలేదని దుయ్యబట్టారు. వివేకాను చంపింది ఎవరంటే జగన్ కుటుంబమేనని పులివెందుల ముక్తకంఠంతో నినదించిందన్నారు. వివేకా హత్యపై సునీత అడిగే ప్రశ్నలకు ఎందుకు సమాధానం చెప్పలేకపోతున్నారని మండిపడ్డారు. వైసీపీ శ్రేణులు కర్రలతో దాడికి వస్తే.. కర్రలతోనే బడిత పూజ చేయాలని తెలుగుదేశం శ్రేణులకు సూచించారు. ధర్మాన్ని కాపాడేందుకు మనం చేసేది ధర్మయుద్ధమని తెలిపారు. ఇందుకు ప్రతి ఇంటి నుంచి ఒకరు ధైర్యంగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు. వైసీపీ ప్రభుత్వానికి రోజులు దగ్గరపడ్డాయని, ఇంకా ఆరు నెలలు మాత్రమే ఉందన్నారు.

### వర్క్ ఫ్రమ్ హోమ్ విధానం అమలు చేస్తాం..

నిరుద్యోగ యువత ప్రపంచమంతా పనిచేసే విధంగా సరికొత్త విధానానికి శ్రీకారం చుడతామని చంద్రబాబు తెలిపారు. కరోనా సమయంలో వర్క్ ఫ్రమ్ హోం విధానం అందరికీ అలవాటైందన్నారు. అదే పద్ధతిలో ప్రపంచంలోని ఏ సంస్థతో అయినా ఇంటి నుంచే పనిచేసే విధానం తీసుకొస్తామన్నారు. మండలానికి రెండు చోట్ల వర్క్ స్టేషన్లు పెట్టి, నెలలో 10రోజులు అక్కడ, మిగిలిన 20 రోజులు వర్క్ ఫ్రమ్‌హోం అమలయ్యే విధానం తీసుకొస్తామని వెల్లడించారు.

# అమరావతి ఇళ్లపై ప్రభుత్వానికి షాక్

అమరావతి, ఆగస్టు 3 (మనం న్యూస్): అమరావతిలో వివాదమైన ఇళ్ల నిర్మాణంపై హైకోర్టు స్టే విధించింది. అక్కడ ఎలాంటి ఇళ్ల నిర్మాణాలు చేపట్టరాదని కీలక తీర్పు వెల్లడించింది. అమరావతిలోని ఆర్5 జోన్‌లో ఇళ్ల నిర్మాణంపై హైకోర్టు స్టే ఇచ్చింది. ఆ ప్రాంతంలో రాజధానిలో ఉన్న వారికి కాకుండా వేరే ప్రాంతాల వారికి స్థలాలు ఇచ్చారని రాజధాని ప్రాంత రైతులు కోర్టులో కేసులు వేశారు. రాజధాని ప్రాంత రైతు సంక్షేమ సంఘాలు, రాయపూడి దళిత బహుజన సంక్షేమ సంఘాలు వేసిన పిటిషన్ విచారించిన త్రిసభ్య ధర్మాసనం స్టే ఇచ్చింది. ఇప్పిటేక ప్రభుత్వం ఇక్కడ వివిధ వర్గాలకు ఇళ్లు కట్టించేందుకు 1402 ఎకరాలు కేటాయించింది. ఇందులో గుంటూరు, ఎన్టీఆర్ జిల్లాలకు చెందిన వారిని లబ్దిదారులుగా చేసింది. దీనిపైనే అమరావతి రైతులు పోరాటం చేస్తున్నారు. హైకోర్టు తీర్పు అమరావతికి రైతులకు అతిపెద్ద శభవార్తగా చెప్పుకోవాలి. అలాగే జగన్ ప్రభుత్వానికి భారీ షాక్ అనవచ్చు. ఆర్5 జోన్‌లో ఇళ్ల నిర్మాణంపై ఏపీ హైకోర్టు స్టే ఇచ్చింది. ఇళ్ల నిర్మాణాన్ని వెంటనే నిలిపివేయాలని ఆదేశాలు జారీ చేసింది. ఈ మేరకు హైకోర్టు త్రిసభ్య ధర్మాసనం మధ్యంతర ఉత్తర్వులు వెలువరించింది. జస్టిస్ డివిఎస్ఎస్ సోమయాజులు, జస్టిస్ చీకటి మానవేంద్రనాథ్ రాయ్, జస్టిస్ రవినాథ్ తిల్హారిలతో కూడిన హైకోర్ట్ ఫుల్ బెంచ్ఇళ్ల నిర్మాణంపై స్టే విధిస్తూ ఆదేశాలిచ్చింది. అమరావతిలోని ఆర్ 5 జోన్‌లో ఇళ్ల నిర్మాణాన్ని నిలువరించాలంటూ దాఖలైన వ్యాజ్యాలకు సంబంధించి హైకోర్టు త్రిసభ్య ధర్మాసనం గురువారం మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. ఇరువైపుల వాదనలు ముగియడంతో అనుబంధ పిటిషన్లపై నిర్ణయాన్ని వెల్లడించేందుకు హైకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ డీవీఎస్ఎస్ సోమయాజులు, జస్టిస్ సీహెచ్ మానవేంద్రనాథ్ రాయ్, జస్టిస్ రవినాథ్ తిల్హారితో కూడిన త్రిసభ్య ధర్మాసనం ఇటీవల తీర్పును రిజర్వ్ చేసిన విషయం తెలిసిందే. రాజధాని అమరావతిలో ఆర్ 5 జోన్‌కి సంబంధించి సీఆర్డీఏ చట్టాన్ని సవరించి తెచ్చిన యాక్ట్ 13/2022, జీవో 45ని సవాల్ చేస్తూ రాయపూడి దళిత బహుజన సంక్షేమ జేఏసీ, ఫార్మర్స్ వెల్ఫేర్ అసోసియేషన్లు వ్యాజ్యాలు దాఖలు చేశాయి.

### హైకోర్టు స్టేపై సుప్రీంలో సవాల్

ఏపీ రాజధాని అమరావతిలో ఆర్5 జోన్ ఇళ్ల నిర్మాణంపై గురువారం ఏపీ హైకోర్టు స్టే ఇచ్చింది. ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేసింది. ఈ విషయంపై జగన్ ప్రభుత్వం సుప్రీం కోర్టుకు వెళ్లాలని నిర్ణయం తీసుకుంది. ఇళ్ల నిర్మాణం ఆగితే పేదలకు నష్టం జరగలదని ప్రభుత్వం వాదిస్తోంది. వారికి గూడు కల్పించాలన్న సంకల్పంతో ఇళ్ల పట్టాలు ఇచ్చి, నిర్మాణాలకు అనుమతి ఇచ్చామని పేర్కొంది. హైకోర్టు తీర్పును సుప్రీంలో సవాల్ చేయాలని నిర్ణయించింది.

## లాభాల బాటలో ఏపీ జెన్‌కో

(మొదటిపేజీ తరువాయి)

అలాగే ఇంధన ఉత్పత్తి వ్యయం తగ్గింపుపై కూడా ప్రధానంగా దృష్టిపెట్టాలి. మరీ ముఖ్యంగా ఆర్టీపీపీలో ఆగ్జిలరీ వినియోగం చాలా ఎక్కువగా ఉంది. దీనిని సాధ్యమైనంతవరకూ తగ్గించాలని అన్నారు.. విశాఖలో జరిగిన పెట్టుబడుల సదస్సులో చేసుకున్న ఒ ప్పందాలన్నీ అతి త్వరగా కార్యరూపం దాల్చేలా కార్యాచరణ ప్రణాళిక రూపొందించి ముందుకెళ్లాలి. అనంతపురం, వైఎస్సార్ జిల్లాల్లో ప్రభుత్వ భూమి అందుబాటులో ఉన్నందున అక్కడ సోలార్, విండ్ ప్రాజెక్టుల ఏర్పాటుకు త్వరితగతిన చర్యలు తీసుకోవాలి. ఎంఓయూ లు కుదుర్చుకున్న సంస్థలతో సమన్వయం చేసుకుని త్వరితగతిన అన్ని రకాల అనుమతులు తీసుకుని పనులు ప్రారంభించేలా చూడాలి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు సంబంధించిన సంస్థల నుంచి చట్టబద్ధమైన అనుమతులు త్వరగా తీసుకునేందుకు నైపుణ్యం, అనుభవం ఉన్న కన్సల్టెన్సీలను వినియోగించుకోవాలి. అటవీ శాఖ నుంచి మొదటి దశ అనుమతులు తీసుకుని ప్రత్యామ్నాయ వనీకరణ కింద ఎక్కడ అందుబాటులో ఉంటే అక్కడ భూములు అటవీశాఖకు కేటాయించి రెండోదశ అనుమతులు తీసుకోవాలన్నారు. డాక్టర్ నార్లతాతావు థర్మల్ విద్యుత్ కేంద్రం, ఆర్టీపీపీ యూనిట్లు చాలా పాతవని, అందువల్ల విద్యుత్ ఉత్పత్తి వ్యయం కొంత ఎక్కువగా ఉందని, అయినప్పటికీ సాధ్యమైనంత తగ్గించడానికి ప్రయత్నిస్తామని ఇంధన శాఖ స్పెషల్ సీఎస్, ఏపీజెన్‌కో ఛైర్మన్ విజయానంద్, ఏపీజెన్‌కో మేనేజింగ్ డైరెక్టర్ కేవీఎన్ చక్రధర్ బాబు మంత్రికి వివరించారు. ఆర్టీపీపీకి బొగ్గు రవాణా వ్యయం ఎక్కువగా ఉండటం కూడా ఉత్పత్తి వ్యయం పెరగడానికి కారణమవుతోందని వివరించారు. ఈ సంవత్సరం రికార్డు స్థాయిలో 112 మిలియన్ యూనిట్ల విద్యుత్‌ను సరఫరా చేసిన ఘనత ఏపీజెన్‌కో సాధించిందని, ఇందుకు సహకారం అందించినందుకు ముఖ్యమంత్రికి, మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డికి, స్పెషల్ సీఎస్ విజయానంద్‌కి ఏపీజెన్‌కో ఎండీ చక్రధర్ బాబు దన్యవాదాలు తెలిపారు. ఇంధన శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్, ఏపీజెన్‌కో మేనేజింగ్ డైరెక్టర్ కేవీఎన్ చక్రధర్ బాబు, ఇంధన శాఖ జాయింట్ డైరెక్టరు కుమార్ రెడ్డి, నెడ్‌క్యాప్ ఎండీ రమణారెడ్డి, ఏపీజెన్‌కో డైరెక్టర్లు బి.వెంకటేశులు రెడ్డి, మహమ్మద్ రఫీ, చంద్రశేఖర్ రావు, ఆంటోనీరాజ్, సత్యనారాయణ, చీఫ్ ఇంజినీర్లు, ఇతర ఉన్నతాధికారులు ఈ సమీక్షలో పాల్గొన్నారు.

## నేను ఊరికే ఆరోపణలు చేయను

(మొదటిపేజీ తరువాయి)

పవన్ సమావేశ మయ్యారు. ఈ సందర్భంగా పవన్ మాట్లాడుతూ.. 'మహిళలు మిస్సవుతున్నారని చెప్పిన తర్వాత తిరుపతి వెళ్తే.. అలా ఎలా చెప్పేస్తారని ఎస్పీ అడిగారు. కేంద్రం నుంచి వచ్చిన డేటా ఆధారంగా అని బలంగా చెప్పా. రాష్ట్రంలో 30వేల మంది మహిళలు మిస్సయ్యారనే విషయం కేంద్ర హోంశాఖ పార్లమెంట్లో చెప్పడం నా మాటలకు బలం చేకూర్చింది. ఏం మాట్లాడినా ఒకటికి రెండు సార్లు చెక్ చేసుకుని మాట్లాడతా. ఊరికే ఆరోపణలు చేయను. వాలంటీరు వ్యవస్థపై చేసిన విమర్శలు పెందుర్తిలో రుజువయ్యాయి. పెద్దావిడను వాలంటీరు హత్య చేసిన విషయం నన్ను కదిలించింది. వారాహి యాత్రలో భాగంగా ఆ కుటుంబాన్ని కలుస్తా. పంచాయతీ రాజ్ వ్యవస్థను చంపేయడానికి సృష్టించిన ఒక సమాంతర వ్యవస్థే వాలంటీర్ వ్యవస్థ. రాష్ట్రంలో చిన్న పిల్లల అక్రమ రవాణా కూడా ఎక్కువగా ఉంది. నోబెల్ శాంతి బహుమతి గ్రహీత కైలాస్ సత్యర్థి ఓ స్వచ్ఛంద సంస్థతో కలసి రూపొందించిన నివేదికలో చైల్ ట్రాఫికింగ్ ఉన్న రాష్ట్రాల్లో ఆంధ్రప్రదేశ్ టాప్ త్రీలో ఉంది. 2021-22 మధ్య కాలంలో 210 చైల్ ట్రాఫికింగ్ కేసులు ఉన్నాయని నివేదికలో వెల్లడించారని పవన్ తెలిపారు. మూడో విడత వారాహి యాత్ర పూర్తయ్యే లోపు విశాఖలో భూ కబ్జాలు ఆగాలని, ఉత్తరాంధ్ర వనరులు దోచేవారిని నిలువరించాలని పవన్ కల్యాణ్ కోరారు. ఉత్తరాంధ్రలో జరుగుతున్న వనరుల దోపిడీ దేశం మొత్తం తెలియాలన్నారు. వారాహి విజయ యాత్రలో భాగంగా మంత్రులు, వైసీపీ నేతల కనుసన్నల్లో కబ్జాకు గురైన భూములు, కరిగిపోతున్న ఎర్రమట్టి దిబ్బలు, రుషికొండను కచ్చితంగా పరిశీలిస్తామన్నారు. వైసీపీ పాలనలో విశాఖలో విపరీతమైన భూ ఆక్రమణలు, ప్రకృతి విధ్వంసం జరుగుతున్నాయని ఆరోపించారు. వైసీపీ అధికారంలోకి వస్తే కొండలు మింగేస్తారని ఎన్నికల ముందే చెప్పిన విషయాన్ని ఈ సందర్భంగా పవన్ గుర్తు చేశారు. డ్రెడ్జింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ప్రైవేటీకరణ అంశంలో అభ్యంతరాలు లేవనెత్తగా కేంద్రానికి సబబుగా అనిపించి నిర్ణయం వెనక్కి తీసుకుందన్నారు. స్టీల్ ప్లాంట్ విషయంలో ప్రజలు రోడ్ల మీదకు వస్తే కేంద్రం ఖచ్చితంగా పరిశీలిస్తుందని, మొండిగా ముందుకెళ్లదని పవన్ అభిప్రాయపడ్డారు. దిల్లీకి వెళ్లిన ప్రతిసారి స్టీల్ ప్లాంట్ గురించి అడుగుతున్నట్లు చెప్పారు. గంగవరం పోర్టు అదానీ నిర్వహణకు వెళ్ళినపుడు వారికి మెయిన్ పోర్టులో ఉద్యోగాలు ఇవ్వలేదన్నారు.

## నెలాఖరుకు 5లక్షల గృహాల పూర్తి

(మొదటిపేజీ తరువాయి)

చేశారు. గృహనిర్మాణాలు పూర్తి చేసే కాలనీల్లో ప్రత్యేక ఆర్చ్‌లను ఏర్పాటు చేయాలని అన్నారు.ప్రతి జిల్లాలో ఈనెలాఖరుకు గృహనిర్మాణ కాలనీలను పూర్తి చేసి ప్రారంభించి లబ్దిదారులకు అందించేందుకు వీలుగా జిల్లా కలక్టర్లు యుద్ధప్రాతిపదిక ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డా.కెఎస్.జవహర్ రెడ్డి ఆదేశించారు. అదే విధంగా పట్టణ ప్రాంతాల్లో నిర్మిస్తున్న టిడ్కో గృహాలు,ప్రధానమంత్రి ఆవాస యోజన గ్రామీణ్ గృహ నిర్మాణాల ప్రగతిని సిఎస్.జవహర్ రెడ్డి సమీక్షిస్తూ ఈగృహాలను కూడా నిర్దేశిత గడువు ప్రకారం సకాలంలో పూర్తి చేసి లబ్దిదారులకు అందించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఇంకా ఈసమావేశంలో గృహ నిర్మాణ పథకాలకు సంబంధించి వివిధ అంశాలపై సిఎస్ జవహర్ రెడ్డి అధికారులతో సమీక్షించారు.అంతకు ముందు గృహ నిర్మాణ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అజయ్ జైన్ రాష్ట్రంలో జరుగుతున్న గృహ నిర్మాణాల ప్రగతిని వివరించారు. ఈసమావేశంలో రాష్ట్ర గృహ నిర్మాణ సంస్థ ఎండి లక్ష్మీ షా,జెఎండి యం.శివ ప్రసాద్, టిడ్కోయండి సిహెచ్. శ్రీధర్,సిఇ జివి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## డబుల్ ఇంజిన్ సర్కార్ సాధించిందేమిటీ

(మొదటిపేజీ తరువాయి)

నేతలు హర్యానాలో అల్లర్లు జరుగుతుంటే ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. ఈశాన్య రాష్ట్రం మణిపూర్‌లో మూడు నెలలుగా జరుగుతున్న హింసను ఎందుకు ఆపలేకపోతున్నారని మండిపడ్డారు. 'మణిపూర్, హర్యానాల్లో ఉన్నది బీజేపీ ప్రభుత్వాలే. కేంద్రంలోనూ ఆ పార్టీ కూటమే అధికారంలో ఉంది. రెండు రాష్ట్రాల్లో అల్లర్లు జరుగుతుంటే డబుల్ ఇంజిన్ సర్కార్ ఏం చేస్తోంది..? మణిపూర్ పరిస్థితి గురించి నేను పదేపదే అడిగాను. మణిపూర్ లో ఉన్న గవర్నర్ ఓ మహిళ. అక్కడ మహిళలపై అఘాయిత్యాలు జరుగుతుంటే రాష్ట్ర ప్రభుత్వం ఏం చేయలేకపోతోంది. డబుల్ ఇంజిన్ ఎక్కడుంది..? కనీసం హహిళలను రక్షించే ప్రయత్నం కూడా చేయని నేతలు హిందూత్వ గురించి మాట్లాడుతున్నారు. ఇలాంటి నేతల నుంచి ప్రజా సంక్షేమం ఏం ఆశిస్తాం. రామరాజ్యం అంటే ఇదేనా..?' అని ఉద్ధవ్ ఠాక్రే ప్రశ్నించారు.

## నేడు సైకిల్ ర్యాలీపై టిడిపి నేతల సమీక్ష సమావేశం

రామకుప్పం, ఆగస్టు 3, మనం న్యూస్ : రామకుప్పం మండలంలో నేడు శుక్రవారం 4 వతేది మండలంలో టి. డి. పి ఆధ్వర్యంలో సూపర్ సిక్స్ కార్యక్రమాలపై సైకిల్ ర్యాలీ చేయాలని గురువారం టి. డి. పి నేతలు మండల సమీక్షా సమావేశం నిర్వహిం చారు ఈ సందర్భంగా వీరు మాట్లాడతూ మహానాడులో తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబునాయుడు ప్రకటించిన తొలి విడత ప్రణాళికలోని సూపర్ సిక్స్ కార్యక్రమాలపై రామకుప్పం మండలంలో 4 రోజులు పాటు సైకిల్ ర్యాలీలు చెపడుతున్నట్లు తెలియజేశారు నేడు సైకిల్ ర్యాలీ నేడు శుక్రవారం మధ్యాహ్నం 12.10 గంటలకు రామకుప్పం టౌన్‌లో ప్రారంబించి రాజుపేట కొంగనపల్లి చెల్దిగానిపల్లి బైపరడ్ల పల్లి గ్రామపంచ్చాయితీల్లో జరుగుతుంది 5 వతేది మానేంద్రం, ముద్దనపల్లి, బంధార్లపల్లి, గోరివిమాకుల పల్లి, పంధ్యాలా మడుగు, పి. ఎం. కె తాండాగ్రామ పంచాయితీల్లో 6 వతేది నారాయణపురం తాండా, నానియాలు,వీర్నమాల వీర్నమలతాండా, గుట్టురు, చిక్కపల్లి తాండా పంచాయితీల్లో,7వతేది ,సింగసముద్రం, కేంచనబల్ల, విజలాపురం ఉన్సీగానిపల్లి, బళ్ళ గ్రామపంచ్చాయితీల్లో జరుగుతుందన్నారు ముందుస్తూ ఎన్నికలు ప్రణాళికతో యువత మహిళలు పాల్గొని రైతులకోసం ప్రకటించిన సూపర్ సిక్స్ కార్యాక్ర మాలుపై గ్రామ ప్రజలకు వివరిస్తూ నుండి రామకుప్పం మండలం లో 4 రోజులు పాటు సైకిల్ యాత్ర నిర్వహించడం జరుగుతుం దన్నారు వై. సి. పి పాలనలో జరుగుతున్న ఆరాచకాలు అవినీతి దౌర్జన్యాలు ప్రజా క్షేత్రంలో ఎండగడతామన్నారు ఈ కార్యక్రమంలో టి. డి. పి కుటుంబ సభ్యులు భూత్ కమిటీ మహిళలు యువత క్లస్టర్ ఇంచార్జీ లు పాల్గొని జయప్రదం చేయాలని పిలుపు నిచ్చారు ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు ఏ. ఆనందరెడ్డి మాజీ అధ్యక్షుడు సి. ఆంజనేయరెడ్డి రాష్ట్ర ఎస్సీ అధ్యక్షుడు మునస్వామి రామ మూర్తి గంట్లగౌడు యువత విశ్వనాథ్ నరసింహులు రఫీ మంజునాథ్ వెంకటరమణ బాలు వెంకట్రామారెడ్డి తదితరులు పాల్గొన్నారు

## ఎమ్మెల్యే చెవిరెడ్డి చేసిన మేలు మరువలేనివి

- డివిజన్ అధ్యక్షులు గురు శంకర్



చిన్నగొట్టిగల్లు, ఆగస్టు 3, మనం న్యూస్: చంద్రగిరి నియోజకవర్గ ప్రజలకు ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి చేసిన మేలులు మరువలేనివని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు తమ్మిశెట్టి గురు శంకర్ అన్నారు. గురువారం ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి ఆదేశాలతో డివిజన్ అధ్యక్షుడు తమ్మిశెట్టి గురుశంకర్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా తమ్మిశెట్టి గురుశంకర్ మాట్లాడుతూ ప్రతి గురువారం వ్యాపార సముదాయాలకు వస్తున్న సమీప పల్లె ప్రజలకు, వ్యాపారులు, పేద ప్రజలకు పసందైన రుచికరమైన భోజనం అందిస్తూ ఉండడంతో అన్నదాన కార్యక్రమానికి విశేష ఆదరణ లభిస్తున్నది. ప్రజలను ఆదుకునే విధంగా పలు సేవా కార్యక్రమాలు చేస్తున్న చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి ఎమ్మెల్యేగా మనకు ఉండడం నియోజకవర్గం ప్రజల అదృష్టం అని అన్నారు. నియోజకవర్గాన్ని తన సొంత కుటుంబంగా భావించి ప్రజల యోగక్షేమాలు చూసుకుంటున్న చెవిరెడ్డి భాస్కర్ రెడ్డికి ప్రజలు అడుగడుగున నిరాజనాల పలుకుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ భూపాల్ ఎంపీటీసీ సునీత దాము, వైస్ సర్పంచ్ ఉమా భార్గవి, గ్రామ కమిటీ అధ్యక్షులు రమణ నాయకులు మురళి తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ సిటీ పరిధిలో టాలెంట్ సొల్యూషన్స్ (సిఈఎల్) ప్రొవైడర్ గ్రూప్ నూతన కార్యాలయం ప్రారంభం



శ్రీసిటి, ఆగస్టు 3, మనం న్యూస్: ప్రముఖ సిఐఈఎల్ టాలెంట్ సొల్యూషన్స్ ప్రొవైడర్, సి ఐ ఈ ఎల్ గ్రూప్, నూతన కార్యాలయాన్ని గురువారం నాడు శ్రీ సిటీ పరిధిలో ఘనంగా ప్రారంభించారు. ఈ సంద్భంగా సి ఐ ఈ ఎల్ గ్రూప్ చైర్పర్సన్ పాండియరాజన్ మాటాడుతూ సీఐఈఎల్ దేశవ్యాప్తంగా 47 లొకేషన్లలో 77 పైగా కార్యాలయాలు ఉన్నాయని ఇప్పుడు శ్రీ సిటీ పరిధిలోని తడ హైవే కొత్త కార్యాలయాన్ని ప్రారంభించి శ్రీ సిటీలో ఉన్న పరిశ్రమలకు సంబందించి ఎప్పటికప్పుడు అభివృద్ధి చెందుతున్న మార్కెట్ డిమాండ్ల యొక్క డైనమిక్ ల్యాండ్ స్కేప్ మరియు కొత్త టెక్నాలజీల స్థిరమైన ఆవిర్భావం మధ్య హెచ్ఆర్ సొల్యూషన్స్ లో ఒక అనివార్యమైన పాత్రను పోషిస్తామన్నారు. నేషనల్ అప్రెంటిస్ ప్రమోషన్ స్కీమ్ లైసెన్స్ ద్వారా అర్హత మరియు ప్రతిభ ఉన్న యువ తి యువకులకు పూర్తి ఉద్యోగ భద్రతతో పరిశ్రమలకు పంపుతా న్నారు.ఈ కార్యక్రమంలో సిఐఇఎల్ వఏశీ ఆదిత్య నారాయణ మిశ్రా, ఏపీ క్లయింట్ పార్ట్నర్ హరికృష్ణ, సంస్థ ప్రతినిధులు తదితర లు పాల్గొన్నారు.

# శ్రీనివాస సేతు నిర్మాణంలో పెండింగ్ పనులు పూర్తి చేయండి

- కమిషనర్ హరిత ఐఏఎస్



తిరుపతి, ఆగస్టు 3, మనం న్యూస్: శ్రీనివాస సేతు నిర్మాణంలో పెండింగ్ లో ఉన్న పనులను పూర్తి చేయాలని నగరపాలక సంస్థ కమిషనర్ శ్రీమతి హరిత ఐఏఎస్ అధికారులను ఆదేశించారు. ఆర్టీసీ బస్టాండ్ సమీపంలోని ఓవర్ బ్రిడ్జి పైన జరుగుతున్న శ్రీనివాస సేతు నిర్మాణ పనులను గురు వారం నగరపాలక సంస్థ ఇంజినీరింగ్ అధికారు లు, అఫ్కాన్స్, ఏఈకాం ప్రతినిధులతో కలిసి కమిషనర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ఇక మూడు సెగ్మెంట్లను అమర్చితే శ్రీనివాస సేతు తుది దశ పనులు పూర్తి అవుతాయన్నారు. ఈ సెగ్మెంట్లను ఏర్పాటు చేసే లోపు పెండింగ్ లో ఉన్న పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. నిర్మాణ పనులు జరిగే సమయంలో అన్ని జాగ్రత్తలు తప్పక పాటించాలన్నారు. తనపల్లి కూడలి వద్ద ఉన్న కాస్టింగ్ యార్డ్ ను కమిషనర్ పరిశీలించారు. త్వరగా మరో సెగ్మెంట్ ను సిద్ధం చేసి, శ్రీనివాస సేతు పై అమర్చే పనులు పూర్తి చేయాలన్నారు. దీంతో పాటు స్మార్ట్ స్ట్రీట్ పనులు, రోడ్డు కు ఇరువైపులా డ్రైనేజీ కాలువల నిర్మాణ పనులు, సుందరీకరణ పనులు త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. పనులు వీలైనంత త్వరగా పూర్తి చేసి ప్రారంభోత్సవానికి సిద్ధం చేయాలన్నారు.కమిషనర్ వెంట మునిసిపల్ ఇంజినీర్ చంద్రశేఖర్, ఏఈకాం ప్రతినిధి బాలాజీ, ఆఫ్కాన్ ప్రతినిధి రంగస్వామి, తదితరులు ఉన్నారు.

## మూడు రోడ్ల ప్రతిపాదనతో విశ్వవిద్యాలయ భవిష్యత్తుకు గొడ్డలిపెట్టు

- ఎస్వీయూ విద్యార్థి సంఘాల ఐక్యవేదిక



తిరుపతి, ఆగస్టు 3, మనం న్యూస్: మాస్టర్ ప్లాన్ రోడ్ల ప్రతిపాదనలో భాగంగా శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం నందు మూడు రోడ్ల ప్రతిపాదనలతో విశ్వవిద్యాలయ భవిష్యత్తుకు గొడ్డలిపెట్టు వంటిదని ఎస్వీయూ విద్యార్థి సంఘాల ఐక్యవేదిక నాయకులు వ్యాఖ్యానించారు. గురువారం చేపట్టిన బంద్ విశ్వవిద్యాలయం నందు విజయవంతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్వీయూ విద్యార్థి సంఘాల ఐక్యవేదిక నాయకులు మాధవ్, ఆర్.కె.నాయుడు, ఆనందగౌడ్, చిన్న, పొత్తూరి శ్రీకాంత్, అక్కులప్ప నాయక్, కొట్టే హేమంత్, మల్లికార్జున, శివశంకర్ నాయక్, మహేంద్ర నాయక్, తదితరులు మాట్లాడుతూ.. విశ్వవిద్యాలయం ప్రారంభం నాడు 1200 ఎకరాలు విస్తీర్ణం కలిగిన ఈ విద్యాసంస్థ నేడు కేవలం 562 ఎకరాలకు పరిమితమైనదని అయితే వాటిని విద్యా, వైద్య సదుపాయాల కోసం వినియోగించడాన్ని విద్యార్థి లోకం స్వాగతించిందని అయితే ప్రస్తుతం మాస్టర్ ప్లాన్ రోడ్ల ప్రతిపాదన లతో విశ్వవిద్యాలయ భవిష్యత్తే ప్రశ్నార్థకంగా మారుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థుల ఆవేదన ను, మనోభావాలను అర్థం చేసుకో కుండా నగరపాలక సంస్థ అధికారులు, పాలకమండలి సభ్యులు తాము అనుకున్నది జరిగి తీరాల్సిందే అన్నట్టు గా వింత వాదన చేస్తూ విద్యార్థి సంఘాలను, ఈ ప్రతిపాదనలను వ్యతిరేకించే రాజకీయ పార్టీలపై దుష్ప్రచారం చేస్తున్నారని పేర్కొన్నారు. విశ్వవిద్యాలయం మధ్యలో రహదారులను వేయడం వలన ఉస్మానియా యూనివర్సిటీ తన అస్థిత్వాన్ని కోల్పోయిందని, ఆంధ్ర విశ్వవిద్యాలయంలో రోజు వారి రోడ్డు ప్రమాదాలను తట్టుకోలేక మూసి వేసారని కళ్లెదురుగా ఇటువంటి ఉదాహరణలు కనిపిస్తున్న యూనివర్శిటీ అధికారులు స్పందించకపోవడం పై విద్యార్థు లు ఆగ్రహం వ్యక్తం చేస్తూ ఉపకులపతి ఛాంబర్ ను దిగ్బంధించారు. అనంతరం ఉపకులపతి స్పందిస్తూ:-- తాను ఇప్పటికే ఈ విషయం పై మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి గారి దృష్టికి తీసుకొని వెళ్ళామని మంత్రి గారు కూడా సానుకూలంగా స్పందించారని, ఈ మాస్టర్ ప్లాన్ రోడ్లకు సంబంధించి పాలకమండలితో కూడా సంప్రదించి విశ్వవిద్యాలయంకి నష్టం వాటిల్లకుండా ముందుకు వెళ్తామని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో వివిధ విద్యార్థి సంఘాల నాయకులు రామ్మోహన్, శేషాద్రి, నాగేంద్ర, వెంకటేష్, బాటసారి,అక్బర్, అశోక్, ఉరుకుందు, పృథ్వీ, మహేష్,నవీన్, బీసన్న , తిరుమలేష్, చంద్రశేఖర్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టులు విలువలు పాటించాలి

- జర్నలిస్టులు వాస్తవాలు రాయాలి
- ప్రెస్ అకాడమీ చైర్మన్

కుప్పం,ఆగస్టు 3, మనం న్యూస్ : జర్నలిస్టులు వాస్తవాలు గ్రహించి వార్తలు రాయాలని రాష్ట్ర ప్రెస్ అకాడమీ చైర్మన్ కొమ్మినేని శ్రీనివాస్ రావు పేర్కొన్నారు. రాష్ట్ర ప్రెస్ అకాడమీ చైర్మన్ గురువారం కుప్పం పర్యటనలో భాగంగా ఆర్ బి అతిథి గృహం నందు మున్సిపల్ చైర్మన్ డాక్టర్ సుధీర్‌తో కలసి పాత్రికేయులతో ముఖాముఖి నిర్వహించారు.ఈ సందర్భంగా చైర్మన్ మీడియాతో మాట్లాడుతూ జర్నలిస్టులు వాస్తవాలు మాత్రమే రాయాలని, జర్నలిజంలో విలువలను పాటించాలన్నారు. ఏ ప్రభుత్వం ఉన్నాను వాస్తవాలు వ్రాయలన్నారు. పులివెందులలో జరిగిన అభివృద్ధి ని చూస్తే కుప్పం లో చంద్రబాబు నాయుడు చేసిన అభివృద్ధి తక్కువేనని తెలిపారు. పులివెందుల లో భూగర్భ డ్రైనేజీ ఉందని,ఆర్‌టిసి బస్టాండ్, పార్క్, నగర వనం, నైపుణ్య అభివృద్ధి సంస్థ,ప్రైవేట్ పరిశ్రమలు, కడప నుండి పులివెందుల వరకు డివైడర్ డబుల్ లైన్ రోడ్లు కలవని, పులివెందులలో పూరి గుడిసె అనేది లేకుండా అందరికీ పక్కా గృహాలు నిర్మించడం జరిగిందని తెలిపారు. రింగ్ రోడ్లు మెడికల్ కళాశాల, జేఎన్టీయూ ఇంజనీరింగ్ కళాశాల, ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల అన్ని మారుమూలన్న పులివెందుల లో ఉన్నాయని తెలిపారు. పులివెందుల ను అన్ని రకాలుగా కీర్తిశేషులు వై.యస్ రాజశేఖర్ రెడ్డి తో పాటు ప్రస్తుత ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి అన్ని విధాలుగా పులివెందులను అభివృద్ధి చేశారని తెలిపారు. చంద్రబాబు నాయుడు 14 సంవత్సరాల ముఖ్యమంత్రిగా ఉండి కూడా కుప్పం ను అనుకున్నంత స్థాయిలో అభివృద్ధి చేయలేదని, 14 సంవత్సరాలు ముఖ్యమంత్రిగా ఉండి కనీసం ఆయన నియోజకవర్గంలోని జర్నలిస్టులకు ఇండ్లు మంజూరు చేయలేదని చిత్తూరు నుండి కుప్పానికి మామూలు రోడ్డు కలదని, రింగ్ రోడ్డు లేదని, ప్రభుత్వ మెడికల్ కళాశాల లేదని తెలిపారు. కుప్పం నియోజకవర్గంలో కూడా ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్మోహన్ రెడ్డి కులాలు, మతాలు, పార్టీలు అతీతంగా అభివృద్ధి పథకాలను అందజేస్తున్నారని తెలిపారు. జగనన్న కాలనీలలో అనేకమందికి ఇండ్లు మంజూరు చేసి నిర్మిస్తున్నారన్నారు. కుప్పంలో రూ.100 కోట్లతో వివిధ రకాల అభివృద్ధి పనులు చేపట్టడంజరిగిందని ,హంద్రీనీవా ద్వారా రెండు నెలల్లో కుప్పానికి సాగునీరు త్రాగునీరు అందడం కూడా జరుగుతుంద నన్నారు.కుప్పం మున్సిపాలిటీ ని, కుప్పం ను రెవిన్యూ డివిజన్ చేసిన ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కి దక్కిందన్నారు. అంతకుముం దు మున్సిపల్ చైర్మన్ తో కలిసి కుప్పం పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను పుణ్య సముద్రం వద్ద హంద్రీ నీవా,సుజల స్రవంతి కాల్వ పనులను, జగనన్న కాలనీల నిర్మాణ పనులను పరిశీలించారు.

# వైఎస్ఆర్‌సిపి బలోపేతానికి కృషి చేద్దాం

- ఎంపీపీ యుగంధర్ రెడ్డి



చిన్నగొట్టిగల్లు, ఆగస్టు 3, మనం న్యూస్: వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి గ్రామస్థాయి నుంచి పార్టీ క్యాడర్ ను పటిష్టం చేద్దామని చిన్నగొట్టిగల్లు మండల ఎంపీపీ యుగంధర్ రెడ్డి అన్నారు. గురువారం ఎంపీపీ యుగంధర్ రెడ్డి ఆదేశాలతో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల విస్తృత సమాలోచన సమావేశ కార్యక్రమం జరిగింది .ఈ సందర్భంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మండల కన్వీనర్ కొండారెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు ప్రజల్లో అపూర్వ ఆదరణ లభిస్తున్నదన్నారు. ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి సంక్షేమ పథకాల సార్వభౌముడిగా కీర్తి గడుస్తున్నారని ఆయన కొనియాడారు. చంద్రగిరి నియోజకవర్గాన్ని తన సొంత కుటుంబంగా భావించిన ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, పార్టీలకు అతీతంగా, తమ సొంత అజెండాతో సేవలు అందిస్తూ ప్రతి కుటుంబాన్ని ఆదరిస్తున్నారని ఆయన గుర్తు చేసారు. ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి చంద్రగిరి నియో జకవర్గ ప్రజలకు చేస్తున్నన్ని సేవలు, రాష్ట్రంలో ఏ ఎమ్మెల్యేకు కూడా చేయడానికి సాధ్యం కాదన్నారు. అలాంటి విలక్షణమైన నాయకత్వం ఉన్న చెవిరెడ్డి కుటుంబానికి ప్రజలు అడుగడుగునా నీరాజనాలు పలు కుతున్నారు. ఈసారి జరిగే ఎన్నికల్లో ఎమ్మెల్యే అభ్యర్థిగా చెవిరెడ్డి మోహిత్ రెడ్డి విజయం సాధించడం ఖాయమని ఆయన తన ధీమాను వ్యక్తం చేశారు. అందుకోసం పార్టీ క్యాడర్ను క్షేత్రస్థాయి నుంచి పటిష్టం చేద్దామని ఆయన కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్ర మంలో జడ్పీటీసీ స్వరూప మహేంద్ర రెడ్డి,డివిజన్ అధ్యక్షులు తమ్మిశెట్టి గురుశంకర్ కన్వీనర్ ఉమా మహేశ్వరరెడ్డి, సర్పంచ్ భూపాల్, నాయకు లు ఖదీర్ అహ్మద్, భాస్కర్ రెడ్డి, సినిమా నారాయణ రెడ్డి,లోకనాథ్ రెడ్డి, శ్రీనాథ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## జనరిక్ ఆధార్ మెడికల్ దుకాణం ప్రారంభించిన మునిసిపల్ చైర్మన్



కుప్పం, ఆగస్టు 3, మనం న్యూస్ : కుప్పం మునిసిపాలిటీ సంబంధించిదేశం గర్వించదగ్గ శ్రీ రతన్ టాటా సహకారంతో అర్జున్ దేశ్పాండే దేశం మొత్తం జనరిక్ ఆధార్ మెడికల్ దుకాణాలను ప్రారంభించారు. గురు వారం జనరిక్ ఆధార్ మెడికల్ స్టోర్ కుప్పం నందు గొప్పగా ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వ్రాతీ. సుధీర్ వ్రాతీ. క్రిష్ణ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారువ్రాతీ సుధీర్ మాట్లాడుతూ అత్యంత నాణ్యమైన మందులు సామాన్యులకు కుప్పం నందు అందుబాటులోకి రావడం చాలా హర్షణీయం అన్నారు. వ్రాతీ క్రిష్ణ మాట్లాడుతూ నేటి పరిస్థితుల్లో సంపాదన మొత్తం మందులకు సరిపోతోంది, అటువంటి తరుణంలో నాణ్యమైన జనరిక్ మందులు తక్కువ ధరకు అంటే సుమారు 80% శాతం వరకు తగ్గింపుధరకి ప్రజలకు అందుబాటులోకి రావడం చాలా గొప్ప అవకాశంగా కొనియాడారు. ప్రజలందరూ ఈ సదవకాశాన్ని ఉపయోగించుకొని లబ్ధి పొందాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో యాజమాన్యం త్రివిక్రమ్, రవీంద్ర తదితరులు పాల్గొన్నారు.

# అమృత ఆహారాన్ని పండిద్దాం..


- అమృత ఆహారాన్ని భుజిద్దాం..
- ఆరోగ్య పరుగులో వక్తల పిలుపు..
- నేటి నుంచి మూడు రోజులపాటు ఆర్గానిక్ మేళా..



తిరుపతి, ఆగస్టు 3, మనం న్యూస్: ప్రతి ఒక్కరూ ప్రతిరోజు గో ఆధారిత ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులను ఆహారంగా తీసుకోవడం వల్ల అమృతతుల్యమైన ఆయుష్షు ఆరోగ్యం లభిస్తుందని పలువురు వక్తలు పేర్కొన్నారు.నేటి నుంచి తిరుపతిలో ప్రారంభం కానున్న రాయలసీమ ఆర్గానిక్ మేళాను పురస్కరించుకొని గురువారం తిరుపతి తిలక్ రోడ్ లోని శ్రీదేవి కాంప్లెక్స్ నుంచి అందరికీ ఆరోగ్యం ఆరోగ్య పరుగు అమృత ఆహారం అనే నినాదాలతో ఆరోగ్య పరుగు కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. తొలుత ఈ ర్యాలీని గో ఆధారిత ప్రకృతి వ్యవసాయదారుల వ్యవస్థాపకులు కుమారస్వామి ప్రారంభించి ప్రసంగిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశవ్యాప్తంగా నేడు ఆర్గానిక్ ఉత్పత్తులకు డిమాండ్ పెరిగిందని తెలిపారు. ఇందుకు తగ్గట్లు గా తాము రైతులకు ఎప్పటికప్పుడు తర్ఫీదునిస్తూ తక్కువ ఖర్చులో ఎక్కువ పంటల దిగుబడి సాధించి ,తద్వారా ఆర్థికంగా నిలదొక్కు కునేందుకు శక్తి వంచన లేకుండా కృషి చేస్తున్నామనని తెలిపారు. ఈ సందర్భంగా ఇస్కాన్ గ్రౌండ్లో ఆరోగ్య పరుగు ముగింపు కార్యక్రమంలో రైతు సాధికార సంస్థ జిల్లా అధికారి మునిరత్నం మాట్లాడుతూ తిరుపతి జిల్లాలో తాము ఏడు వందల మంది రైతులకు ప్రకృతి వ్యవసాయంలో శిక్షణ ఇచ్చామని, తద్వారా వారు విషరహిత పంటలను పండిస్తూ ప్రజలందరికీ తక్కువ ధరలతో అన్ని రకాల పంటలను, కూరగాయలను అందిస్తున్నారని తెలిపారు. తమ సంస్థ తరపున రైతులు తమ పంటలను ఈ మూడు రోజులపాటు జరిగే ఆర్గానిక్ మేళాలో ప్రదర్శన అమ్మకానికి పలు రకాల ఉత్పత్తులను స్టాల్స్ లో ప్రత్యేకంగా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. తిరుపతి రోటరీ క్లబ్ అధ్యక్షులు రాజ్ కుమార్ మాట్లాడుతూ ఇటువంటి ప్రజా ఉపయోగ కార్యక్రమాలకు ఆరోగ్యాన్ని మెరుగుపరచు కొనే కార్యక్రమాలకు తాము అన్నివేళలా ముందుంటామని తెలిపారు. రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో ప్రతి ఏటా వందకు పైగా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నమని చెప్పారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ కార్యదర్శి రవికుమార్, ప్రకృతి వ్యవసాయ నిపుణులు గంగాధరం, తిరుపతి ట్రెడ్ గార్డెన్స్ కోర్ కమిటీ సభ్యులు టీవీ మనోహర్ కృష్ణ ఇంకా పలువురు ప్రకృతి వ్యవసాయ ప్రేమికులు ఉత్సాహంగా ఈ ఆరోగ్య పరుగు కార్యక్రమంలో పాల్గొన్నారు.. ఈ సందర్భంగా రైతులు పంగిన పలు రకాల కూరగాయలు,ఆకు కూరలు పండ్లు ఈ ర్యాలీ లో ఆకర్షణగా నిలిచాయి.

## యువ సైకిల్ యాత్ర విజయవంతం చేయండి

కుప్పం, ఆగస్ట్ 3, మనం న్యూస్ : కుప్పం నియోజకవర్గంలో టిడిపికి లక్ష ఓట్ల మెజారిటీ లక్ష్యంగా పని చేస్తున్నామని ఆ పార్టీ ఇంఛార్జి మునిరత్నం చెప్పారు. ఇందులో భాగంగా శుక్రవారంనుంచి యువ సైకిల్ యాత్ర చేపట్టనున్నట్టు చెప్పారు.రామకుప్పంలోని శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయంనుంచి మధ్యాహ్నం 12:10 గంటలకు యాత్ర ప్రారంభమవుతుందన్నారు. టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొనాలని కోరారు.



## కమిషనర్‌కి భగవద్గీత అందించిన శ్రీ కృష్ణ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు

శ్రీకాళహస్తి, ఆగస్టు 3, మనం న్యూస్ : శ్రీకాళహస్తి మున్సిపల్ కమిషనర్‌గా బాధితులు చేపట్టిన రమేష్ బాబు కి శ్రీకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు మల్లెంబాకం మునికృష్ణారెడ్డి గురువారం భగవద్గీతను అందజేశారు ఈ సందర్భంగా కమిషనర్ రమేష్ బాబు మాట్లాడుతూ శ్రీకాళహస్తి పట్టణాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసేందుకు తన సిబ్బంది సహకారంతో ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి చొరవతో అన్ని విధాల సహాయ సహకారాలతో మరింత అభివృద్ధి చేస్తామన్నారు వాలంటరీ వ్యవస్థ వల్ల పెన్షన్లు రెండు గంటల వ్యవధిలోనే లబ్ధిదారులకు అందిస్తున్నామన్నారు అనంతరం శ్రీకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు మునికృష్ణారెడ్డిని అభినందించారు.



# మెడికల్ హబ్‌గా తిరుపతి

- టీటీడీ ఛైర్మన్ వైవి.సుబ్బారెడ్డి
- స్విమ్స్‌లో రోగుల సహాయకుల వసతి భవనం, బాలమందిర్లో అదనపు హాస్టల్ బ్లాక్లను ప్రారంభించిన ఛైర్మన్, ఈవో







తిరుపతి(టీటీడీ), ఆగస్టు 3, మనం న్యూస్: ముఖ్యమంత్రి వైఎస్. జగన్మోహన్రెడ్డి ఆదేశం మేరకు టీటీడీ తిరుపతిని మెడికల్ హబ్గా తయారు చేస్తోందని టీటీడీ ఛైర్మన్ వైవి.సుబ్బారెడ్డి చెప్పారు. స్విమ్స్లో రూ.1.95 కోట్లతో నిర్మించిన రోగుల సహాయకుల వసతి భవనాన్ని గురువారం సాయంత్రం ఈవో ఎవి.ధర్మారెడ్డితో కలిసి ఆయన ప్రారంభించారు. వసతి భవనాన్ని పరిశీలించి రోగుల సహాయకులతో మాట్లాడారు. అనంతరం వారికి అల్పాహారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఛైర్మన్ సుబ్బారెడ్డి మీడియాతో మాట్లాడారు. టీటీడీ ఆధ్వర్యంలో స్విమ్స్, బర్డ్, శ్రీ పద్మావతి చిన్నపిల్లల హృదయాలయం పేదలకు విశేష వైద్యసేవలు అందిస్తున్నాయని చెప్పారు. టాటా క్యాన్సర్ ఆసుపత్రి, అరవింద కంటి ఆసుపత్రిని కూడా తిరుపతికి తీసుకురావడానికి టీటీడీ తన వంతు సహకారం అందించిందన్నారు. రాబోయే రోజుల్లో స్విమ్స్ శ్రీ బాలాజి ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఆంకాలజీ, శ్రీ పద్మావతి చిన్నపిల్లల సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రుల నిర్మాణం వేగంగా జరుగుతున్నాయని ఆయన తెలిపారు. తిరుపతి నగరం నడిబొడ్డున పేదలకు అనేక వ్యాధులకు సంబంధించి కార్పొరేట్ ఆసుపత్రుల కంటే మిన్నగా ఉచితంగా వైద్యసేవలు అందిస్తున్నట్టు ఆయన చెప్పారు. స్విమ్స్లో వందలాది మంది రోగులు వైద్య చికిత్సలు పొందుతూ ఉంటారని, వార్డుల్లోని వారి సహాయకులు వసతి కోసం చాలా ఇబ్బంది పడుతూ ఉండటాన్ని తాను స్వయంగా గుర్తించి ఓపి బ్లాక్ ఎదురుగా తాత్కాలికంగా షెడ్లు వేసి వారికి వసతి కల్పించామన్నారు. ప్రస్తుతం రూ.2 కోట్లతో అన్ని వసతులతో పక్కా భవనం నిర్మించామని, ఇక్కడ వారికి అన్నప్రసాదం కూడా అందించే ఏర్పాటు చేశామని వివరించారు. ఈ భవనంపైన మరో రెండు అంతస్తులు నిర్మించడానికి రూ.4.40 కోట్లు మంజూరు చేశామని చెప్పారు. రోజుకు కనీసం నాలుగైదు వందలు పెట్టి లాడ్జీలో రూములు తీసుకోలేని పేదలకు ఈ వసతి భవనం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. క్యాన్సర్కు అత్యాధునిక వైద్య చికిత్సలు, వైద్య సేవలు అందించేందుకు 2023 మే 25వ తేదీ రూ.124 కోట్ల వ్యయంతో శ్రీ బాలాజీ ఇన్స్టిట్యూట్ ఆఫ్ అంకాలజి ఆసుపత్రిలో కీలకమైన బంకర్ బ్లాక్ భవనాల నిర్మాణానికి భూమి పూజ చేశామన్నారు. ఈ ఆసుపత్రిలో రూ.200 కోట్ల వ్యయంతో అత్యాధునిక యంత్రాలు, సదుపాయాలు ఏర్పాటు చేస్తామని తెలిపారు. అదేవిధంగా రూ.97 కోట్లతో కార్డియో న్యూరో బ్లాక్ నిర్మాణానికి తమ పాలకమండలి ఆమోదం తెలిపిందన్నారు. శ్రీనివాస సేతు నిర్మాణపనుల్లో పాల్గొంటూ ఇద్దరు కూలీలు చనిపోవడం బాధాకరమన్నారు. ఈ ప్రమాదం కారణంగా గడ్డర్ విరిగిపోయి నిర్మాణం ఆలస్యమైందని, ఈ నెలాఖరుకు పనులు పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఎస్వీ బాల మందిర్ అదనపు హాస్టల్ బ్లాక్ ప్రారంభం అంతకుముందు రూ.10.75 కోట్లతో నిర్మించిన ఎస్వీ బాల మందిర్ అదనపు హాస్టల్ బ్లాక్ భవనాన్ని ఛైర్మన్ వైవి.సుబ్బారెడ్డి ఈవో ధర్మారెడ్డితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఛైర్మన్ మీడియతో మాట్లాడుతూ తల్లిదండ్రులు లేని పిల్లలను చేరదీసి వారిని బాగా చదివించి ప్రయోజకులను చేయడానికి 1943లో ఎస్వీ అనాథ శరణాలయాన్ని టీటీడీ ప్రారంభించిందన్నారు. 1961లో అప్పటి ప్రధాని జవహర్లాల్ నెహ్రూ, ముఖ్యమంత్రి నీలం సంజీవరెడ్డి ఎస్వీ అనాథ శరణాలయాన్ని సందర్శించి ఎస్వీ బాలమందిర్గా పేరు మార్చారని చెప్పారు. అనంతరం బాలమందిర్ నిర్వహణ కోసం టీటీడీ ప్రత్యేకంగా ట్రస్టు ప్రారంభిం చిందన్నారు. వివిధ ప్రాంతాల నుండి వచ్చి ఇక్కడ చదువుకున్న పిల్లలు నేడు మంచి స్థానాల్లో ఉన్నారని, 1వ తరగతి నుండి డిగ్రీ వరకు 500 మంది విద్యార్థులు ఇక్కడ వసతి పొందుతూ చదువుకుంటున్నారని చెప్పారు. వీరికి చదువు తో పాటు చక్కటి వసతి, భోజన సదుపాయాలు టీటీడీ కల్పిస్తోందని, బాలమందిర్లో చదువుకుని పిజి, ఇంజినీరింగ్, ఎంబిఏ, ఎంసిఏ లాంటి కోర్సులు చదువుతున్న విద్యార్థులకు ఫీజులు చెల్లించడం జరుగుతోందని వివరించారు. 5 ఫ్లోర్లతో ఈ కొత్త హాస్టల్ బ్లాక్ నిర్మించామని, విద్యార్థులు చదువుకోవడానికి, భోజనం చేయడానికి ప్రత్యేకంగా హాళ్లు ఉన్నాయని చెప్పారు. శ్రీ వేంకటేశ్వర స్వామివారి ఆశీస్సులతో ఇక్కడ చదువుకుంటున్న విద్యార్థులందరూ మంచి స్థాయికి చేరుకుని సమాజానికి ఉపయోగపడాలని పిలుపుని చ్చారు. ఈ కార్యక్రమాల్లో జెఈవో సదా భార్గవి, చీఫ్ ఇంజినీర్ నాగేశ్వ రరావు, ఎస్ఇ ఎలక్ట్రికల్ వెంకటేశ్వర్లు, స్విమ్స్ మెడికల్ సూపరింటెం డెంట్ డాక్టర్ రామ్, డిఈవో భాస్కర్రెడ్డి, శ్వేత డైరెక్టర్ ప్రశాంతి, విజివో మనోహర్, బాలమందిర్ ఎఈవో శ్రీమతి అమ్ములు పాల్గొన్నారు.

## మణిపూర్ మానవ మృగాలను ఉరి తీయాలి




పుత్తూరు, ఆగస్టు 3, మనం న్యూస్: పుత్తూరు ప్రజాసంఘాలు ఏఐఎస్ఎఫ్ ఏఐవైఎఫ్ ఏఐటియుసి, సంఘాలు ఆధ్వర్యంలో మణిపూర్ లో మహిళలను నగ్నంగా చేసి అత్యాచారాలు పాల్పడి హత్యలు చేసిన మానవ మృగాలను ఉరి తీయాలి. మణిపూర్ శాంతి నలకొలపాలని ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి వీరేంద్ర సింగ్ కేంద్ర హోం మంత్రి అమీషా రాజీనామా చేయాలని నినాదాలు చేశారు,దేశములో పెట్రేగి పోతున్న మతోన్మాద తీవ్రవాదం నశించాలి, ఎస్సీ ఎస్టీ మైనారిటీలపై జరిగే దాడులను ఖండించాలను, గిరిజన మహిళలను నగ్నంగా చేసి మానభంగం చేసి హత్య చేసిన మానవ మృగాలను ఉరితీయాలను కోరుతూ పుత్తూరు అంబేద్కర్ సర్కిల్ నందు మానవహారం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ మాజీ జిల్లా ఉపాధ్యక్షులు డి మహేష్ మాట్లాడుతూ: గత కొన్ని రోజులుగా కొన్ని నెలలుగా మణిపూర్ రాష్ట్రంలో జరుగుతున్న మహిళలను వివస్త్ర చేసి అత్యాచారం చేసి చంపుతున్న అక్కడి రాష్ట్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం నిస్సిగ్గుగా నిర్లక్ష్యంగా ఉండటాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాము, ఈ సంఘటనలో పాలు పంచుకున్న దుర్మార్గులను కఠినంగా శిక్షించాలని ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి బీరేంద్ర సింగ్ రాజీనామా చేయాలని, డిమాండ్ చేశారు. మణిపూర్ లో చర్చలు పైన ఎస్సీలు పైన మైనార్టీలు పైన జరుగు దాడులను అకృత్యాలను యావత్ ప్రపంచం ఖండించాలని వారికి బాధితులకు సంఘీభావం నిలబడాలని పిలుపునిచ్చారు, మణిపూర్లో మేము ఒకటి రెండు తారీకులో జరిగిన సంఘటన ముగ్గురు మహిళలను నగ్నం చేసి రెండు కిలోమీటర్లు ఊరేగించే అత్యాచారం చేసి చంపిన దుండగులను 68 రోజుల తర్వాత వీడియోలు బయట వచ్చిన తర్వాత ప్రభుత్వం మేల్కొనడానికి తీవ్రంగా ఖండిస్తున్నాము, అయినా ఎప్పటికీ ఎవరిని అరెస్టు చేయలేదు, వంటి వాతావరణాన్ని కూడా ఇంటర్నెట్ అంతా పూర్తిగా ప్రభుత్వం బయట ప్రాంతాలకు సంబంధం లేకుండా వారి చేతిలోకి తీసుకోవడం దుర్మార్గమైన చర్య దీనికి ప్రధానం బాధ్యత ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి బిరేంద్ర సింగహోం మంత్రి అమిత్ షానే బాధ్యత వహించాలి, ఆఖరికి ఐక్యరాజ్య సమితిలో కూడా మన దేశం జరిగే మహిళల పాడిన దాడులను గురించి చర్చించడం మన భారత ప్రజానీకానికి అవమానకరం ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం చట్టబద్ధంగా చర్యలు తీసుకొని శాంతి నెలకొల్పాని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు.

## ఛాఫ్ కట్టర్స్ అందజేత



సోమల, ఆగష్టు 3, మనం న్యూస్ : పుంగనూరు టౌన్ పశువైద్యశాలలో పశుగ్రాసాన్ని గడ్డి కత్తారించే (చాఫ్ కట్టర్స్) ను పాడి రైతలకు అక్కిసానిభాస్కర్ రెడ్డి గురువారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ సీఎం జగన్ మోహన్ రెడ్డి పాడి రైతులను అన్ని విధాల ఆదుకుంటున్నారని అన్నాయ అలాగే పాలకు అధిక ధర చెల్లిస్తూ జిల్లాలో అమూల్ డైరీ ద్వారా పాలు కొనడం ప్రారంభించడం జరిగిందని అన్నారు. ప్రభుత్వం అందజేస్తున్న పథకాలను పాడి రైతులు సద్వినియోగం చేసుకుని జీవన ప్రమాణాలు పెంచుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పుంగనూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మెన్ కోటగడ్డఅమరనాథ్ రెడ్డి,వైస్సార్సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి నల్లబాలచంద్రారెడ్డి యాదవ్, వైస్సార్సీపీ యువ నేత రాజశేఖర్ రెడ్డి, కొమ్మిరి రమణ పశుసంవర్ధకశాఖ అధికారులు పాల్గొన్నారు

## పంచాయితీ కార్మికులకు ప్రభుత్వ పద్దు ద్వారా వేతనాలు చెల్లించాలి



రామకుప్పం, ఆగష్టు 3, మనం న్యూస్: రామకుప్పం గ్రామ పంచాయతీ లో పనిచేయుచున్న పంచాయతీ కార్మికులు ప్రభుత్వ పద్దు ద్వారా వేతనాలు చెల్లించాలని గురువారం ఎం. పి. డి. డి. ఓ రాధాకృష్ణకి వినతి పత్రం ఇచ్చారు గ్రామాలను పరిశుభ్రం చేస్తూ ప్రజా ఆరోగ్యం పర్యావరణాలను కాపాడుతూ చాలిచాలని వేతనాలతో బ్రతుకుతున్నాము ఏప్పటి కైనా ప్రభుత్వాలు పట్టించు కోకపోతాయా తమకు మంచి రోజులు వస్తాయని ఎదురు చూస్తూనే ఉన్నామని పిర్యాదులో పేర్కొన్నారు ,కనీసం 57 ,132,680 జి ఓ లు అమలు చేస్తూ 010 పద్దు ద్వార వేతనాలు ఇవ్వాలని ఆగస్టు 4 తేదిన రాష్ట్ర వ్యాప్తంగా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నాలు నిర్వహించాలని ఆంధ్రప్రదేశ్ గ్రామ పంచాయతీ ఎం ప్లాయిస్ వర్కర్స్ యునియన్ సి. ఐ. టి. యు రాష్ట్ర కమిటి పిలుపినిచ్చారు ఈ ధర్నాలు ను విజయవంతం చేయుటకు రామకుప్పం పంచాయతీ కార్మికులు పాల్గొంటున్నామని పిర్యాదులో పేర్కొన్నారు.

## ఆలయ నిర్మాణానికి ఎమ్మెల్సీ విరాళం



కుప్పం, ఆగస్టు 3, మనం న్యూస్ : గుడు పల్లె మండలం సంబంధించి శినిగిరిపల్లెలో తిమ్మరాయ స్వామి ఆలయాన్ని గ్రామస్తులు నిర్మిస్తున్నారు. ఈ సందర్భంగా గురువారం ఎమ్మెల్సీ భరత్ గ్రామస్తులు కలిశారు. ఆయన ఆలయ నిర్మాణానికి ఆయన రూ.50 వేలువిరాళం ప్రకటించారు. సంబంధిత చెక్కును కమిటీసభ్యులకు అందజేశారు.

## శ్రీసిటీని సందర్శించిన యూఎస్ కాన్సుల్ జనరల్




సత్యవేడు, ఆగస్టు 3, మనం న్యూస్: యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ అమెరికా కాన్సుల్ జనరల్ (ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, ఒడిశా) జెన్నిఫర్ లార్సన్ గురువారం శ్రీసిటీని సందర్శించారు. శ్రీసిటీ చైర్మన్ శ్రీనిరాజు, శ్రీసిటీ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డి ఆమెకు సాదర స్వాగతం పలికారు. వైస్ కాన్సుల్ జనరల్ అఖిల్ బెరీ, ఆర్థిక వ్యవహారాల నిపుణుడు సిబా ప్రసాద్ త్రిపాఠి, యూఎస్ ఫారిన్ కమర్షియల్ సర్వీస్ కమర్షియల్ అడ్వైజర్ సునీల్ కుమార్ తదితరులు కాన్సుల్ జనరల్ తో పాటు విచ్చేశారు.ఇక్కడి మౌళిక సదుపాయాలు, ప్రత్యేకతలు, పారిశ్రామిక అభివృద్ధి గురించి వివరించిన రవీంద్ర సన్నారెడ్డి, విభిన్న రంగాలలో పెట్టుబడి అవకాశాల కోసం అన్వేషిస్తున్న కంపెనీలకు శ్రీసిటీ అత్యంత విలువైన పెట్టుబడి గమ్యస్థానంగా మారిందని పేర్కొన్నారు. పెప్సికో, క్యాడ్బరీస్, కోల్గేట్ పామోలివ్, విఆర్వీ చార్ట్ ఇండస్ట్రీస్, బాల్ కార్పొరేషన్, కెల్లాగ్స్ వంటి ప్రధాన బ్రాండ్లతో సహా పదకొండు అమెరికన్ కంపెనీలు శ్రీసిటీలో తమ పరిశ్రమలు ఏర్పాటు చేశాయని తెలిపారు. ఈ రకమైన చర్యలు రెండు దేశాల మధ్య వ్యాపార సంబంధాలను మరింత బలపరస్తాయని పేర్కొంటూ, కాన్సుల్ జనరల్ పర్యటన ఫలితంగా మరిన్ని అమెరికన్ కంపెనీలు శ్రీసిటీలో పెట్టుబడులు పెట్టడానికి మార్గం సుగమం చేస్తాయన్న విశ్వాసం వ్యక్తం చేశారు.శ్రీసిటీ వ్యాపారానుకూల వాతావరణం పట్ల సంతృప్తి వ్యక్తం చేసిన కాన్సుల్ జనరల్, అగ్రశ్రేణి ఇంటిగ్రేటెడ్ బిజినెస్ సిటీ ఏర్పాటుకు కృషి చేసిన శ్రీసిటీ యాజమాన్యాన్ని అభినందించారు. శ్రీసిటీలో అమెరికన్ కంపెనీలు మంచి వృద్ధి సాధించడం పట్ల సంతోషం వెలిబుచ్చిన ఆమె, యూఎస్-ఇండియా సంబంధాలను పెంపొందించడానికి శ్రీసిటీ లాంటి వ్యాపార కేంద్రాల కృషి ప్రశంసనీయమన్నారు. మేక్ ఇన్ ఇండియాలో అమెరికన్ కంపెనీల పాత్రకు ఇది చక్కని ఉదాహరణగా అభివర్ణించారు. శ్రీసిటీ వ్యాపార సామర్థ్యాన్ని అంచనా వేయడం. రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు అందిస్తున్న ప్రోత్సాహకాలు, కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ కార్యకలాపాలతో సహా శ్రీసిటీకి సంబంధించిన వివిధ అంశాలపై కాన్సుల్ జనరల్, ఆమెతో వచ్చిన అధికారులు ఆసక్తిని కనబరిచారు.ఈ పర్యటనలో భాగంగా కాన్సుల్ జనరల్ విఆర్వి చార్ట్ ఇండస్ట్రీస్ పరిశ్రమను సందర్శించి, అక్కడ కొత్తగా ఏర్పాటు చేసిన ఆక్సిజన్ క్లీనింగ్ సదుపాయాన్ని లాంఛనంగా ప్రారంభించారు. తన పర్యటన జ్ఞాపకార్థం పరిశ్రమ ఆవరణలో ఒక చెట్టును నాటారు. కంపెనీ హెడ్ హెచ్ ఆర్ కందస్వామి తమ పరిశ్రమ ఉత్పత్తి కార్యకలాపాలపై ప్రజెంటేషన్ ఇచ్చారు. పరిశ్రమ చుట్టూ తిరిగి ఉత్పత్తులు, ఇతర సదుపాయాలను ఆమె క్షుణ్ణంగా పరిశీలించారు. అనంతరం శ్రీసిటీలోని అన్ని అమెరికన్ కంపెనీల సీఈఓ లు, సీఎక్సోఓ లతో కాన్సుల్ జనరల్ సమావేశమై చర్చించారు.

## మహిళా లోకం మేలుకొని ఇంటిని నువ్వే చక్కదిద్దుకో



పుత్తూరు రూరల్, ఆగస్టు 3, మనం న్యూస్ : కళకళలాడిన తెలుగు మహిళల కార్యక్రమం. తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు పిలుపు భవిష్యత్ గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా నగిరి నియోజకవర్గ ఇంచార్జ్ గాలి భాను ప్రకాష్ ఆదేశాల మేరకు నగిరి నియోజకవర్గం పుత్తూరు రూరల్ మండలం తొర్రూరు పంచాయతీ యందు ఆనంబట్టు ఔ,వేపగుంట పంచాయతీ వేపగుంట గ్రామంలో మహాశక్తి కార్యక్రమం పుత్తూరు రూరల్ అధ్యక్షులు రవికుమార్, ప్రధాన కార్యదర్శి బాలాజీ, సహకారంతో చిత్తూరు పార్లమెంట్ తెలుగు మహిళా ప్రధాన కార్యదర్శి లక్ష్మీ ప్రసన్న నగిరి నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి నాగరత్న ఆధ్వర్యంలో మేనిఫెస్టోలో పొందుపరిచిన మహాశక్తి కార్యక్రమం గురించి తెలుగు మహిళలు వివరించడం జరిగింది. తల్లికి వందనం పేరుతో మీ ఇంటిలో ఎంత మంది పిల్లలు చదువుతున్నా వారందరికీ ఒకొక్కరికి 15000వేలు రూపాయిలు ఆడబిడ్డ నీది కింద 18సంవత్సరాలు నిండిన 1500 రూపాయలు దీపం పేరుతో ఇంటికి 3 ఉచిత గ్యాస్ సిలిండర్లు మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఇంటింటికి త్రాగు నీటి కొళాయి, తదితరులు అంశాలను మహిళా శక్తితో ముందుకు తీసుకో పోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు ప్రధాన కార్యదర్శి బాలాజీ,తెలుగు మహిళా ప్రధాన కార్యదర్శి లక్ష్మీ ప్రసన్న, నియోజకవర్గ ఉపాధ్యక్షురాలు సుజాత, కార్యదర్శి నాగరత్న, మండల అధ్యక్షురాల్లు, కవిత గుణ భూషణమ్మ రాష్ట్ర / పార్లమెంట్ నాయకులు /నియోజకవర్గం అధ్యక్షులు, క్లస్టర్ ఇంచార్జ్లు తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కుప్పం లయన్స్ క్లబ్ ఆఫ్ వారియర్స్ కార్యక్రమం



కుప్పం, ఆగస్టు 3, మనం న్యూస్ : సేవలో కార్యక్రమాల్లో కుల,మత బేధాలు అతీతంగా రాజకీయాలకు అతీతంగా ప్రతి పేదవాడి కష్టానికి తోడుగా నిలబడి , ఎంతోమందికి తమ వంతుగా సేవలను అందించిన మన కుప్పం లయన్స్ క్లబ్ ఆఫ్ వారియర్స్మరో అడుగు ముందుకేసి మూడవ సంవత్సరం నూతనంగా లయన్స్ క్లబ్ ను ఏర్పాటు చేసి కుప్పం ప్రాంత ప్రజలకు సేవ చేయుటకు మరో అడుగు ముందుకేసారు. కుప్పం లయన్స్ క్లబ్ మూడవ సంస్థాపన కార్యక్రమాన్ని బుధవారం నాడు స్థానిక బీసీఎన్ గ్రాండ్ హోటల్లో నిర్వహించారు. ఈ సంస్థాపన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఇంటర్నేషనల్ లయన్స్ క్లబ్ సభ్యులు లయన్ సివి భానుమూర్తి రెడ్డి, లయన్ చంద్రారెడ్డి, లయన్ భక్తవత్సలా రెడ్డి, లయన్ అశ్వత్ నారాయణస్వామి, లయన్ గంగాధర్, లయన్ పి. నాగభూషణం, కుప్పం లయన్స్ క్లబ్ మాజీ అధ్యక్షులు, ప్రస్తుత జోన్ చైర్ పర్సన్ లయన్ డా. ఏ మహేష్ పాల్గొన్నారు. ఈ సంస్థాపన సభలో పాల్గొన్న ముఖ్య అతిథులచే లయన్స్ క్లబ్ కొత్తగా సభ్యత్వం తీసుకున్న క్లబ్ సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించి, కొత్తగా కుప్పం లయన్స్ క్లబ్ ఆఫ్ వారియర్స్ కు అధ్యక్షులుగా ఎన్నికైన లయన్. సత్యేంద్ర శేఖర్, కోశాధికారి లయన్ ప్రసాద్, సెక్రెటరీ లయన్ పి.జి సెల్వం, మొదటి ఉపాధ్యక్షులు లయన్ పి .రవీంద్రనాథ్, రెండవ ఉపాధ్యక్షులు లయన్. డా. బిఆర్ సురేష్ బాబు కు శుభాకాంక్షలు తెలుపుతూ వారితో లయన్స్ క్లబ్ ప్రతిజ్ఞను చేయించి కుప్పం లయన్స్ క్లబ్ ను మరింత ముందుకు తీసుకెళ్లాలని వారికి తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన ఇంటర్నేషనల్ లయన్స్ క్లబ్ సభ్యులు మాట్లాడుతూ కుప్పం లయన్స్ క్లబ్ ఏర్పాటైన అతి తక్కువ కాలంలోనే జిల్లాలో ఎవరు చేయలేని విధంగా ఎన్నో సేవా కార్యక్రమాలను నిర్వహించి జిల్లా వ్యాప్తంగా ఉన్న లయన్స్ క్లబ్‌లలో మూడవ స్థానంలో నిలిచి సరికొత్త మైలురాయిని అందుకుందని, ఆ ఘనత సాధించడానికి తోడ్పాటు అందించిన ప్రతి లయన్స్ క్లబ్ సభ్యులను అభినందిస్తూ వారికి తగిన సూచనలు చేస్తూ ప్రతి కార్యక్రమంలో చురుగ్గా పాల్గొని ప్రతి ఒక్కరికి నేనున్నా అనే భరోసాను కల్పిస్తూ లయన్స్ క్లబ్ సిద్ధాంతాలను ఈ ప్రాంతంలో ప్రతి ఒక్కరికి తెలియపరిచే విధంగా కృషిచేసిన ప్రస్తుత జోన్ చైర్ పర్సన్, మాజీ కుప్పం లయన్స్ క్లబ్ అధ్యక్షులు డా. మహేష్ ను ప్రత్యేకంగా అభినందించారు. అదేవిధంగా తక్కువ సమయంలో జోన్ చైర్పర్సన్ గా ఎన్నికవ్వడం ఎంతో గొప్ప విషయమని కాబట్టి మహేష్ కు వచ్చిన అవకాశాన్ని కుప్పం వారియర్స్ కూడా ఉపయోగించుకుని తమ క్లబ్ ను మరింత ముందుకు తీసుకెళ్లాలని అదేవిధంగా ఈ క్లబ్ నుండి మరింత మంది ఇంటర్నేషనల్ క్లబ్ నందు ఉన్నత స్థానాలను పొందాలని వారు తెలిపారు. అదేవిధంగా క్లబ్ తరుపున 30 వేల రూపాయల విలువైన టైలరింగ్ మిషన్,చిరు వ్యాపారులకు తోపుడు బండ్లు అందించారు. అనంతరం ఈ కార్యక్రమంలో ప్రత్యేక ఆకర్షణగా కుప్పం లోని సిరి కళాక్షేత్రం వారి నాట్య కార్యక్రమం నిలిచింది. ఈ కార్యక్రమంలో కుప్పం లయన్ క్లబ్ సభ్యులు మరియు పలువురు సభ్యులు పాల్గొన్నారు.

## ఎంబియులో బిసిఎ ఇంజనీరింగ్ విద్యార్థులు పరిచయ కార్యక్రమం



చంద్రగిరి, ఆగస్టు 3, మనం న్యూస్ : ఏ రంగంపేట మోహన్ బాబు విశ్వవిద్యాలయం శ్రీ విద్యానికేతన్ ఇంజనీరింగ్ కళాశాలలో బిసిఎలో చేరిన విద్యార్థులు పరిచయ కార్యక్రమం దాసరి ఆడిటోరియం లో ఘనంగా నిర్వ హించారు. గురువారం 2023--2024 బిసిఏ ఇంజనీరింగ్ విద్యార్థుల ను డాక్టర్ బిఎం సతీష్ స్వాగతం పలికారు. ఇందులో భాగంగా ఆయన మాట్లాడుతూ మోహన్ బాబు యూనివర్సిటీ లో మౌలిక సదుపాయాలు విశిష్టతను మరియు విశ్వవిద్యాలయం సాధించిన వివిధ జాతీయ ర్యాకింగ్, అక్రిడియేషన్లు నూతన విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు వివరించారు. రిజిస్ట్రార్ డాక్టర్ కె సారధి మాట్లాడుతూ యూనివర్సిటీ విద్యాబోధన పద్ధతులు మరియు తరగతి గదిలో ఉండే విద్యార్థి వ్యవహార శైలి పట్ల కీలక సూచనలు చేశారు. వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ నాగరాజ రామారావు మాట్లాడుతూ విద్యార్థులకు ఆకర్షణీయమైన వేతనాల ఉద్యోగ అవకాశాలు కల్పిస్తుందని వెల్లడిం చారు. శ్యాఫ్, ఐబీఎం, ఎల్ అండ్ టి తదితర పరిశ్రమలు దిగ్గజాలతో సర్టిఫికెట్లు కార్యక్రమం మరియు గూగుల్, అమెజాన్ తదితర సుప్రసిద్ధ బహుళ జాతి కంపెనీలు మోహన్ బాబు యూనివర్సిటీలో విద్యార్థులకు ఉద్యోగ అవకాశం కల్పిస్తుందని ఉద్ఘాటించారు. ఈ కార్య క్రమంలో అధ్యాపకులు విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.


## వైభవంగా కలశాల పునః ప్రతిష్ఠ



సోమల, ఆగష్టు 3, మనం న్యూస్ : శ్రీ బోయకొండ గంగమ్మ ఆలయంనకు సంబంధించి మెట్లదారిలో శ్రీ రణభేరి గంగమ్మ దేవస్థానం వద్ద ఉన్న ఐదు అంతస్థుల రాజగోపురం పై ఐదు కలశాలను పున:ప్ర తిష్ట కార్యక్రమం వైభవంగా నిర్వహించారు. ఆలయ వేదపండితుల ఆధ్వర్యంలో సంప్రోక్షణ జరిగింది. ఈ సంప్రోక్షణ మరియు కలశ స్థాపనకు రెండు లక్షల రూపాయలను వాయల్పాడు వాసి రఘురామిరెడ్డి విరాళంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో దాత రఘురామిరెడ్డి, కార్యనిర్వహణాధికారి చంద్రమౌళి అర్చకులు, సిబ్బంద పాల్గొన్నారు.

# ప్రతిగడపకు వెళ్లి ప్రజలను పలకరించడం సంతోషంగా ఉంది

- నియోజకవర్గ వ్యాప్తంగా ముగిసిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం
- కదిరి ఎమ్మెల్యే డాక్టర్ పి వి సిద్దారెడ్డి



కదిరి, ఆగస్టు 03, మనం న్యూస్ : రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం కదిరి శాసనసభ్యులు డాక్టర్ పివి సిద్దారెడ్డి విజయవంతంగా నిర్వహించారు. తనకల్లు మండలం, చీకటిమానుపల్లి గ్రామ సచివాలయం పరిధిలోని ఇందుకూరివారిపల్లి, బడవాండ్లపల్లి. గ్రామాల లో చిట్టచివరి రోజున కదిరి శాసనసభ్యులు డాక్టర్ పి వి సిద్దా రెడ్డి గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం జగనన్న ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ కార్యక్రమం మే 11 2022 తేదీ నుండి రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమం ఏ లక్ష్యంలో అయితే మొదలుపెట్టారు ఆ లక్ష్యాన్ని పూర్తిస్థాయిలో చేరే విధంగా ప్రతి ఒక్క శాసనసభ్యులు, ప్రతి ఒక్క ప్రజా ప్రతినిధి, ప్రతి ఒక్క అధికారి ప్రతి ఒక్క వాలంటీర్ కూడా నిర్విరామంగా కషిచేసి గురువారము కి 206 రోజులపాటు కదిరి నియోజకవర్గ వ్యాప్తంగా గల 93 సచివాలయాలలో, 100516 కుటుంబాలను గడపగడపను సందర్శించి పలకరించడం జరిగిందని ప్రతిగడపకు వెళ్లి ప్రజల సాధక బాధలు తెలుసుకోవడం వారిని కలవడం చాలా సంతోషంగా ఉంది అని ఆయన అన్నారు. కేవలం పలకరింపుకే పరిమితం కాకుండా కుటుంబ సమస్యలను ప్రభుత్వం నుండి అందవలసిన సంక్షేమ కార్యక్రమాలను కుటుంబ సభ్యులతో అడిగి తెలుసుకోవడం జరిగిందని, ప్రభుత్వం నుండి అందవలసిన సంక్షేమ కార్యక్రమాలు అందని వారిని జల్లెడ పట్టి వారికి సంక్షేమ ఫలాలు అందించడమే లక్ష్యంగా పనిచేయడం జరిగిందన్నారు. కులం మతం వర్గం పార్టీ అన్న తేడా లేకుండా ప్రతి గడపను సందర్శించి ప్రతి ఒక్కరి అభిప్రాయాలను సేకరించి ప్రజా సంక్షేమం కోసం ఇంక నుష్వ్య చేయవలసిన కార్యక్రమాలపై కార్యాచరణ చేపట్టడం జరిగిందన్నారు. జగనన్న మరో అడుగు ముందుకు వేసి గడపగడప కార్యక్రమం పూర్తి అయిన ప్రతి సచివాలయానికి రూ. 20 లక్షల ప్రత్యేక గ్రాంటును అందజేసి సచివాలయంలో గల పలు అభివద్ధి కార్యక్రమాలకు ఉపయోగపడే విధంగా ప్రణాళిక చేయడం జరిగిందన్నారు. ఇప్పటికే కదిరి నియోజకవర్గ వ్యాప్తంగా పూరయిన ప్రతి సచివాలయం పరిధిలో అనేక అభివద్ధి కార్యక్రమాలు జరుగుతూ ఉన్నాయన్నారు. నిరంతరం ప్రజలతో ఉండే విధంగా ప్రజా సమస్యలు తెలుసుకునే విధంగా జగన్మోహన్ రెడ్డి ఇటువంటి కార్యక్ర మాలను చేపట్టారని, నిన్న మొన్నటి రోజు జగనన్న సురక్ష కార్యక్రమం తో నెలరోజుల పాటు ప్రభుత్వ సేవలను ఉచితంగా అందజేయడం జరిగిందన్నారు. ఇలాంటి సంక్షేమ కార్యక్రమాలు గతంలో ఎన్నడూ జరగలేదన్నారు. రాబోయే రోజుల్లో జగన్మోహన్ రెడ్డి నాయకత్వంలో మరెన్నో సంక్షేమ కార్యక్రమాలతో పాటు అభివద్ధి కార్యక్రమాలు రాష్ట్రంలో జరుగుతాయని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీలు, జడ్పీటీసీలు, మున్సిపల్ చైర్మన్లు, వైస్ చైర్మన్ లు, వైస్ ఎంపీపీలు, కో ఆప్షన్ సభ్యులు, ఎంపీటీసీలు, కౌన్సిలర్లు, జెసిఎస్ ఇన్చార్జులు, సర్పంచులు, మార్కెట్ యార్డ్ చైర్మన్ లు, వివిధ శాఖల చైర్మన్ లు, డైరెక్టర్లు, మాజీ ప్రజా ప్రతినిధులు, సోషియల్ మీడియా సోదరులు, పోలింగ్ బూత్ మేనేజర్లు, సచివాలయ కన్వీనర్లు, గహ సారథులు, కన్వీనర్లు, సంబంధిత మండల అధికారులు, సచివాలయ సిబ్బంది వాలంటీర్లు, వైఎస్ఆర్ సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## తల్లీబిడ్డ ఆరోగ్య పరిరక్షణకు ప్రభుత్వం కృషి

- రూరల్ మండల జెడ్పీటీసి జూటూరు చంద్ర కుమార్



అనంతపురం రూరల్, ఆగస్టు 3, మనంన్యూస్ : తల్లి గర్భం నుంచే శిశువు ఆరోగ్య పరిరక్షణకు ప్రభుత్వం ప్రత్యేక చొరవ తీసుకుంటోందని అనంతపురం రూరల్ మండల జెడ్పీటీసి జూటూరు చంద్ర కుమార్ తెలిపారు. గురువారం రూరల్ మండల పరిధిలోని కక్కలపల్లి అంగన్వాడీ-2 కేంద్రంలో లబ్ధిదారులకు వైఎస్ఆర్ సంపూర్ణ పోషణ టేక్ రె రేషన్ను అందజేశారు. ఈ సందర్భంగా జెడ్పీటీసీ చంద్ర కుమార్ మాట్లాడుతూ. వైఎస్సార్ సంపూర్ణ పోషణ పథకం ద్వారా రేషన్ను ఇంటికే పంపిణీ చేస్తున్నట్లు చెప్పారు. ప్రస్తుతం 50 శాతం మంది మహిళల్లో రక్త హీనత ఉందని, గర్భిణీలు, మహిళలు, పిల్లల్లో రక్తహీనత నివారించేందుకే ఈ పథకాన్ని తీసుకొచ్చావన్నారు. ఒకసారి రక్తహీనతకు గురైతే వ్యాధి నిరోధక శక్తి తగ్గిపోతుందని, తద్వారా వ్యాధులు త్వరగా వస్తాయన్నారు. మాతాశిశు మరణాలు కూడా జరుగుతాయని అన్నారు. ఈ సమస్యలను నివారించడానికే తమ ప్రభుత్వం అంగన్వాడీ కేంద్రాల ద్వారా తల్లీబిడ్డకు పౌష్టికాహారం అందిస్తోందని, వీటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి సీఎం జగన్మోహన్రెడ్డి నాయకత్వంలోని ప్రభుత్వం కషి చేస్తోందన్నారు. కార్యక్రమంలో సిడిపివో, అంగన్వాడీ కార్యకర్తలు, ఆయాలు తదితరులు పాల్గొన్నారు.


## నూతన విద్యుత్ సబ్ స్టేషన్కు భూమి పూజ

- రాష్ట్ర ప్రభుత్వ విద్యా సలహాదారు ఆలూరు సాంబశివారెడ్డి



బుక్కరాయసముద్రం, ఆగస్టు 3, మనంన్యూస్: బుక్కరాయసముద్రం మండలం చెన్నంపల్లి గ్రామ పరిధిలో ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి చొరవతో నూతన విద్యుత్ సబ్ష్టేషన్కు రాష్ట్ర ప్రభుత్వ విద్యా సలహాదారు ఆలూరు సాంబశివారెడ్డి భూమి పూజ చేశారు. ఈ సబ్ స్టేషన్ ద్వారా రైతులకు పగటిపూట 9 గంటల నాణ్యమైన విద్యుత్ అందుతుంది. దాదాపు రూ.2.30 కోట్ల నిధులతో నిర్మాణం చేపట్టారు. నూతనంగా నిర్మించబోతున్న సబ్ స్టేషన్ పరిధి క్రింద చెన్నంపల్లి, నీలారెడ్డిపల్లి, కొర్రపాడు, వెంకటాపురం గ్రామాలకు వ్యవసాయానికి సంబంధించి 1,350 సర్వీసులు, 2,150, గహ విద్యుత్ సర్వీసులు అందుతాయి. గతంలో వ్యవసాయానికి సంబంధించి లోవోల్టేజ్ ఉండటంతో విద్యుత్ సమస్య ఉండేదని సమస్యను ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి, రాష్ట్ర ప్రభుత్వ విద్యా సలహాదారు ఆలూరు సాంబశివారెడ్డి దష్టికి తీసుకెళ్ళిన వెంటనే స్పందించి నూతన సబ్ స్టేషన్ నిర్మించటం పట్ల రైతులు, గ్రామాల ప్రజలు కతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ జిల్లా అధికారి యస్.ఈ.యం. సురేంద్ర, ఈ.ఈ.జె.వి రమేష్, డి.ఈ.ఈ.కె. రఘు, వైస్సార్సీపీ మండల సీనియర్ నాయకులు, గువ్వల రాజశేఖర్ రెడ్డి, ఆలూరు రమణారెడ్డి, భాస్కర్ రెడ్డి, రాధా మనోహర్ రెడ్డి, సింగిల్ విండో అధ్యక్షులు గువ్వల వెంకటరెడ్డి, ఎమ్మార్వో రమాదేవి, ఎంపీడీఓ విజయ్ భాస్కర్, ఎంపిపి, ఎంపీటీసీ, సర్పంచు, వైస్ సర్పంచు, మండల విద్యుత్ ఏ.ఈ. ప్రతాప్, వైఎస్సార్సీపీ నాయకులు రామకష్ణారెడ్డి, బైపిరెడ్డి, మనేరు కొండమ్మ, ఎస్సీ సెల్ కాటమయ్య, గంగ రాజు, చికెన్ నారాయణ స్వామి, మరియు కన్స్ట్రక్షన్స్ డిపార్ట్మెంట్ కె. మోహనమ్మ, కె. శ్రీకాంత్ రెడ్డి, పి.నజురుద్దీన్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

## గడప గడపకు మన ప్రభుత్వంలో ఎమ్మెల్యేకు జన నీరాజనాలు



పామిడి, ఆగస్ట్ 03, మనంన్యూస్ : మండలం పరిధిలోని కొండాపురం గ్రామంలో గడప-గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే వై. వెంకట్రామిరెడ్డి, గుంతకల్ మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ నైరుతి రెడ్డి. చెన్నకేశవ రెడ్డి అధ్వర్యంలో పామిడి పంచాయతీ కొండాపురం గ్రామంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా ప్రతి ఇంటింటికి వెళ్లి ప్రజా సమస్యలు తెలుసుకుంటూ వాటిని పరిష్కరించడమే ధ్యేయంగా అడగకనే అడుగుతూ ముందుకు వేస్తున్న గుంతకల్ నియోజకవర్గం శాసనసభ్యులు వై.వెంకటరామి రెడ్డికి ప్రజలు ఘనంగా స్వాగతం పలుకుతున్నారు. ఈ కార్యక్రమంలో జానకి రామిరెడ్డి, గుంతకల్ మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ నైరుతి రెడ్డి, ఎంపీపీ మురళీమోహన్ రెడ్డి, జడ్పిటిసి శోభ మధుసూదన్ రెడ్డి , మండల కన్వీనర్ నారాయణ రెడ్డి, గుత్తి మార్కెట్ యార్డ్ చైర్మన్ సునీల యాదవ్ ,మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ చెన్నకేశవరెడ్డి, గౌరప్ప, ఆసిఫ్, జోజోడు కుమార్, వైస్ ఎంపీపీ ఓబుల్లేష్, చిన్నరాయుడు, రామకష్ణారెడ్డి, అనుపల్లి సూరి, వివిధ అనుబంధ సంఘాల నాయకులు, మండల నాయకులు, అన్ని గ్రామాల సర్పంచ్లు, ఎంపీటీసీ సభ్యులు, పాల్గొన్నారు.

## రాష్ట్రం బాగుపడాలంటే రౌడీ పాలన పోవాలి.. బాబు రాజ్యం రావాలి

- పిజెఆర్



పామిడి, ఆగస్ట్ 03, మనంన్యూస్ : మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడును గజమాలతో ఘనంగా స్వాగతం పలికి వేద పండితులచే వేదమంత్రాల ద్వారా ఆశీర్వాదం అనంతరం జిల్లాలోని పర్యటన కార్యక్రమంలో పాల్గొన్నట్లు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు పిజెఆర్ సోషల్ సర్వీసెస్ ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షులు పెరుమాళ్ళ జీవానంద రెడ్డి పేర్కొన్నారు. ఉమ్మడి అనంతపురం జిల్లాలో చంద్రబాబు నాయుడు పర్యటనలో భాగంగా వై ఎల్ ఆర్ ఫంక్షన్ హాల్ నందు రాత్రి ఒంటిగంట సమయంలో విచ్చేసిన నారా చంద్రబాబు నాయుడిని వేద పండితులు వేదమంత్రాలతో ఆశీర్వదించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ టెక్నాలజీకి ఆరాధ్యుడు వ్యవసాయానికి పూజ్యుడు అభివద్ధికి ఆధ్యుడు జనం మెచ్చిన జననాయకుడు రాష్ట్రాన్ని ప్రపంచ దష్టికి తీసుకెళ్లిన మాజీ ముఖ్యమంత్రి తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు పులివెందులలోని సభ అర్థ రాత్రి ముగించుకొనివచ్చారు. రైతన్నలు బాగుపడాలన్న మహిళలకు రక్షణ కావాలన్నా యువత యువకులకు ఉద్యోగాలు రావాలన్నా ప్రభుత్వ ఉద్యోగులు బాగుపడాలన్న ప్రజా సంక్షేమం జరగాలంటే నారా చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి కావాలన్నారు. ఆంధ్రప్రదేశ్ అభివద్ధి చేయాలంటే ఒక నారా చంద్రబాబునాయుడు గారితోనే సాధ్యమవుతుందన్నారు. ఈ నాలుగున్నర సంవత్సరంలో వైసీపీ పాలనలో ప్రజలు అష్ట కష్టాలు పడుతున్నారన్నారు. వైసిపి ఆర్భాటమే తప్ప అభివద్ధి చేయలేదన్నారు. ఇసుక మాఫియా లిక్కర్ మాఫియా భూదందాలు అక్రమార్జనలో మునిగి పోయారు,పెట్రోల్ డీజిల్ నిత్యవసర సరుకులు ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయన్నారు. ఐదు కోట్ల ఆంధ్రుల భవిష్యత్తుకు గ్యారెంటీ ఇస్తూ హామీల పథకాలతో ప్రజలు సుభిక్షంగా ఉంటారన్నారు. మనమందరం కలిసి నారా చంద్రబాబునాయుడుని ముఖ్యమంత్రిగా అఖండ మెజారిటీతో గెలిపించుకో వాలన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పీజేఆర్ ట్రస్ట్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## అనాథలకు లక్ష రూపాయలు ఆర్థిక సాయం అందజేత

- మానవత్వం చాటుకున్న మొరుసుకాపు సంఘం నాయకుడు ఎన్నారై జయచంద్రారెడ్డి



మదనపల్లి, ఆగస్టు 3, మనం న్యూస్ : పెంచి పోషించాల్సిన కన్న తండ్రి మృతి చెంది నలుగురు చిన్నారులు అనాథలుగా మారి న వారిని కదిరినాయని కోట ఎన్నారై జయచంద్రారెడ్డి అక్కున చేర్చుకున్న సంఘటన గురువారం ఎదురైంది. బి కొత్తకోట మండలం గుట్టపాలెం కు చెందిన మంజునాథ్ రెడ్డి ఈ మధ్యకాలంలో అకాల మృతి చెందాడు. స్థానిక మొరుసుకాపు సంఘం నాయకులు ఈ విషయాన్ని ఎన్నారై జయచంద్రా రెడ్డి దృష్టికి తీసుకెళ్లాడు. ఈ విషయమై గురువారం జయచంద్రారెడ్డి గుట్టపాళ్యంలో ఆ చిన్నారులను పరామర్శించి చెలించిపోయారు. ఆ న లుగురు హిమబిందు, మనోజ్ఞ, మృదుల, మిథున్ రెడ్డి తన సామాజిక వర్గానికి చెందిన రైతు కుటుంబం కు తన వంతు సాయం అందించాలని ఉన్నత ఉదారాథతో అయన లక్ష రూపాయలు ఆర్థిక సాయంగా అందించారు. ఇంకను నిరాశ్రయులయులైన ఆ నలుగురు పిల్లలను అన్ని విధాలుగా భవిష్యత్లో విద్యాపరంగా తోడ్పాటు అందించి నేను అండగా ఉండి ఆదుకుంటానాని హామీ ఇచ్చారు జయచంద్రారెడ్డి దాతృత్వం పై స్థానిక గుట్టపాళ్యం ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ పొగడ్తలతో ముంచెత్తారు. ఈ కార్యక్రమంలో మార్కురి ఆంజనేయులు, దాధం లోక నాథ్ రెడ్డి, శెట్టిపల్లి శ్రీనివాసులురెడ్డి (మిల్క్ బాయ్ )జంబుగాని పల్లి రవిచంద్రారెడ్డి, తరుగు శివారెడ్డి, జనార్ధన్ రెడ్డి, స్థానిక సర్పంచ్ జయరాం రెడ్డి, ఎంపిటిసి రామ సుబ్బారెడ్డి, మురళి కృష్ణారెడ్డి, ,నరసింహరెడ్డి, బాబురెడ్డి, రెడ్డి వారిపల్లి బయ్యారెడ్డి, గుట్టపాళ్యం హరి, తరుగొాడు రగునాథ్ రెడ్డి, రిటైర్డ్ టీచర్ సీబీ రమణారెడ్డి, మాజీ సర్పంచ్ మస్తాన్ రెడ్డి, జి.రెడ్డెప్పరెడ్డి, శంకర్ రెడ్డి, మామిడిగుంపుల ప్రభాకర్ రెడ్డి, రెడ్డెప్పరెడ్డి, ఎస్ ఎన్ రాజశేఖర్ రెడ్డి, బీదల పల్లి చిన్నపరెడ్డి, హరినాథ్ రెడ్డి,జీవి రమణ రెడ్డి, రెడ్డివారి పల్లి శంకర్ రెడ్డి, ఢిల్లీ కృష్ణారెడ్డి, భాస్కర్,తదితరులు పాల్గొన్నారు.

## రాగి సాగుపై వ్యవసాయ రైతులకు శిక్షణ





రామకుప్పం, ఆగస్టు 3, మనం న్యూస్ : రామకుప్పం మండలం గోరివిమాకులపల్లి గ్రామం నందు గురువారం జిల్లావ్యవసాయ డి ఆర్సి మరియు ఆత్మవారి సౌజన్యంతో రైతులకు రాగి పంట పైశిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సహాయ సంచాలకులు నాగపద్మిని మాట్లాడుతూ అంతర్జాతీయ చిరుధాన్యాల సంవత్సరంగా 2023ను భారత దేశ ప్రభుత్వం గుర్తించడమైనది ఇందులో భాగంగా ప్రతి రైతు భరోసా కేంద్రం పరిధిలో రైతులతో రాగి పంట సాగు విస్తీర్ణాన్ని పెంచే విధంగా ప్రభుత్వం చర్యలు చేపడుతుందని తెలియజేశారు రాగి సాగుపై రైతులకు శిక్షణ కార్యక్రమంలో కావలసిన విత్తనాలను ప్రభుత్వమే సరఫరా చేస్తుందని తెలియజేశారు భరోసా కేంద్రం పరిధిలో ఉన్న ప్రతి రైతు గ్రామ వ్యవసాయ సహాయకులు గ్రామ ఉద్యాన సహాయకులు గ్రామ పట్టు పరిశ్రమ సహాయకులు ఈ విషయాన్ని తెలియజేసి రైతులకు రాగి పంట సాగు చేసుకుని విధంగా చర్యలు చేపట్టాలని తెలియజేశారు ఈ కార్యక్రమంలో జిల్లా డి. ఆర్సి వ్యవసాయ అధికారిణి లక్ష్మిప్రసన్న మరియు పద్మజ రామకుప్పం ఏ. ఓ అమృత సహాయకులు ఆనంద్ అమరేష్, మధురవాణి గ్రామరైతులు పాల్గొన్నారు.

## ద్రావిడ వర్సిటీలో నూతన భోజనశాల ప్రారంభం

కుప్పం, ఆగస్టు 3, మనం న్యూస్ : ద్రావిడ విశ్వవిద్యాలయంలో బాలుర వసతి గృహానికి సంబంధించి నూతన భోజనశాలను గురువారం వర్సిటీ రిజిస్ట్రార్ ఆచార్య ఏకే వేణుగోపాల్ రెడ్డి. వర్సిటీలో బాలుర వసతి గృహంలో విద్యార్థుల సంఖ్య అధికంగా ఉండడంతో భోజన సమయంలో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నట్లు పరిశోధక విద్యార్థులు రిజిస్ట్రార్ దృష్టికి తీసుకొచ్చారు. దీంతో వెంటనే స్పందించిన రిజిస్ట్రార్ పరిశోధక విద్యార్థులకు సౌకర్యార్థంగా నూతన భోజనశాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ భోజనశాలలో విద్యార్థులకు సౌకర్యంగా అన్ని మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా నూతన మెస్ను ప్రారంభించడం పట్ల పరిశోధిక విద్యార్థులు పిజి విద్యార్థులు మరియు పిఆర్ఓ దుర్గ ప్రవీణ్ హర్షం వ్యక్తం చేశారు.

## నీటి పంపు కాలిపోయి నీరు లేక అల్లాడుతున్న అనంత కాలనీ ప్రజలు..

- నెలలు తరబడిన అనంత వెంకట్రాం రెడ్డి కాలనీ యందు మోటార్ రిపేరు కాలేదు..
- ఇటువైపు కన్నెత్తి చూడని పంచాయతీ అధికారులు ప్రజాప్రతినిధులు..



కూడేరు, ఆగస్టు 3, మనంన్యూస్ : అనంత వెంకట్రామి రెడ్డి కాలనీ కేజీబీవీ స్కూల్ పాఠశాల మార్గంలోని ప్రజలకు నీటి పంపు రిపేరు కావడంతో నెలల గడిచిన మోటర్ రిపేరు చేయకుండా ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆ కాలనీ యందు కొన్ని కుటుంబాలు ప్రజలు ఆవేదన వ్యక్తం చేయడం జరుగుతున్నది. గ్రామపంచాయతీ సర్పంచ్ మోటర్ రిపేర్ చేయించుకోవడానికి బయటకు మోటర్ను తీసివేయడం జరిగింది. సర్పంచులకు నిధులు లేక ఇబ్బంది పడుతున్నట్లుగా అర్థమవుతుందని ప్రజలు వాపోతున్నారు. గతంలో మోటర్ రిపేర్ వస్తేనే వెంటనే చేసి ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలవకుండా చూసేవారని ఇక్కడ అధికారులు తొంగుచూసిన పాపాన పోలేదని వాపోతున్నారు. మోటార్ రిపేర్ చేయించి ఇక్కడే ఒక ట్యాంక్ను ఏర్పాటు చేసి ఆ ట్యాంకు ద్వారా నీటి సరఫరా చేయవలెనని ప్రజలు అధికారులను ప్రజా ప్రజలను కోరుతున్నారు.

## ప్రతి ఇంటికి ఉచిత ధ్రువీకరణ పత్రాలు అందజేశాం

- వైకాపా రాష్ట్ర కార్యదర్శి పెద్దిరెడ్డి



సోమల, ఆగస్టు 3, మనం న్యూస్ : జగనన్న సురక్ష ప్రోగ్రాంతో ప్రతి ఇంటికి వివిధరకాల ప్రభుత్వ ధ్రువీకరణ పత్రాలు ఉచితంగా అందాయని వైకాపా రాష్ట్ర కార్యదర్శి పెద్దిరెడ్డి అన్నారు. సోమల మండలంలో ఇటీవల నిర్వహించిన జగనన్న సురక్ష ప్రోగ్రాంపై వైకాపా నాయకుల తో సమీక్ష సమావేశం జెసిఎస్ మండల కన్వీనర్ మంజునాథ ఆధ్వర్యంలో గురువారం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి అతిథిగా హాజరైన పెద్దిరెడ్డి మాట్లాడుతూ వాలంటీర్లు, నాయకులు సమన్వయంతో మండలంలో 5, 842 ధ్రువీకరణ పత్రాలను లబ్ధిదారులకు అందజేయడం జరిగిందన్నారు. నేడు దేశం మొత్తం మన రాష్ట్రం వైపు చూసే విధంగా సీఎం జగన్ మోహన్ రెడ్డి నేతృత్వంలో పరి పాలన కొనసాగుతోందన్నారు.ఇందుకు నిదర్శనమే సమస్యలు అధికారుల వద్దకు రావడం లేదన్నారు. ఇదే స్ఫూర్తితో నాయకులు ఎల్లవేళలా ప్రజలకు అందుబాటులో ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఈశ్వరయ్య జడ్పిటిసి కుసుమా మోహన్ మార్కెట్ కమిటీ అధ్యక్షులు అరుణా నాగేశ్వర రావు నాయకులు నాగేశ్వరరావు, మోహన్, మల్లికార్జున రెడ్డి, రమణయ్య, మసూద్, రాజారెడ్డి, రమణారెడ్డి, రెడ్డప్ప, మ హేష్, హరి, వెంకట్ రెడ్డి, జిలాని భాష పాల్గొన్నారు.

# దళిత భూములను దోచుకున్న నాయకుడు ఎవరో నియోజకవర్గ ప్రజలకు తెలుసు

- శివానందరెడ్డి జీవితం శేషాశేనారెడ్డి పెట్టిన భిక్ష
- మాజీ ఎమ్మెల్యే లబ్బిపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించం
- దళిత భూములను దోచుకున్న చరిత్ర మాండ్ర శివానందరెడ్డిదే
- నీచ స్థాయికి దిగజారిన టిడిపి ఎస్సీ సెల్ నాయకుడు జయ సూర్య

నందికొట్కూరు ప్రతినిధి, ఆగస్టు 03, (మనం న్యూస్) : టిడిపి నేతలు నీచ స్థాయికి దిగజారి నియోజకవర్గ అభివద్ధికి శాంతి కపోతానికి నిస్వార్థ ప్రజా సేవకుడుగా సేవలందించిన తమ నేత మాజీ ఎమ్మెల్యే లబ్బి వెంకటస్వామిపై అసభ్యకరమైన మాటలు మాట్లాడితే సహించేది లేదని, మాజీ ఎమ్మెల్యే లబ్బి అనుచరులు మాజీ సర్పంచ్ రమణ, లాయర్ భాస్కర్‌లు హెచ్చరించారు. గురువారం టిడిపి నేతలు మాజీ ఎమ్మెల్యే లబ్బి వెంకటస్వామిపై చేసిన అసభ్య పదజాల వ్యాఖ్యలను ఖండిస్తూ లబ్బి అనుచరులు మాజీ సర్పంచ్ రమణ, దౌలత్ భాషా ఆధ్వర్యంలో పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ వైవి రమణ మాట్లాడుతూ కొలనుభారతి అమ్మవారికి క్షేత్రంలో మాజీ ఎమ్మెల్యేల బి వెంకటస్వామి నియోజకవర్గ అభివద్ధికి చేసిన కషిని విమర్శనత్మకంగా వివరిస్తే ఓర్చుకోలేని టిడిపి నేత మాండ్ర శివానంద రెడ్డి తన అనుచరులతో ప్రెస్ మీట్ పెట్టి తమ నేత లబ్బి వెంకటస్వామిపై అసభ్య పదజాలం ఉపయోగిస్తూ మాట్లాడడం తగదని వారు హెచ్చరించారు. తమ స్వసక్తితో ఎదిగిన నేత లబ్బి వెంకటస్వామిని స్పష్టం చేశారు. అది నియోజవర్గ ప్రజలందరికీ తెలుసునని రాజకీయ అవగాహన, అగ్రవర్ణ వ్యక్తుల వద్ద గుమస్తాలుగా పనిచేసిన వ్యక్తులకు మా నాయకుడు గురించి ఏం తెలుసునని మండిపడ్డారు. లబ్బి వెంకటస్వామినీ విమర్శించే స్థాయి పాత్రికేయుల సమావేశం నిర్వహించిన టిడిపి అగ్రవర్ణ గుమాస్తాకు పనికిరాని నాయకులకు లేదని చురకలంటించారు. మీ నేత మాండ్ర శివానంద రెడ్డి సంఘ విద్రోహి నయీంతో సంబంధాలు కొనసాగించి రూ.వేలకోట్ల ఆస్తులు సంపాదించుకున్న చరిత్ర ఉమ్మడి రాష్ట్ర ప్రజలకు తెలుసునన్నారు. అదే విధంగా మంచిరేవులలో తక్కువ ధరకే దళిత ప్రజల భూములను దోచుకొని దళితుల ద్రోహిగా నిలిచిన నాయకుడు మీ నాయకుడు. మీ నాయకుడి భార్య చేసిన కబ్జాల పై న్యాయస్థానం తగిన రీతిలో బుద్ధి చెప్పడం మరిచిపోయావా ఓ దళిత నాయకుడా అని ప్రశ్నించారు. ముందు మీ టిడిపి నేత శివానందరెడ్డి చరిత్ర పరిశీలిస్తే నాటి మాజీ ఎమ్మెల్యే, మంత్రివర్యులు బైరెడ్డి శేషశయాన రెడ్డి



పెట్టిన బిక్షనే ఆయన జీవితమన్నారు. ఎందుకు పనికిరాని చెంచాలుగా ఉన్న వ్యక్తులు తమ నేత లబ్బి వెంకటస్వామిని విమర్శిస్తే సహించేది లేదని హెచ్చరించారు. అసలైన దళిత ద్రోహి మీ నాయకుడు మాండ్ర శివానందరెడ్డిపై మండిపడ్డారు. ఎవరి దయ దాక్షిణ్యాలతో మాజీ ఎమ్మెల్యే లబ్బి వెంకటస్వామి రాజకీయ ప్రవేశం జరగలేదని కేవలం దివంగత నేత మాజీ సీఎం వైయస్ రాజశేఖర్ రెడ్డి ప్రోత్సాహంతో జిల్లాపరిషత్ చైర్మన్‌గా, నందికొట్కూరు ఎమ్మెల్యేగా ప్రజలకు నిస్వార్థ సేవ చేశారని, నియోజకవర్గంలో సాగునీటి ప్రాజెక్టుల అభివద్ధికి కషి చేసి పరిపాలన చేసిన నాయకుడు మా లబ్బి వెంకటస్వామి అని కొనియాడారు. అది గుర్తుంచుకొని టిడిపి ఎస్సీ సెల్ నాయకుడు జయసూర్య, మిగతా పనికిరాని చెంచాలు మాట్లాడితే బాగుంటుందని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో లాయర్ భాస్కర్, డాక్టర్ పి సుధాకర్, వైసీపీ ఎస్సీ సెల్ నాయకులు నాగ సురేష్,రమేష్, సంజన్న, ఈశ్వర్ పాల్గొన్నారు.

## బోయ బంతిరాళ్లలో కార్డన్ సెర్చ్



క్రిష్ణగిరి ఆగస్టు 3 (మనం న్యూస్) : జిల్లా ఎస్పీ కష్ణ కాంత్ ఆదేశాల మేరకు క్రిష్ణగిరి మండల పరిధిలోని బోయ బంతిరాళ్ల గ్రామంలో గురువారం తెల్లవారుజామున పత్తికొండ డి.ఎస్.పి ఆధ్వర్యంలో రూరల్ సీఐ, రూరల్ అర్బన్ సిఐ, దేవకొండ ఎస్సై, వెల్దుర్తి సీఐ, వెల్దుర్తి ఎస్, క్రిష్ణగిరి ఎస్సై ,ఆర్ సురేష్,కాటన్ సర్చ్ నిర్వహించారు. ఇందులో భాగంగా పీర్ల పండగ సందర్భంగా ఎలాంటి గొడవలుజరగకుండా ఇచ్చిన అనుమతినిఉపయోగించుకొని పండుగను సజావుగా జరుపుకోవాలని డి.ఎస్.పి ఆదేశించారు.అనంతరం మార్నింగ్ కాటన్ సర్చ్‌లో భాగంగ మోటార్ వెహికల్స్‌కు పెండింగ్‌లో ఉన్న చలానాలను కట్టించారు. అదే గ్రామానికి చెందిన రామయ్య గౌడ్ నాటు సారాయి విక్రయిస్తున్నారన్న సమాచారంతో అతని వద్ద నుండి 10 లీటర్లసారాను స్వాధీనం చేసుకున్నారు.ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## దైవ దర్శనానికి వస్తూ.. మత్యువు ఒడిలోకి

- రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి
- ముగ్గురికి తీవ్ర గాయాలు



మంత్రాలయం, ఆగస్టు 3, (మనం న్యూస్): మంత్రాలయం రాఘవేంద్ర స్వామి దర్శనానికి వస్తూ ఓ యువకుడ్ని ఆటో రూపంలో మత్యువు కబళించింది. గురువారం మండల పరిధిలోని 52 బసాపురం గ్రామం సమీపంలో రెండు ఆటోలు ఢీకొన్నాయి. మాధవరం ఎస్ఐ కిరణ్ బాబు తెలిపిన వివరాల మేరకు, దిబ్బన్ దొడ్డి గ్రామానికి చెందిన ఆటో డ్రైవర్ కురువ నర్సింహులు, తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాలకు చెందిన ప్రయాణికులను తుంగభద్ర రైల్వే స్టేషన్ నుంచి మంత్రాలయంకు ఆటోలో వస్తుండగా, కాచాపురం గ్రామానికి చెందిన టాటా మ్యాజిక్ ఆటో డ్రైవర్ శ్రీ హరి మంత్రాలయం నుంచి తుంగభద్రకు అతివేగంగా వెళ్తుండగా బసాపురం గ్రామ సమీపంలో రెండు ఆటోలు ఢీ కొన్నాయి. ఈ ప్రమాదంలో కర్ణాటక కు చెందిన అభిషేక్(20) యువకుడు అక్కడికక్కడే మతి చెందాడు. తీవ్ర గాయాలైన ప్రయాణికులను చికిత్స నిమిత్త నిమిత్తం ఎమ్మిగనూరు ప్రభుత్వ ఆసుపత్రి తరలించారు. అలాగే మతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఎమ్మిగనూరుకు తరలించి, కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## ఉపాధ్యాయులపై కక్ష సాధింపు చర్యలు మానుకోవాలి

- ఏపీటీఎఫ్ 1938



నంద్యాల, ఆగస్టు 4 (మనం న్యూస్): రాష్ట్రవ్యాప్తంగా బదిలీలు, పదోన్నతులు పొందిన ఉపాధ్యాయులకు రెండు నెలల నుండి జీతాలు చెల్లించకుండా, అలాగే తనిఖీల పేరుతో ఉపాధ్యాయులపై కక్ష సాధింపు చర్యలు మానుకోవాలని ఏపీటీఎఫ్ 1938 రాష్ట్ర కార్యదర్శి నగిరి. శ్రీనివాసులు, నంద్యాల జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బి. మాధవస్వామి, కె. సాంబశివుడు పాఠశాల విద్యాశాఖ ఉన్నతాధికారులను డిమాండ్ చేశారు. గురువారం స్థానిక కార్యాలయంలో జరిగిన ముఖ్య నాయకుల సమావేశంలో వారు మాట్లాడుతూ జూన్ నెలలో బదిలీలు, పదోన్నతులు పొందిన ఉపాధ్యాయుల వివరాలు పాఠశాల విద్యాశాఖ కార్యాలయం వారు సకాలంలో ట్రెజరీకి పంపకపోవడంతో రెండు నెలల నుండి వారికి జీతాలు రాకపోవడం వలన బ్యాంకు కంతులు, ఇంటి బాడుగలు, ఇంటి అవసరాలకు అప్పులు చేస్తున్న పరిస్థితి ఏర్పడిందని, కావున వెంటనే జీతాలు చెల్లించాలని లేనిపక్షంలో ఆందోళనలు చేపడతామని వారు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. మరోవైపు పాఠశాల విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి వాట్సాప్ వీడియో కాల్ లో నోటు బుక్స్, వర్క్ బుక్స్ తనిఖీలు చేస్తూ లోపాలు ఉన్నాయనే కారణంతో గురువారము కర్నూలు, అనంతపురం, పశ్చిమగోదావరి జిల్లాలకు సంబంధించిన జిల్లా, మండల విద్యాశాఖ అధికారులను మరియు ఆయా ఉపాధ్యాయులను అమరావతి లోని తన కార్యాలయానికి పిలిపించుకోవడం సరైన పద్ధతి కాదని ఇది ఉపాధ్యాయులపై కక్ష సాధింపు చర్యల్లో భాగమేనని, సమాజంలో వారి గౌరవానికి భంగం కలిగించడమేనని, భయభ్రాంతులకు గురి చేసే తనిఖీలు ఎప్పటికీ సత్ఫలితాలను ఇవ్వవని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఐదు తరగతులకు ఇద్దరు ఉపాధ్యాయులే ఉండటం వల్ల బోధన, బోధ నేతర పనులతో వారు ఒత్తిడికి గురవుతూ అనారోగ్యం పాలవుతున్నారని ఇప్పటికైనా ప్రభుత్వము కక్ష సాధింపు చర్యలు మానుకొని ఉపాధ్యాయులను బోధనకే పరిమితం చేయాలని వారు డిమాండ్ చేశారు.సమావేశంలో జిల్లా సబ్ కమిటీ సభ్యులు %వీ%. మధుసూదన్ రావు, లింగమయ్య, మల్లెల పుల్లయ్య, ఆవుల మునిస్వామి, మానపాటి రవి, నగిరి వెంకటేశ్వర్లు, గోపాల్ రావు, మద్దిలేటి, నరసింహులు, పెరుమాళ్ళ సుబ్బరాయుడు, వెంకటరమణ, వెంకటకష్ణుడు, పోలియా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## వైయస్సార్ సంపూర్ణ పోషణతో ఆరోగ్యం



మంత్రాలయం. ఆగస్టు 3 మనం న్యూస్ : వైయస్సార్ సంపూర్ణ పోషణతో గర్బవతులకు, బాలింతలకు పరిపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని మంత్రాలయం సర్పంచ్ తెల్లబండ్ల భీమయ్య అన్నారు. గురువారం మండల కేంద్రంలోని పంచాయతీ కార్యాలయం వద్ద ఐసీడీఎస్ అధికారులు ఏర్పాటు చేసిన వైఎస్సార్ సంపూర్ణ పోషణ కిట్లు పంపిణీ కార్యక్రమానికి ఎమ్మెల్యే వై. బాలనాగిరెడ్డి, రాంపురం రెడ్డి సోదరుల ఆదేశాల మేరకు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గర్బవతులు, బాలింతలకు 6 రకాల పోషకాహార కిట్లతో పాటు బియ్యం, బ్యాలు, కొడిగుడ్లు ఇంటికి వెళ్లి పంపిణీ చేయడం ఎంతో అభినందనీయమన్నారు. ప్రతి ఒక్కరూ గర్బవతి, బాలింతలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అదే విధంగా తల్లి పాల వారోత్సవాల్లో భాగంగా గోడ పత్రికలను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో ఈవో నాగరాజు, సచివాలయం పంచాయతీ కార్యదర్శి మధు శ్రీ, వ్యవసాయ సలహా మండలి సభ్యులు మల్లికార్జున, వైస్ ఎంపీపీ పులికుక్క రాఘవేంద్ర, ఉప సర్పంచ్ టెల్ పరమేష్, సచివాలయ కో కన్వీనర్ వీకేసి. రాఘవేంద్ర ఆచారి నాయకులు గోరుకల్లు కష్ణ స్వామి, జనార్దన్ రెడ్డి, శివకుమార్, సీహెచ్ వోలు పీరా నాయక్, రేష్మ, జయంతి మహిళా పోలీసు చంద్రకళ అంగన్ వాడీ టీచర్లు స్వప్న, కళ్యాణి, ప్రమీలమ్మ, భీమేశ్వరి, శ్వేత ఉన్నారు.

## వైయస్సార్ సంపూర్ణ పోషణతో ఆరోగ్యం పదిలం



రుద్రవరం, ఆగస్ట్ 03, మనం న్యూస్: వైయస్సార్ సంపూర్ణ పోషణ ఆహార పదార్థాలతో ఆరోగ్యం పదిలంగా ఉంటుందని ఆర్ నాగులవరం సర్పంచ్ గంధం సావిత్రమ్మ తెలిపారు. గురువారం రుద్రవరం మండలంలోని ఆర్ నాగులవరం, ముత్తలూరు అంగన్వాడి కేంద్రాలలో వైయస్సార్ పోషణ ఆహార పదార్థాల కిట్లను పంపిణీ చేశారు. అనంతరము ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వము మహిళల సంక్షేమ కోసం ఎన్నో పథకాలు ప్రవేశపెట్టిందన్నారు. వారి ఆరోగ్యాన్ని కాపాడేందుకు వైయస్సార్ పోషణ పథకం కింద పోషక ఆహారాన్ని ఇవ్వడం జరుగుతుందన్నారు. అనంతరము హెల్త్ సిబ్బంది ఆహార పోషణవిలువలపై బాలింతలకు, గర్భవతులకు అవగాహన కల్పించారు. వైయస్సార్ సంపూర్ణ పోషణ పంపిన కార్యక్రమం, తల్లి పాల వారోత్సవాలు కార్యక్రమంలో భాగంగా బాలింతలకు ఫేస్ యాప్ (ఎఫ్ ఆర్ ఎస్)లో నమోదు చేసి పది రకాల పోషక విలువలు ఉన్న పదార్థాలు పంపిణీ చేశారు. పాలిచ్చే తల్లులకు తల్లిపాల బిడ్డకు కలిగే ప్రయోజనాల తల్లి బిడ్డల ఆరోగ్యం రక్తహీనత అయోడిన్ ఉప్పు బిడ్డ పుట్టిన వెంటనే గంటలోపు ముర్రుపాలు పట్టడం వంటి వాటిపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆర్ నాగులవరం అంగన్వాడి కేంద్రం టీచర్ లక్ష్మీ గోవిందమ్మ, మహిళా సంరక్షణ అధికారి శోభ, ముత్తలూరు అంగన్వాడి కేంద్రం టీచర్లు రాజేశ్వరి రాజకుమారి సుగుణ శ్రీ, మహిళా సంరక్షణ అధికారి లలితమ్మ, పలువురు గర్భిణీ, బాలింతలు తదితరులు పాల్గొన్నారు



## డిఇఓ కార్యాలయం ముట్టడిని జయప్రదం చేయండి

- విద్యా సామాజిక స్మగ్లర్లను నడిరోడ్డుపై ఎన్కౌంటర్ చేయాలి
- అఖిల భారత విద్యార్థి సమైక్య




బేతంచేర్ల మనం న్యూస్ : విద్యారంగంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఆగష్టు 5న నిర్వహించే జిల్లా విద్యాధికారి కార్యాలయం ముట్టడిని జయప్రదం చేయాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు ఉదయ్ పిలుపునిచ్చారు స్థానిక బేతంచర్ల పట్టణంలో ఏఐఎస్ఎఫ్ మండల నాయకులు ప్రదీప్ అధ్యక్షతన ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు అనంతరం వారు మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ప్రైవేటు విద్యాసంస్థలలో ఫీజులను నియంత్రించడంలో పాలక ప్రభుత్వం అధికారులు పూర్తిగా వైఫల్యం చెందారని విద్యను వ్యాపారంగా మార్చి అంగడి సరుకుగా నటనడిబజార్లో అమ్ముతున్నప్పటికీ సంబంధిత అధికారులు కేవలం మామూళ్ల మత్తులో తులతూగుతూ ధనార్జన ధ్యేయంగా కనీస మౌలిక వసతులు అర్హత లేని టీచర్లతో విద్యాసంస్థలు నడుపుతుంటే అధికారులు మాత్రం మాకు రావలసిన మామూలు వచ్చాయా లేదా అని లెక్కలు బేరీజు వేసుకోవడంలోనే నిమగ్నమయ్యారు తప్ప పేద బడుగు బలహీన వర్గాల విద్యార్థులు చదువును కొనలేక ఆర్థిక పరిస్థితులు బాలేక ఎంత మంది దూరమయ్యారు అనేది ఎవరికీ అంతచిక్కని రహస్యంగా మారిపోయింది విద్యా వ్యవస్థను పటిష్ట పరచాల్సిన అధికారులే వ్యాపారులుగా మారి పిచ్చలవిడిగా అనుమతులు మంజూరు చేస్తూ ప్రజాప్రతినిధులకు ముట్ట చెప్పవలసిన మామూళ్లను వసూలు చేస్తూ ప్రజాప్రతినిధుల మన్ననలను పొందుతున్నారే తప్ప.. విద్యారంగాన్ని పూర్తిగా భ్రష్టు పట్టిస్తున్న విద్యా సామాజిక స్మగ్లర్లను తక్షణమే బహిరంగంగా ఉరితీయాలని డిమాండ్ చేశారు జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల్లో జరుగుతున్న నాడు నేడు పనులను వేగవంతం చేయాలి నాడు నేడు పనుల్లో జరుగుతున్న అవకతవకలపై విచారణ చేపట్టాలని పెండింగులో ఉన్న ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల పాఠ్యపుస్తకాలను పంపిణి చేయాలనీ %ఖ+దీ% పాఠశాలల్లో సీట్లు పెంచి, మౌలిక సదుపాయాలు కల్పించాలని గురుకుల పాఠశాలల్లో సీట్ల అవకతవకలపై విచారణ చెపట్టి అప్లై చేసుకున్న ప్రతి విద్యార్థికి గురుకుల పాఠశాలలో సీటు ఇవ్వాలని ప్రతి మండలంలో రెగ్యులర్ %వీజూ% ను నియమించాలని ప్రభుత్వం ఇస్తున్న విద్యార్థుల యూనిఫామ్ కుట్టుకూలి ఒక్క జతకు 300ఇవ్వాలని డిమాండ్ చేశారు ఈ సమావేశంలో ఏఐఎస్ఎఫ్ మండల నాయకులు విజయ్ నందీశ్వర్ ప్రసాద్ సుధాకర్ మహేష్ నవీన్ సాయి సంతోష్ గురు చరణ్ భవాని చరణ్ రామకష్ణ మనోజ్ తదితరులు పాల్గొన్నారు

## మహా పాదయాత్రను జయప్రదం చేయండి



పత్తికొండ ఆగస్టు 3 మనం న్యూస్ :పత్తి కొండ పట్టణంలో స్థానిక కామ్రేడ్ ఈశ్వర్ రె డ్డి భవన్ నుండి అంబేద్కర్ సర్కిల్ వరకు గురువారం సిపిఎం పార్టీ కర్నూలు జిల్లా స మగ్ర అభివద్ధి కై చేపడుతున్న ఆదోని నుం డి కర్నూలు వరకు జరిగే 2వరోజు మహా పాదయాత్రకు సంఫీభావంగా పత్తికొండ సి పిఎం పార్టీ మండల కమిటీ సభ్యుడు ూసూరు గంగన్న ఆధ్వర్యంలో మహాపాద యాత్ర పట్టణంలో ర్యాలీ నిర్వహించారు సిపిఎం మండల కమిటీ సభ్యుడు గంగన్న, సిఐటియు మండల అధ్యక్షులు కాశీ విశ్వ నాథ్, సిఐటియు మండల ఉపాధ్యక్షులు మధుబాబు, పిఎన్ఎం, జిల్లా కార్యదర్శి ర మేష్‌లు మాట్లాడుతూ కర్నూలు జిల్లా సమగ్ర అభివద్ధికై సాగునీటి ప్రాజెక్టులు పనులను ప్రారంభించి రైతాంగాన్ని ఆదుకోవాల ని,రైతు పంటల నిల్వ కొరకు మండలానికి ఒక శీతల గిడ్డంగిని నిర్మించాలని ,జిల్లాలో ప్రభు త్వరంగంలో పరిశ్రమలు నిర్మించి యు వతకు ఉపాధి కల్పించాలని,పత్తికొండలో టమాటా జ్యూస్ ఫ్యాక్టరీ పరిశ్రమ కొరకు త క్షణమే రాష్ట్ర ప్రభుత్వం స్థలం కేటాయించి పరిశ్రమ నిర్మించాలని,గ్రామీణ ఉపాధిహా మి పనిదినాలు పెంచాలని, గ్రామీణ పల్లె ప్రజల వలసలు నివారించి వారికి ఉపాధి కొరకు రాష్ట్ర ప్రభుత్వం కషి చేయాలని వా రు తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసా య కార్మిక సంఘం శాఖ కార్యదర్శి నరస న్న నాయకులు బుజలు, శికా మణి, కె వి బి ఎస్ నాయకులు గితరి రమేష్ బాబు,ఆ వాజ్ కమిటీ మండల కార్యదర్శి తాజ్ మహమ్మద్, మిద్దె మధబాబు,ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు మధు ,నరసింహ, మాజీ డివైఎఫ్ఐ నాయకులు లక్ష్మన్న, ప్రజా సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యతోనే అభివృద్ధి



మహానంది, ఆగస్టు 3, మనం న్యూస్ : విద్యతోనే అభివద్ధి చెందగల మని విశ్రాంత శాత్రవేత పెద్ది మహానంది రెడ్డి అన్నారు. గురువారం 2022-23వ సంవత్సరంలో 10వ తరగతిలో అత్యధిక మార్కులు సాధించిన సౌమ్య, రేణుక, నవ్య విద్యార్థులకు ప్రోత్సవాహకంగా నగదు బహు మతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో తిమ్మాపురం దేవస్థానం మాజీ చైర్మన్ పెద్ది శివరాం రెడ్డి, శ్రీనివాస రెడ్డిలతో కలసి నగదు బహుమతులను అందజేసినట్లు తెలిపారు. కస్తూరిబా పాఠశాల ఎస్పీ ఓ హర్షిత, జిల్లా పరిషత్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు నారాయణ, పాల్గొన్నారు.

## విద్యుత్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

- టి.జి భరత్



కర్నూలు ఆగస్ట్ 03 మనం న్యూస్: ఏపీలో విద్యుత్ ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని కర్నూలు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జి టి.జి భరత్ అన్నారు. కర్నూలు నగరంలోని విద్యుత్ కార్యాలయం వద్ద జేఏసీ ఆధ్వర్యంలో విద్యుత్ ఉద్యోగులు చేపట్టినరిలే నిరాహార దీక్షకు ఆయన మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యుత్ ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం పరిష్కరిస్తుందని ఆశిస్తున్నట్లు చెప్పారు. సమస్యలు పరిష్కారం అవ్వకపోతే నిరవధిక సమ్మెకు వెళ్తామని ఉద్యోగులు చెబుతున్న నేపథ్యంలో సమస్య తీవ్రం కాకుండా ప్రభుత్వం స్పందించాలన్నారు. ఇక వీరి సమస్యలను తమ పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు, రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు దష్టికి తీసుకెళతానన్నారు. తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వస్తే విద్యుత్ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి తన వంతు తప్పకుండా కషి చేస్తానని భరత్ అన్నారు. సరైన నాయకుడు అధికారంలో ఉంటే ప్రజల సమస్యలకు పరిష్కారం దొరుకుతుందన్నారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ ఉద్యోగులు పాల్గొన్నారు.

## 10న జిడిఎస్‌ల ధర్నా

మహానంది, ఆగస్ట్3,మనంన్యూస్.ఈనెల 10 న ఆల్ ఇండియా గ్రామీణ డాక్ సేవకులు సమ్మెబాట పట్టనున్నట్లు సర్కిల్ సెక్రటరీ మర్రెడ్డి, నంద్యాల డివిజన్ సెక్రటరీ జమాల్ బాషాలు గురువారం తెలిపారు. గతకొంత కాలంగా న్యాయమైన11 డిమాండ్లను పరిష్కరించాలని కోరడం జరిగిందన్నారు. వాటిని పరిష్కరించడంలో కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని తెలిపారు. జీడీఎస్‌ల న్యాయమైన డిమాండ్లను తీర్చేవరకు సమ్మె కొనసాగిస్తామని తెలిపారు.

# ప్రత్యేక హోదా కాంగ్రెస్‌తోనే సాధ్యం

## బిఎల్ఓల నియామకాన్ని రద్దు చేయాలి



ఆదోని జూలై 3 మనం న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం 2024 సార్వత్రిక ఎన్నికలను దష్టిలో ఉంచుకొని సచివాలయ సంక్షేమ కార్యదర్శులను బిఎల్ఓలుగా విధించిన నియామకాన్ని రద్దుచేసి యధావిధిగా రెవిన్యూ అధికారులకు అప్పగించాలని సిపిఐ ఆధ్వర్యంలో సిపిఐ పట్టణ, మండల కార్యదర్శిలు సుదర్శన్,కల్లుబావిరాజు,పట్టణ సహాయ కార్యదర్శి విజయ్, కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు సత్యనారాయణలు గురువారం సబ్ కలెక్టర్ అభిషేక్ కుమార్ కు వినతి పత్రం సమర్పించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైయస్సార్ చేయూత, అమ్మఒడి, కాపు నేస్తం,ఈబీసీ నేస్తం,వాహన మిత్ర,జగనన్న చేదోడు పలురకాలైన సంక్షేమ పథకాలు సచివాలయ ఉద్యోగుల ద్వారానే అందుతున్నాయని,సచివాలయ ఉద్యోగులను బిఎల్వోలుగా నియమించడం పట్ల ఓటర్లను ప్రభావితం చేసేందుకు అవకాశం ఉందని ఆరోపించారు.ఓటర్లను ఎన్నికల ప్రభావితం కోసమే సచివాలయ కార్యదర్శులను బిఎల్వోలుగా బాధ్యత అప్పగించడం జరిగిందన్నారు. ఇదే కొనసాగితే సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన చేపడతామని హెచ్చరించారు.

## పాఠ్య పుస్తకాలు ఉచితంగా పంపిణీ చేయాలి

- ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు శరత్ కుమార్



ఓర్వకల్లు, ఆగస్టు 03, (మనం న్యూస్): ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో చదువుతున్న విద్యార్థులకు ప్రభుత్వమే పాఠ్యపుస్తకాలను ఉచితంగా పంపిణీ చేయాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు శరత్ కుమార్ డిమాండ్ చేశారు. గురువారం ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో తహసీల్దార్ శివ ప్రసాద్రెడ్డికి వినతి పత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఇంటర్మీడియట్ విద్యార్థులు పుస్తకాలు లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. గతంలో ప్రభుత్వమే పాఠ్యపుస్తకాలను ఉచితంగా పంపిణీ చేయడం జరిగిందని, ప్రస్తుత ప్రభుత్వం ఉచిత పంపిణీకి చేతులెత్తేయడంతో విద్యార్థులు పుస్తకాలను బయట కొని చదివే పరిస్థితులు ఏర్పడ్డాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఒక్కో విద్యార్థి దాదాపు రూ.7 నుంచి రూ.10 వేల వరకు వెచ్చించి కొనాల్సి వస్తుందన్నారు. ఇలాంటి పరిస్థితుల వల్ల పేద బడుగు, బలహీన వర్గాల విద్యార్థులకు అదనపు భారం పడుతుందన్నారు. గతంలో జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి రాగానే అందరికీ ఉచిత విద్యతోపాటు, పాఠ్యపుస్తకాలను ఉచితంగా పంపిణీ చేస్తామని అనేక హామీలు ఇచ్చి వాటిని గాలికొదిలేశారని విమర్శించారు. ప్రభుత్వానికి విద్యార్థుల పట్ల చిత్తశుద్ధి ఉంటే పాఠ్యపుస్తకాలను ఉచితంగా పంపిణీ చేసి విద్యార్థుల పక్షాన నిలవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ మండల నాయకులురాజు, వినయ్, నవదీప్,గోవర్ధన్,విద్యార్థులు పాల్గొన్నారు.

## వైయస్సార్ సంపూర్ణ పోషణ కిట్ల పంపిణీ



జూపాడుబంగ్లా, ఆగస్టు 3, (మనం న్యూస్) : మండల పరిధిలోని తరిగోపుల లింగాపురం గ్రామాలలో అంగన్వాడి కేంద్రాలలో జరిగిన వైఎస్ఆర్ సంపూర్ణ పోషణ టెక్ మే రేషన్ టి హెచ్ ఆర్ కిట్ల పంపిణీలో పాల్గొన్న గ్రామాల సర్పంచులు లింగాపురం గ్రామ సర్పంచ్ నాగార్జున రెడ్డి తరిగోపుల సర్పంచ్ బాలస్వామిలు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మన ప్రియతమ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి మహిళా పక్షపాతి మహిళల కోసం వైయస్సార్ సం పూర్ణ పోషణ ద్వారా బాలింతలకు గుడ్లు, పాలు చిక్కి రాగి పిండి బెల్లం పోటీ బియ్యం రెండు ఖర్జూరాలు అటుకులు ఇతర పౌష్టిక ఆహార వస్తువులు పంపిణీ చేయడం ఎంతో గొప్ప వరం అని చెప్పారు గర్భిణీలు బాలింతలు మాట్లాడుతూ రోజు కేంద్రానికి వచ్చి భోజనం చేసే అవస్థ లేకుండా తమ అభిప్రాయం మేరకు ఇంటికే సరుకులు పంపిణీ చేయడం చాలా ఆనందంగా ఉంది అని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి కతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్త శ్రీదేవి తులసి ప్రసన్న తదితరులు పాల్గొన్నారుపాల్గొన్నారు.

## వైయస్సార్ బీమా పథకం కింద ఆర్థిక సహాయం పంపిణీ



రుద్రవరం, ఆగస్ట్ 03, మనం న్యూస్ : వైయస్సార్ బీమా పథకం కింద ఆర్థిక సహాయం అందజేసినట్లు ముత్తలూరు సచివాలయం కార్యదర్శి పాములేటి తెలిపారు. గురువారం ఆయన మాట్లాడుతూ గ్రామానికి చెందిన శిలగిరి గార్ల హరిప్రసాద్ అనే వ్యక్తి అనారోగ్యంతో మతి చెందాడన్నారు. అతని దహన సంస్కారాల నిమిత్తము తక్షణ సహాయం కింద రూ 10,000 ఆర్థిక సహాయము అతని భార్య సుజాతకు అందజేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో వెల్ఫేర్ అసిస్టెంట్ రమేష్, సచివాలయ కన్వీనర్ భాస్కర్ రెడ్డి, వైసిపి నాయకులు నంద్యాల రామకష్ణారెడ్డి, బద్రి నారాయణ, వెంకటరాముడు, శంకర్ రెడ్డి బాల నరసింహారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

- మహిళలకు రక్షణ లేని దేశం
- డిసిసి ప్రధాన కార్యదర్శి కొత్తూరు సత్యం



కర్నూలు ఆగస్ట్ 03, మనం న్యూస్: ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హోదా కల్పించడం ప్రధమ సంతకమని రాహుల్ గాంధీ స్పష్టం చేశారని, అందుకే కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయాలని ప్రజలకు చైతన్యం చేయాలని అది మహిళలకు సాధ్యమని జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తూరు సత్యానారాయణ గుప్త తెలిపారు. గురువారం ఉదయం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కర్నూల్ డిసిసి అధ్యక్షులు ఎం సుధాకర్ బాబు ఆదేశాల మేరకు ఏర్పాటు చేసిన కాంగ్రెస్ మహిళ కార్యకర్తలకు శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా కొత్తూరు సత్యనారాయణ గుప్త మాట్లాడుతూ రాష్ట్ర విభజన సమయంలో అధికారంలోకి వచ్చేందుకు మాయ మాటలు చెప్పి ప్రత్యేకంగఇస్తాం.. మాకు అధికారం ఇస్తే అంటూ



చెప్పిన బిజెపి మాట తప్పిందని ఆయన విమర్శించారు. రాయలసీమకు ప్రత్యేక ప్యాకేజీ ఇస్తూ మధ్యలోనే నిధులు ఆపేయడం బాధాకర విషయం అన్నారు. తెలుగు ప్రజల కోరికను కాంగ్రెస్ పార్టీ అధినేత రాహుల్ గాంధీ కర్నూల్లో జోడో యాత్రలో భాగంగా నా తొలి సంతకం ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేకంగ. రాయలసీమకు ప్రత్యేక ప్యాకేజీ ఇస్తానని హామీఇవ్వడం జరిగిందన్నారు. ఈ నినాదంతో పాటు 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్‌తో పాటు మేనిఫెస్టోలో ఇచ్చే అంశాలపై ప్రజల్లోకి తీసుకుపోవాల్సిన బాధ్యతను మహిళలు బుజస్కందాలపై వేసుకోవాలన్నారు. భారతదేశంలో మహిళలకు రక్షణ లేకుండా పోయిందని, మహిళ క్రీడాకారులకు లైంగిక వేధింపులు గురైనప్పుడు ప్రభుత్వం ఆ మహిళా క్రీడాకారులు ఆందోళన చేసిన చెవిటోడు ముందు శంఖం ఊదినట్లు వ్యవహరించిందని ఆయన అన్నారు. మణిపూర్‌లో కూడా ఇద్దరు మహిళలను అర్ధ నగ్నంగా ప్రదర్శన జరిగిన కేంద్రం సకాలంలో స్పందించలేదన్నారు. మహిళలకు రక్షణ లేకుండా పోతున్న ఈ ప్రభుత్వాన్ని గద్దె దింపే బాధ్యతను కూడా మహిళలు తీసుకోవాలన్నారు. జగన్ ప్రభుత్వం ప్రత్యేకదా సాధించడంలో విఫలం అయ్యిందని, వైయస్సార్ క్యాంటీన్లను ఏర్పాటు చేస్తా అని చెప్పి ఓట్లు దండుకున్నాక విస్మరించడం శోచనీయమని తెలిపారు. సకాలంలో ప్రాజెక్టులను చేపట్టకపోవడం రైతులు ఆత్మహత్యలు, వలసలు పెరిగిపోతున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మహిళా విభాగం సిటి అధ్యక్షురాలు ఎస్ ప్రమీల నగర ప్రధాన కార్యదర్శి పుష్ప పలువురు మహిళలు పాల్గొన్నారు

**మహిళలను అభినందించిన డిసిసి అధ్యక్షులు ఎం సుధాకర్ బాబు**

కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మహిళలకు శిక్షణ తరగతులు వల్ల ఎంతో ప్రయోజనం చేకూరడం తనకు ఎంతో సంతోషాన్ని కలిగించిందని డిసిసి అధ్యక్షులు ఎం సుధాకర్ బాబు అభినందనలు తెలిపారు . రానున్న రోజుల్లో మహిళలకు ప్రత్యేక శిక్షణ తరగతులు ఏర్పాటు చేయడం జరుగుతుందని మహిళలు రాజకీయాల్లో కీలక పాత్ర వహించాలని ఆయనే సందర్భంగా తెలుపుతూ.. జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తూరు సత్యనారాయణ గుప్త ప్రత్యేక శిక్షణా తరగతులు ఇవ్వడం ఎన్నో మెలకువలు నేర్పించడం, పార్టీని ప్రజల్లోకి ఎలా తీసుకువెళ్లాలో సూచనలు ఇవ్వడం, పార్టీ తిరిగి అధికారంలో వచ్చేందుకు తగిన చైతన్యంకలిగించడం ఆయనను ఈ సందర్భంగా అభినందించారు.

## రాయలసీమ యువతకు ఉద్యోగాల కల్పనే ధ్యేయం

- పత్తికొండలో టీడీపీ బైక్ ర్యాలీ



పత్తికొండ, ఆగస్ట్ 3, (మనం న్యూస్): మహానాడు వేదికగా తెలుగు దేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన మినీ మేనిఫెస్టోలో భాగంగా మిషన్ రాయలసీమ యువతకు ఉద్యోగ అవకాశాలుపై యువతలో చైతన్యం తీసుకురావడానికి తెలుగు యువత ఆధ్వర్యంలో పత్తికొండలో బైక్ ర్యాలీ నిర్వహించారు. కర్నూలు జిల్లా పత్తికొండలో మహానాడు వేదికగా తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారాచంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన మినీ మేనిఫెస్టోలో భాగంగా మిషన్ రాయలసీమ యువతకు ఉద్యోగ అవకాశాలు పై యువతలో చైతన్యం తీసుకురావడానికి తెలుగు యువత ఆధ్వర్యంలో పత్తికొండలో బైక్ ర్యాలీ నిర్వహించారు. ముందుగా స్థానిక మార్కెట్ యార్డ్ సర్కిల్ ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఎన్టీఆర్ సర్కిల్ నుండి అంబేద్కర్ సర్కిల్ వరకు తెలుగు యువత ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు. తద నంతరం తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు నియోజకవర్గ ఇన్చార్జి వర్యులు కె.ఈ.శ్యామ్ కుమార్ నూతన పత్తికొండ టౌన్ తెలుగు యువత అధ్యక్షుడుతో రాష్ట్ర తెలుగు యువత అధికార ప్రతినిధి బత్తిన లోకనాథ్ మాధినేని శ్రీకాంత్‌తో ప్రమాణ స్వీకారం చేయించారు. ప్రస్తుతం రాజకీయాలలో యువతకు క్రియాశీలక పాత్ర పోషించాలని తెలుగు దేశం పార్టీ టిడిపి అధ్యక్షుడు నారాచంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన మినీ మ్యానిఫెస్టో అన్ని వర్గాల ప్రజలకు మేలు చేకూరుతుందని అన్నారు. లోకేశ్ చేపట్టిన యువగళం పాదయాత్రకు విశేష స్పందన వస్తోంద న్నారు. దీంతో ముఖ్యమంత్రి జగన్‌కు వెన్నులో చలిపుట్టిందన్నారు. రాష్ట్రాన్ని పాలించడం చేతగాక అప్పుల ఊబిలోకి నెట్టారని ఆరోపించారు. పథకాల పేరుతో ప్రజలను మోసం చేసి వైసిపి ప్రభుత్వం ప్రజా వ్యతి రేక విధానాలను యువత ప్రజల్లోకి తీసుకెళ్లి ప్రజలను చైతన్యవంతం చేసి టిడిపి పార్టీని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅ తిథిగా, కర్నూలు జిల్లా తెలుగు యువత ప్రధాన కార్యదర్శి ప్యాలకుర్తి దివాకర్ రెడ్డి, ఐదు మండలాల తెలుగు యువత అధ్యక్షులు మరియు యువత పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## బిజెపి మండల అధ్యక్షుడిగా పెండేకంటి రాముడు



కోసిగి,ఆగష్టు 3 (మనం న్యూస్): కోసిగి మండల బిజెపి అధ్యక్షుడిగా రెండవ సారి పెండేకంటి రాముడు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. బుధవారం రోజు ఎమ్మిగనూరు విశాల గార్డెన్ నందుహా సీనియర్ అడ్వకేట్ పురుషోత్తం రెడ్డి ఆధ్వర్యంలో రెండోసారి సైతం పెండేకల్ రాముడిని ఎమ్మిగనూర్ విశాల్ గార్డెన్ లో ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా హైకోర్టు సీనియర్ అడ్వకేట్ పురుషోత్తం రెడ్డి మాట్లాడుతూ, భారతీయ జనతా పార్టీ మన ఆంధ్ర రాష్ట్రానికి అభివద్ధి కోసం 70% నిధులు కేటాయిస్తుందని, వైసీపీ ప్రభుత్వం ఆ నిధులను ఖర్చు చేస్తూ గొప్పలు చెప్పుకుంటుందని ఆయన అన్నారు. భారతీయ జనతా పార్టీ రాష్ట్రంలో మార్పులు కోరుకుంటుందని అన్నారు. ఆంధ్రప్రదేశ్‌కి ఇప్పటివరకు అభివద్ధి కోసం ఎన్నో నిధులు ఇచ్చిందని ఆయన అన్నారు. నూతన అధ్యక్షుడు పెండేకల్ రాముడు మాట్లాడుతూ నాపై నమ్మకాన్ని ఉంచి మరోసారి సైతం భారతీయ జనతా పార్టీ కోసిగి మండల అధ్యక్షుడిగా ఎన్నుకోవడం చాలా సంతోషకరమని వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా పార్టీ అభివద్ధి కోసం కషి చేస్తామని అన్నారు. గురువారం రోజు కోసిగి లోని బిజెపి కార్యాలయంనందు బిజెపి కార్యకర్తలు అభిమానులు పెండేకల్ రామున్ని పూలమాలతో సత్కరించి సన్మానం చేశారు. నూతన కమిటీ సభ్యులు,వైస్ ప్రెసిడెంట్, మజ్జిగ సిద్దప్ప, వైస్ ప్రెసిడెంట్, పెండేకల్ నరసమ్మ (ఎం.పి.టి.సి)వైస్ ప్రెసిడెంట్ .వైస్ ప్రెసిడెంట్,గోతులదొడ్డి తిక్కయ్య, జనరల్ సెక్రెటరీ మజ్జిగ ఉసేని, జనరల్ సెక్రెటరీ గుడిసె అయ్యమ్మ (ఎం.పి.టి.సి) దిన్నె చంద్ర,పింజరి మహబూబ్ బాష, సెక్రటరీ మజ్జిగ ఈరమ్మ, సెక్రటరీ గుడి గోపాలకష్ణ, మరియు

**కమిటీ నెంబర్స్.**

మరిగాని నరసింహులు, అన్నాజి హనుమంతు, మజ్జిగ అంజనయ్య, గడ్డయ్యగారి బసప్ప కుప్పగల్ మాదేవ, చూడి గోవిందు, తమ్మారెడ్డి, చూడి హనుమంతు,బొంపల్లి నరసయ్య , వీరిని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది, వీరు మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి, అమిత్ షాకు, బిజెపి ఆదోని డివిజన్ ఇంచార్జ్ పురుషోత్తం రెడ్డికి ధన్యవాదాలు తెలియజేశారు.

## భూముల రీ సర్వే ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయండి

- జాయింట్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్య



కర్నూలు, ఆగస్టు 03, మనం న్యూస్: జిల్లాలో జరిగే భూములరీ సర్వే ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని జాయింట్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్య అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాలు నుండి భూముల రీ సర్వే, జగనన్నకు చెబుదాం, కౌలు రైతుల గురించి, భూ సేకరణ వివిధ ప్రభుత్వ పథకాల అమలుపై అన్ని శాఖల జిల్లా అధికారులు, వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జాయింట్ కలెక్టర్ నారపు రెడ్డి మౌర్య మండల స్థాయి అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. జాయింట్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్య మాట్లాడుతూ జిల్లాలో ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూముల రీ సర్వే ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.రీ సర్వేలో జరుగుతున్న అంశాలను క్షుణ్ణంగా పరిశీలించి గ్రౌండ్ ట్రూతింగ్, గ్రౌండ్ వాలుయేషన్ అయిన తర్వాత తహసిల్దారులు సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించి వెంటనే వాటిని పంపవలసిందిగా ఆదేశించారు. పెద్దకడబూరు మండలంలో గ్రౌండ్ ట్రుతింగ్ ఎల్ .పి జనరేషన్ ని త్వరగా పూర్తి చేసుకోవాలని జాయింట్ కలెక్టర్ పెద్దకడబూరు తహసిల్దార్ ను ఆదేశించారు. గోనెగండ్ల మండలంలో ఎన్ని రోవర్స్ ఉన్నాయి, ఒక రోవర్‌ను ఒక రోజుకి 100 ఎకరాలకు వినియోగించుకునే విధంగా చర్యలు తీసుకోవాలని గోనెగండ్ల తహసీల్దార్‌ను ఆదేశించారు. మండలంలో నాలుగు రోజుల లోపల పనులు పూర్తి చేయాలని సంబంధిత తహసిల్దార్లను జాయింట్ కలెక్టర్ ఆదేశించారు. ఖాతా మాస్టర్ అప్లోడ్ లో పర్సనల్ ఇన్ఫర్మేషన్ తహసిల్దార్‌ద్వారా లాగిన్ అయ్యి అడ్రస్, పేరు, ఫోటో, కులము మొదలగు వివరాలు అన్నియు ఏమైనా తప్పులు ఉన్నట్లయితే వాటిని సరిచేసుకుని అప్లోడ్ చేయవలసిందిగా జాయింట్ కలెక్టర్ అధికారులకు సూచించారు. భూ సేకరణ విషయంలో బఫర్ గొడౌన్స్ నిర్మాణం కొరకు ప్రభుత్వ భూముల సేకరణకు కషి చేయాలని కర్నూల్ ఆర్డీవోను కల్లూరు తహసిల్దార్ లను ఆదేశించారు. రైల్వే వారికి పెద్దకడుబూరు, గవిగట్టు ప్రాంతాల్లో ప్రభుత్వ భూమి ఎల్లినేషన్ చేయించి నివేదిక త్వరగా పంపాలని తహసిల్దార్ లను ఆదేశించారు.ఎలక్షన్ బూత్ లెవెల్ అధికారులు ఇంటి ఇంటికి వెళ్లి ఓటర్లను కలిసి అన్ని సక్రమంగా ఉన్నాయా లేదా తెలుసుకోవాలని ఒకే ఇంటిలో 10 ఓట్లు ఉన్న వాటిని, వయసు 99 పైన ఉన్న వారి వివరాలు, జంక్ క్యారెక్టర్స్ మరియు ట్రాన్స్ జెండర్స్ వారి వివరాలు సక్రమంగా సేకరించి ఓటర్ల లిస్టు స్వచ్ఛీకరణకు కషి చేయాలని ఇంటింటి సర్వేకు సంబంధించిన సర్వే మందకోడిగా సాగుతున్నదని అలా కాకుండా వేగమంతమయ్యేలా చూడాలని, ఓటర్ల నమోదుకు సంబంధించి ప్రజలకు అవగాహన కలిగేలా క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించాలని మండల స్థాయి అధికారులను జాయింట్ కలెక్టర్ ఆదేశించారు. కౌలు రైతులకు అవసరమైన సిసిఆర్సి కార్డులను అర్హులైన కౌలు రైతులకు అందజేయాలన్నారు. అందుకు ప్రతి ఒక్క రైతును వెరిఫై చేసి వారికి అందజేసేలా చర్యలు తీసుకోవాలన్నారు సిసిఆర్సి కార్డులను గురించి, కౌలు రైతుకు ప్రభుత్వం అందిస్తున్న సేవలను గురించి, క్షేత్రస్థాయిలో రైతులకు అవగాహన కలిగించి అర్హులైన కౌలు రైతుల అందరికి సిసిఆర్సి కార్డులను అందించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా వ్యవసాయ అధికారిని జాయింట్ కలెక్టర్ ఆదేశించారు.జగనన్నకు చెబుదాంకు సంబంధించి వచ్చిన అర్జీలకు సరైన రీతిలో ఎండార్స్మెంట్ లు ఇవ్వడంతో పాటు వాటిని నాణ్యతతోపరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎక్కువ శాతం భూముల వివరాలు ఆన్ లైన్ లో నమోదు చేయాలని, స్మశాన వాటిక లకు స్థలాలు కావాలని, భూములు ఆక్రమించుకున్నారని చిన్న చిన్న సమస్యలు కూడ జిల్లా స్థాయికి పరిష్కారం కొరకు వస్తున్నారు. అలా కాకుండా మండల స్థాయిలో పరిష్కారము కావలసిన సమస్యలను అక్కడనే పరిష్కరించాలని మండల స్థాయి అధికారులను జాయింట్ కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డీఆర్ఓ నాగేశ్వరరావు, జిల్లాస్థాయి అధికారులు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

## భూ సర్వేను పకడ్బందీగా సర్వే చేయాలి



మంత్రాలయం, ఆగస్టు 3, (మనం న్యూస్) : గ్రామీణ ప్రాంతాల్లో భూసర్వే పనులను పకడ్బందీగా సర్వే చేయాలని మంత్రాలయం ఎమ్మెల్యేవై. బాలనాగిరెడ్డి సర్వేయర్లు హరికష్ణ, శేఖర్ నాయక్, తిమేష్‌లను ఆదేశించారు. గురువారం పరిధిలో ని 52బసాపురం గ్రామంలో జరుగుతున్న గ్రామ సర్వేకుసం బంధించిన మ్యాప్‌ను చూపించి వివరించారు. ఈ సందర్భం గా ఎమ్మెల్యే వై. బాలనాగిరెడ్డి మాటాడుతూ, పెద్దల ఆస్తుల పంపకాలు, కోనుగోలు, అమ్మకాలు జరిపిన భూముల్లో సర్వే చేసే సమయంలో ఇరువురి అభిప్రాయం మేరకు సరిహద్దులు నిర్ణయించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ మండల కన్వీనర్‌జి. భీమా రెడ్డి, సర్పంచ్ రాఘవరెడ్డి తదిత రులు ఉన్నారు.

## వైభవంగా అష్టోత్తర పారాయణం

- మూల బృందావనానికి విశేష క్షీరాభిశేకం



మంత్రాలయం, ఆగస్టు3, (మనం న్యూస్) : ప్రసిద్ధి పావనక్షేత్రం మంత్రాలయం శ్రీ రాఘవేంద్ర స్వామి మఠంలో సామూహిక అష్టోత్తర పారాయణం మెత్సవం వేడుకలు వైభవంగా జరిగాయి. అదిక శ్రావణ మాసం సందర్భంగా, గురు వారం పీఠాధిపతి శ్రీ సుబుధేంద్ర తీర్థులు ఆధ్వర్యంలో, ముందుగా శ్రీ రాఘవేంద్ర స్వామి మూల బందావనానికి విశేష క్షీరాభి శేకం నిర్వహించారు. వేలాది అశేష భక్తుల నడుమ సా మూహిక అష్టోత్తర పారాయణం నిర్వహించారు. ఈ నెల 29 నుంచి ప్రారంభం కానున్న శ్రీ రాఘవేంద్ర స్వామి 352 వసప్త ఆరాధన మెత్సవం సంబంధించిన ఆహ్వాన పత్రికను ప్రా రంభించారు. కార్యక్రమంలో మఠం ఏఏఓ మాధవ శెట్టి, మేనే జర్లు ఎస్కే శ్రీనివాస్ రావు, వెంకటేష్ జోషి, జోనల్ మేనేజర్ శ్రీపతి ఆచార్, సహాయ మేనేజర్ ఐపి నరసింహ మూర్తి, ప్రి న్సిపాల్ వాది రాజాచార్, ధార్మిక సిబ్బంది వ్యాసరాజాచార్, బిందుమాధవాచార్, కుర్డి జయ తీర్థాచార్ తదితర మఠం పం డితులు, అర్చకులు, అధికారులు పాల్గొన్నారు.

## కోసిగిలో పోలీసుల కార్డన్ సెర్చ్

- రికార్డులు సరిగ్గా లేని 12 మోటార్ సైకిళ్ళు స్వాధీనం

కోసిగి, ఆగష్టు 3 (మనం న్యూస్): జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు కోసిగి మండల కేంద్రంలో గురువారంనాడు తెల్లవారు జామున ఎమ్మిగనూరు డిఎస్పీ సీతారామయ్య ఆధ్వర్యంలో ఆరు టీములుగా విడిపోయి రౌడీసీటర్లు, అక్రమ కర్ణాటక మద్యం అమ్మకం దారులు, అనుమానితుల ఇళ్లపై పోలీసులు ఆకస్మిక దాడులు నిర్వహించారు. ఇందులో రికార్డులు సరిగా లేని 12 మోటార్ సైకిళ్లను పోలీసులు స్వాధీనం చేసుకోవడం జరి గింది.ఈ సందర్భంగా కోసిగి సీఐ ఎరిషావలి మాట్లాడుతూ పోలీస్ విధుల్లో భాగంగానే కార్డన్ సెర్చ్ ఆపరేషన్ చేసినట్లు తెలిపారు. పైఅధికారుల ఆదేశాల మేరకు ప్రతివారం ఆయాస బ్ డివిజన్లలో కార్డన్ సెర్చ్ ఆపరేషన్ చేస్తూవుంటామని తెలిపారు. కార్డెన్ సెర్చ్ ముఖ్య ఉద్దేశం ప్రజలను అప్రమత్తం చేయడమే అన్నారు. ప్రతి ఒక్కరూ ట్రా ఫిక్ నిబంధనలను పాటిస్తూ ప్రయాణించే సమయంలో వాహనాల సర్టిఫికెట్లను వెంట ఉంచుకో వాలని తెలిపారు. ఈ ఆప రేష న్‌లో ఎమ్మిగనూరు డీఎస్పీతో పాటుసబ్ డివిజన్‌లోని సీఐలు ఎస్సైలు, పోలీసులు సిబ్బంది పాల్గొన్నట్లు సీఐ తెలిపారు.



### టీమిండియా ప్రపంచకప్ గెలవాలంటే

## జట్టులో అతనుండాలి: కైఫ్

భారత్ వేదికగా జరిగే వన్డే ప్రపంచకప్‌లో టీమిండియా విజేతగా నిలవాలంటే జట్టులో స్టార్ పేసర్ జస్ప్రీత్ బుమ్రా ఉండాలని మాజీ క్రికెటర్ మహమ్మద్ కైఫ్ అభిప్రాయపడ్డాడు. బుమ్రా లేకుంటే జట్టు బౌలింగ్ విభాగం బలహీనంగా మారుతుందని తెలిపాడు. తాజాగా ఓ చానెల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో టీమిండియా కాంబినేషన్ గురించి కైఫ్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు.'సొంతగడ్డపై జరిగే ప్రపంచకప్‌లో భారత్ అవకాశాలు మెరుగ్గా ఉండాలంటే ఒకటే మార్గం. గాయపడి వచ్చిన ఆటగాళ్లంతా సత్తా చాటాలి. జస్ప్రీత్ బుమ్రా ఏడాది తర్వాత జట్టులోకి రీఎంట్రీ ఇవ్వనున్నాడు.అతని ఫిట్‌నెస్ ఎలా ఉందనేది తెలుసుకోవడానికి ఐర్లాండ్ పర్యటన ఉపయోగపడు తోంది. వరల్డ్ కప్ నాటికి అతను పూర్తిస్థాయి ఫిట్‌నెస్ సాధిస్తే భారత్‌కు తిరుగుండదు. బౌలింగ్ విభాగం మరింత పటిష్టంగా తయారవుతోంది. ఒకవేళ బుమ్రా ఈసారి మెగా టోర్నీలోనూ ఆడకపోతే భారత్‌కు చాలా నష్టం జరుగుతుందనడంలో ఎలాంటి సందేహం లేదు. గతేడాది ఆసియా కప్, టీ20 ప్రపంచకప్లో ఏం జరిగిందో తెలుసు. అతనికి బ్యాకప్ స్టార్ పేస్ బౌలర్ మనకు లేరు. ఇప్పుడైతే పేపర్ మీద భారత్ బలమైన జట్టుగా నాకు కనిపించడం లేదు. కేఎల్ రాహుల్, రిషభ్ పంత్, శ్రేయస్ అయ్యర్‌తోపాటు బుమ్రా అందు బాటులో లేకపోవడం వల్ల ఇలా కనిపిస్తోంది. తాజాగా వెస్టిండీస్‌తో జరిగిన వన్డే సిరీస్‌లో భారత్ ప్రయోగాలు చేసింది. వీటిపై మాట్లాడటం చాలా తొందరవుతోంది. ఆసియా కప్ నుంచి భారత్ తీసుకునే నిర్ణయాలపై స్పందిస్తా. మినీ టోర్నీకి 15 మంది ఆటగాళ్లను ఎలా ఎంపిక చేస్తారనేది చాలా కీలకం. ఎందుకంటే ఆసియా కప్‌లో ఆడే తుది జట్టు ప్రపంచ కప్‌లోనూ బరిలోకి దిగే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి. విండీస్‌తో మూడు వన్డేల్లోనూ హాఫ్ సెంచరీలు సాధించిన ఇషాన్ కిషన్‌తోపాటు సూర్యకుమార్ యాదవ్, సంజూ శాంసన్, శ్రేయస్ అయ్యర్లో అందరూ 15 మంది జట్టులో ఉండకపోవచ్చు. ఒకవేళ కేఎల్ రాహుల్‌కు బ్యాకప్ వికెట్ కీపర్‌గా కిషన్‌ను ఎంపిక చేసుకొనే అవకాశం లేకపోలేదు. భారత్ తప్పకుండా క్వార్టర్ ఫైనల్‌కు చేరుకుంటుంది.



## తెలుగోడి అరంగేట్రం..

### టీ20 వరల్డ్ కప్ టార్గెట్‌గా ఈ టీం ఎంచుకున్నాం: పాండ్యా

విండీస్‌తో తొలి టీ20కి అంతా రెడీ అయింది. ట్రినిడాడ్ వేదికగా జరిగే ఈ మ్యాచ్‌లో వెస్టిండీస్ కెప్టెన్ రావ్మెన్ పావెల్ టాస్ గెలిచాడు. తాము ముందుగా బ్యాటింగ్ చేస్తామని చెప్పాడు.తమ టీంను బౌండరీ హిట్టర్స్ అని చెప్పిన పావెల్.. ఈ మ్యాచులో తాము ఆరుగురు బ్యాటర్లు, ఇద్దరు ఆల్‌రౌండర్లతో బరిలో దిగుతున్నట్లు తెలియజేశాడు. వచ్చే ఏడాది జరిగే టీ20 వరల్ కప్పు దృష్టిలో ఉంచుకొని ఒక టీంతో ఈ సిరీస్ ఆడాలని అనుకుంటున్నట్లు టీమిండియా కెప్టెన్ హార్దిక్ పాండ్యా తెలిపాడు. కాబట్టి ఈ సిరీసులో ఫెయిలైనా కూడా దాన్ని అంగీకరించేందుకు రెడీగా ఉన్నట్లు పాండ్యా చెప్పాడు. ఈ మ్యాచ్‌లో ఏకంగా ముగ్గురు స్పిన్నర్లతో బరిలో దిగుతున్నామని వెల్లడించాడు. ఈ మ్యాచ్‌లో తెలుగు కుర్రాడు తిలక్ వర్మ అరంగేట్రం పక్కా అని తెలుస్తోంది. అతనితోపాటు బెంగాల్ పేసర్ ముఖేష్ కుమార్ కూడా పొట్టి ఫార్మాట్లో అరంగేట్రం చేస్తున్నాడు.



## నాకౌట్ మ్యాచుల్లో సీనియర్లు ఫెయిల్..

### టీమిండియా వరల్డ్ కప్ గెలవడం కష్టమే!

టీమిండియాలో ఎంతోమంది స్టార్ ఆటగాళ్లు ఉన్నా కూడా.. కొందరు ప్లేయర్లు సరిగ్గా అవసరమైన సమయంలో చేతులెత్తేస్తున్నారని, అందుకే ఈ టీం ఐసీసీ ట్రోఫీలు నెగ్గడంలో విఫలం అవుతోందని పాక్ మాజీ లెజెండ్ సల్మాన్ బట్ అన్నాడు.ఎంతో కాలంగా టీంలో ఉన్న సదరు ప్లేయర్ల నుంచి మంచి ప్రదర్శనలు ఆశిస్తారని, కానీ వాళ్లు మాత్రం నాకౌట్ మ్యాచుల్లో తేలిపోతున్నారని చెప్పాడు. అనుభవం ఉన్న ఇలాంటి ప్లేయర్లు చేతులెత్తేయడం వల్లనే టీమిండియా విఫలం అవుతోందని అభిప్రాయపడ్డాడు. టీం కెప్టెన్ రోహిత్ శర్మ మంచి ప్లేయర్ అని కొనియాడిన బట్.. మిగతా ప్లేయర్లలో కొందరు తమ ఆటతీరును మెరుగు పరుచుకోవాలని సూచిం చాడు. ముఖ్యంగా కీలకమైన నాకౌట్స్ మ్యాచుల్లో వీళ్లు రాణించాల్సిన అవసరం ఉందన్నాడు. 'రోహిత్ శర్మ చాలా పెద్ద ప్లేయర్. దీనిలో ఎలాంటి సందేహం లేదు. కానీ కొందరు ప్లేయర్లు ఈ టీంలో చాలా కాలం నుంచి ఉంటున్నారు. మంచి అంతర్జాతీయ అనుభవం కూడా ఉంది. కానీ కీలకమైన మ్యాచుల్లో రాణించడం లేదు. ఒత్తిడికి తలొగ్గి ఫెయిలైపోతున్నారు. దీనిపైనే టీమిండియా ఫోకస్ పెట్టాల్సి ఉంది' అని బట్ చెప్పాడు.

## నువ్వు ధోనీ కాదంటూ దిగ్గజం సెటైర్..

### చటుక్కున బదులిచ్చిన ఇషాన్ కిషన్!

టీమిండియా కుర్ర బ్యాటర్ ఇషాన్ కిష్న మాజీ దిగ్గజం ఆకాష్ చోప్రా ఆసక్తికర కామెంట్స్ చేశాడు. వీటికి కిషన్ అదిరిపోయే బదులిచ్చాడు. దీనికి సంబంధించిన వీడియో ఇప్పుడు నెట్టింట వైరల్ అవుతోంది. విండీస్ పర్యటనలో తనకు దక్కిన ప్రతి అవకాశాన్నీ కిషన్ యూజ్ చేసుకున్నాడు. మూడో ఓపెనర్‌గా తనే బెస్ట్ ఆప్షన్ అని నిరూపించుకున్నాడు. మూడు వన్డేల్లో కలిపి 184 పరుగులతో రాణించాడు. ఈ సిరీసులో మూడు వన్డేల్లో హాఫ్ సెంచరీలు చేసిన అతను.. ఈ ఘనత సాధించిన అతికొద్ది మంది ప్లేయర్ల జాబితాలో చేరాడు. ఈ సిరీస్ చివరి మ్యాచ్‌లో ఆకాష్ చోప్రాతో కిషన్ ఫన్నీ సంభాషన జరిగింది. ఈ మ్యాచులో ఒక స్టంపిగ్ కోసం కిషన్ అప్పీల్ చేశాడు. ఇది చూసిన ఆకాష్ చోప్రా వెంటనే దీనిపై సెటైర్ వేశాడు. 'స్టంపింగ్, రనౌట్ నిర్ణయాలను అప్పీల్ చేయడం చాలా అరుదు. నాకైతే బ్యాటర్ కాళ్లు నేలపైనే ఉన్నట్లు స్పష్టంగా కనిపిస్తోంది. నువ్వు రాంచీ నుంచి వస్తుండొచ్చు.. కానీ నీ పేరు ఎంఎస్ ధోనీ కాదు' అని చోప్రా సెటైర్ వేశాడు.



మనం సినిమా manamcinema




## ఆమె బిగ్గెస్ట్ సూపర్‌స్టార్..

### తనని ఎప్పటికీ అభిమానిస్తా : ప్రభాస్

పాన్ ఇండియా స్టార్ హీరో ప్రభాస్ సైన్స్ ఫిక్షన్ జోనర్‌లో నటిస్తోన్న చిత్రం కల్కి 2898 ఏడీ . మహానటి ఫేం నాగ్ అశ్విన్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ చిత్రంలో బాలీవుడ్ స్టార్ నటి దీపిక పదుకొణె ముఖ్య పాత్రలో నటిస్తోంది. కాగా, తాజాగా ప్రభాస్ ఓ అంతర్జాతీయ మీడియా సంస్థకు ఇంటర్వ్యూ ఇచ్చారు. ఈ సందర్భంగా 'కల్కి' విశేషాలను పంచుకున్నారు. ఈ క్రమంలో దీపికపై ప్రశ్న ఎదురవగా.. ఆమెపై తనకున్న అభిమానాన్ని బయటపెట్టారు.దీపిక బిగ్గెస్ట్ సూపర్ స్టార్ అని కొనియాడారు. ఆమె అంటే ఎప్పటికీ తనకు అభిమానమేనని చెప్పుకొచ్చారు. 'దీపిక చాలా అందమైన, అద్భుతమైన నటి. ఇప్పటికే ఆమె ప్రపంచ వ్యాప్తంగా ఫేమస్ అయింది. నేను తనని ఎప్పటికీ అభిమానిస్తూనే ఉంటాను. దీపికతో సినిమా చేయాలని ఎప్పటి నుంచో అనుకుంటున్నా. అది ఈ చిత్రంతో కుదిరింది. 'కల్కి' సెట్స్‌లోకి ఆమె అడుగుపెట్టిన ప్రతిసారి అందరిలోనూ ఉత్సాహం వస్తుంది' అంటూ చెప్పుకొచ్చారు. ప్రస్తుతం ప్రభాస్ వ్యాఖ్యలు వైరల్ అవుతున్నాయి. సైన్స్ ఫిక్షన్ నేపథ్యంలో రూపొందుతోన్న ఈ చిత్రంలో బాలీవుడ్ స్టార్ యాక్టర్లు దీపికా పదుకొణె , దిశా పటానీ, అమితాబ్ బచ్చన్, లెజెండరీ యాక్టర్ కమల్ హాసన్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఈ చిత్రాన్ని వైజయంతీ మూవీస్ పతాకంపై సి.అశ్వనీదత్ నిర్మిస్తున్నారు. ప్రాజెక్ట్ కె వర్కింగ్ టైటిల్‌తో ప్రారంభమైన ఈ చిత్ర టైటిల్ ను ఇటీవలే అమెరికాలోని 'శాన్ డియాగో కామిక్ కాన్'లో కల్కి 2898 ఏడీగా ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ చిత్రం వచ్చే ఏడాది ప్రేక్షకుల ముందుకు రానున్నట్లు తెలుస్తోంది.


## భోళా శంకర్ ప్రీ రిలీజ్ డీటెయిల్స్

మెగాస్టార్ చిరంజీవి హీరోగా తమన్నా భాటియా హీరోయిన్ గా మెహర్ రమేష్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న లేటెస్ట్ యాక్షన్ కమర్షియల్ మూవీ భోళా శంకర్. అటు మెగా ఫ్యాన్స్ తో పాటు నార్మల్ ఆడియన్స్‌లో కూడా భారీ అంచనాలు కలిగిన భోళా శంకర్ నుండి ఇటీవల రిలీజ్ అయిన ప్రచార చిత్రాలు అన్ని కూడా ఎంతో ఆకట్టుకుని మూవీపై ఇప్పటివరకు ఉన్న అంచనాలు అమాంతం పెంచేసాయి. ఏకే ఎంటర్టైన్మెంట్స్ బ్యానర్‌పై అనిల్ సుంకర నిర్మిస్తున్న ఈ మూవీలో మెగాస్టార్ చెల్లెలిగా కీర్తి సురేష్ నటిస్తుండగా మహతి స్వరసాగర్ సంగీతం అందించారు. అయితే విషయం ఏమిటంటే, భోళా శంకర్ ప్రీ రిలీజ్ ఈవెంట్ ని ఆగష్టు 6న హైదరాబాద్‌లోని శిల్పకళా వేదికలో సాయంత్రం 7 గం.ల నుండి నిర్వహిస్తున్నట్లు మేకర్స్ కొద్దిసేపటి క్రితం అఫీషియల్‌గా తమ సోషల్ మీడియా ప్రొఫైల్స్‌లో ప్రకటించారు. కాగా గ్రాండ్ లెవెల్‌లో జరుగనున్న ఈ ఈవెంట్‌కి భారీ స్థాయిలో ఫ్యాన్స్, ఆడియన్స్ తరలి రానున్నారు.




## అతడితో నాకు ఎప్పుడో పెళ్లైపోయింది..

### రష్మిక షాకింగ్ కామెంట్స్



సౌత్ ఇండియాలో స్టార్ నటిగా మంచి గుర్తింపు తెచ్చుకుంది కన్నడ భామ రష్మిక మందన. తన అందం, నటనతో నేషనల్ క్రష్‌గా పేరు తెచ్చుకుంది. ప్రస్తుతం టాలీవుడ్ సహా బాలీవుడ్ ఇండస్ట్రీలో వరుస ప్రాజెక్టులతో బిజీ బిజీగా గడుపుతోంది. కాగా, రష్మిక గురించి కొన్ని రోజులుగా ఏదో ఒక వార్త నెట్టింట వైరల్ అవుతూనే ఉంది. టాలీవుడ్ రౌడీ బాయ్ విజయ్ దేవరకొండతో రష్మిక డేటింగ్‌లో ఉందంటూ గత కొంత కాలంగా సోషల్ మీడియా మొత్తం కోడై కూసింది. వీరిద్దరూ తరచూ పార్టీలు, వెకేషన్స్ అంటూ కలిసి కనిపించడంతో మీడియాలో కూడా వీరి రిలేషన్ గురించి వరుస కథనాలు వచ్చాయి. అయితే ఆ రూమర్స్‌ను ఇద్దరూ కొట్టి పారేశారు. తమ మధ్య స్నేహం మాత్రమే ఉందని స్పష్టం చేశారు. ఈ నేపథ్యంలో తాజాగా తన మనసులో ఉన్న వ్యక్తి గురించి రష్మిక బయటపెట్టింది. ఆ వ్యక్తితో తనకు ఇప్పటికే పెళ్లైపోయిందని చెప్పి అందరినీ షాక్‌కు గురి చేసింది. ఇంతకీ ఆ వ్యక్తి ఎవరంటే..? ఇటీవలే ఓ కార్యక్రమంలో రాల్గొన్న రష్మికను విలేకరు.. మీకు ఇష్టమైన వ్యక్తి ఎవరు..? మీరు పెళ్లి ఎప్పుడు చేసుకుంటారు..? అని ప్రశ్నించారు. దీనిపై నటి స్పందిస్తూ.. 'నాకు పెళ్లైపోయింది' అని చెప్పి అందరినీ షాక్‌కు గురి చేసింది. 'నాకు నరుటోతో పెళ్లైపోయింది. నా మనసులో అతడే ఉన్నాడు' అంటూ చెప్పుకొచ్చింది. ఇంతకీ ఆ నరుటో ఎవరా అని అనుకుంటున్నారా.. జపనీస్ వెబ్ సిరీస్ 'నరుటో' లోని ఫేమస్ పాత్ర. ఈ సిరీస్‌కు అందులోని పాత్రలకు ప్రపంచ వ్యాప్తంగా మంచి గుర్తింపు ఉంది. ఆ పాత్ర రష్మిక ను కూడా ఆకట్టుకున్నట్లుంది. ఇక సినిమాల విషయానికి వస్తే.. రష్మిక ప్రస్తుతం తెలుగులో 'పుష్ప 2' సినిమాతో బిజీగా ఉంది. దీంతోపాటు సందీప్ రెడ్డి వంగా 'యానిమల్'తో పాటు 'రెయిన్ బో' అనే హీరోయిన్ ఓరియెంటెడ్ సినిమా కూడా చేస్తోంది.

Printed and Published by VUPPARI RAMESH KUMAR on behalf of Navatharam Publications Private Limited, Printed at Akshara Printers, Jana chaitanya Colony, Plot No.47, Tiruchanoor Road, Tirupathi (AP), And Published at H.No. 23-3-46, 1st Floor, Katamaraju vari Veedhi, Amaravathi Road, Naidupet, Guntur (District), AP-522002. CHIEF EDITOR: VUPPARI RAMESH KUMAR. RNI Reg No.APTEL/2016/73939. Phone No.040-27819999. E-mail Id: editor@manamnews.com.